సుబంధు సంస్కృతమునకుఁ దెలుగు

# వాసవదత్త

(లఘుటీకతో - పద్యకావ్యము)

సాహితీసమితి

మూల్యము
~~3-0-0~~
2-0-0

ముదిగొండ వీరభద్రమూర్తి

ప్రథమ ముద్రణము
౧౦౦౦ ప్రతులు

విరోధి సం॥ శ్రావణము — 1949 సం॥ ఆగస్టు

ఆంధ్రా ఆర్టు ప్రెస్,
పవరుపేట - ఏలూరు.



ముదిగొండ వీరభద్రమూర్తి

శివాభ్యాంనమః

# తొలిపలుకు

ఇందలికథ:— "చింతామణి" రాజ పుత్రుఁడు "కందర్ప కేతువు" కలలో నొక సుందరినిఁ గాంచి వలచి విచారించుచు సఖుఁడైన "మకరందుని"తో వింధ్యపర్వతారణ్యమందు విహరించి రాత్రి యొక చెట్టు క్రిందఁ బరుండెను. చెట్టుపై నాలస్యముగా గూటికిఁ జేరి తోడుపక్షి యగు శారికచే సందేహింపఁ బడిన శుకము, తాను కుసుమపురము వెళ్లితి ననియు; నా పురప్రభు వైన శృంగారశేఖరుని కూఁతురు "వాసవదత్త" స్వయంవరమందు నెవ్వరిని వరింపక యా రాత్రి కలలో నగుపడిన "కందర్పకేతువు"ను వలచి, తదన్వేషణార్థ మొక శారికనుఁ బంపుచుండ, నా శారికతోఁ గూడి తా వచ్చుటలో నాలస్య మైన దనియు; నది వృక్షమూలమందున్నదనియుఁ, జెప్పెను.

పక్షిభాషఁ దెలిసిన "కందర్పకేతువు" తత్కథ విని వృక్షమూలమందలి శారికకుఁ దన్నెఱిఁగించి, యాపెయే తన స్వప్నసుందరి యని నిర్ణయించి, శారిక యిచ్చిన లేఖనుఁ జదువుకొని, యా పక్షి త్రోవఁజూప "మకరంద"సహాయుఁడై కుసుమపురముఁ జేరి, "వాసవదత్త"నుఁ గలసెను. "మకరందు"నందు వార్తకొఱకుదిగవిడచి రహస్యముగా "వాసవదత్త"తోఁ గూడ నొక యశ్వముపైఁ దన పురముఁ జేర బ్రయాణించుచుఁ, "గందర్పకేతువు" వింధ్యారణ్యమున వేకువ విశ్రమించెను.

మధ్యాహ్నమున మేల్కాంచిన రాకొమరుఁడు ప్రేయసి కనుపడక చిత్రమై వానికి [illegible] దుఃఖమును [illegible] జేసి యం దాక్షిత్యాగ [illegible] వారింప నోపఁబడి జీవించుచు నరణ్యమునఁ దిఱుగుచుండి యొకనా డొకచోటఁ గనఁబడిన జాతిబొమ్మను మెచ్చి చే నంటెను. వెంటనే బొమ్మ "వాసవదత్త" యై, యాశ్చర్య సంతోషము లనుభవించు "కందర్పకేతువు"నకుఁ దా నెట్లు జాతిబొమ్మగా నయ్యెనో యా శాపవృత్తాంతమును విన్న వించెను. అంతలో "మకరందుఁడు"నుఁ గనఁబడెను. సతీ హితసహితుఁడై "కందర్పకేతు"మహారాజు తన పురముఁ జేరి సుఖించెను. ఇది యిందలి యితివృత్తము.

## నా రచన

మూలములోని కొన్ని శ్లేషలు లాంధ్రమున కందనివి, యందినను నందగింప వని నాకుఁ దోచినవి వదలఁబడినవి. మూలములో పులినవర్ణన మైన తరువాత సముద్రవర్ణనము. దీనిలో సముద్రవర్ణన మైన తరువాత పులినవర్ణనము. (విహరింపఁ దగిన సమయమున కనుగుణముగా) వర్ణనములలోని వాక్యముల వరుస యథామూలముగా నిందు లేదు. ఛందస్సున కనుగుణముగా దోషము లేనట్లు మూలవాక్యము విడువక నే నొక వరుస పాటించితిని.

96–100 పేజీలలోని చెలుల సంవాదములోను, 90–93 అభిసారికా దూతికాలాపములలోను, మూలములోని కొన్ని

వాక్యములు విడువఁబడి యా స్థానములలో స్వకల్పితము లుంచఁబడినవి. నన్నయము పద్యములోని కొన్నిపాదములకే సరిపోగా మిగిలిన పద్యభాగవాక్యము మూలములోనిది కావున నది నాచే వ్రాయఁబడినది.

"సన్నగిల్లరె మది దిగు లున్న వారు" 31 పే, 24 పం. కొన్ని యిట్లు.

నాచే టిప్పణి శ్లేషము ప్రధానముగాఁ గొని చాల క్లుప్తముగా వ్రాయఁబడినది. ధ్వనులు నలంకారము లెన్నెన్నియో కలవు. వానిఁగూర్చి నే నిందుఁ జర్చించుటలేను. ద్వితీయముద్రణములోనో లేక యాలోపలఁ బ్రత్యేకముగానో ప్రకటింపఁ దలఁచితిని. నా యాంధ్రీకరణములో నిదియే మొదటిదగుటవలన దోషము లుండకపోవు. పునర్ముద్రితము వెలువడునంతవఱకు రసజ్ఞులు వాని యొప్పుపాఠములఁ జదువు కొనఁ గోరుచున్నాను.

తప్పొప్పుల పట్టికలోఁబడనివి నాకుగుర్తున్నవి కొన్ని:—

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 125 | 9 | జిలకరించె | జిలుకరించె |
| ,, | 11 | గులకరించె | గులుకరించె |
| 94 | 17 | సంతరళత్సుధా | సంతరళప్రభా |
| 108 | 5 | విద్యాధర మహానుబావుని | విద్యాధరేంద్ర మహానుభావుని |

ఇట్లు జదువవలయును.

మహాకవి సుబంధుని [illegible]

[illegible] బృహత్కథ [illegible]
[illegible]
[illegible]
సుబంధుఁడు [illegible]
యందునుండి గ్రహింపబడినట్లు [illegible]:—

గీ॥ "బృహత్కథాలంకార [illegible]"–51 పు.5 పద్యము

గీ॥ "బృహత్కథా [illegible]" పు.67–[illegible] ప.

యని పొగడుటచే [illegible] వాసవదత్తాఖ్యాయికకు మాతృకయైన బృహత్కథయందును దత్కర్తయైన గుణాఢ్యుని యందును సుబంధుమహాకవి కపారగౌరవము కలదు.

ఈ నా తెలుగురచనకు మాతృక సంస్కృతములోని సుబంధుమహాకవి ప్రణీతవాసవదత్తాకావ్యము. సుబంధుఁడు చాల ప్రాచీనుఁడు.

14 వే, 12 ప. కం॥ భువిఁ గీర్తిశేష మొందెనల విక్రమాదిత్యపతి కొలంకుబలె నయో!" ఇది యితని ప్రాచీనతా నిదర్శనము.

1913 వ [illegible] "హార్టు" నుండి కొలంబియా యూనివర్సిటీవారు "Indo-German Series" 8 వ వాల్యూముగా దీని ననువదించి ప్రకటించినారు. అనువాదకుఁడైన "Louis H. Gray P.H.D. తన యుపోద్ఘాతములో "Vasavadatta a sanskrit romance by subandhu is one

of the best examples of ornate style" అని యారంభించి సుబంధుని [illegible] సంస్కృతాంధ్ర [illegible] "భట్టబాణాస్తోత్రపాత్రుఁ"డని [illegible]

భట్టబాణునిచే "హర్షచరిత్ర"లో "కవీనా మగళ ద్దర్పో నూనం వాసవదత్తయా" యని పొగడఁబడిన దీ కావ్యము కా దని కొందఱు పండితుల యుద్దేశ్యము. ఈయన కాక మఱొక వాసవదత్తాఖ్యానకర్త కనుపడునట్లు నీ సుబంధువే పై శ్లోకార్థమునఁ గొనియాడఁబడినా డని కొందఱితోఁ బాటు నాకునుఁ బ్రత్యయము.

## విజ్ఞప్తి

ప్రాఁతిన సం॥ర చైత్రములో బూర్తి యయిన దీనిని నేఁడు వెలువరింపగలిగితిని. ఇందుకు సహాయపడిన యందఱకును, ఏలూరు సాహిత్యమండలివారికిని నా ధన్యవాదములు. అచ్చొత్తించుటకుముందు నా కోరికపై నీ కావ్యమును సవిమర్శముగా విన్న శ్రీ వ్యాకరణ విద్యాప్రవీణ, ఉభయ భాషాప్రవీణ, శిష్ట పేరయ్యశాస్త్రి M. A. (సంస్కృతోప న్యాసకులు సర్ సి. ఆర్. రెడ్డి కళాశాల ఏలూరు) గారికిని, తమ తమ యభిప్రాయము లొసంగిన పండితకవులకును నమస్సులు.

| | |
|---|---|
| హాల్ మకాం, ఏలూరు. | ముదిగొండ వీరభద్రమూర్తి, |
| ది 20—7—49 | మాదల (గుంటూరుజిల్లా) |

# అభిప్రాయములు

---

అవధాని శిరోమణి, శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు,

క. ముదిగొండ వీరభద్రుని
వదనాంగణసీమ నాంధ్రవాసవదత్తా
సుదతి నటియించె నౌరా!
పదపదరసబంధురప్రబంధమణి యనన్.

గుంటూరు.
2—7—49.

కాశీ కృష్ణాచార్యులు,

---

తర్క వేదాంత సార్వభౌమ శ్రీ మండలీక వెంకటశాస్త్రిగారు.

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారిచే సంస్కృతభాష నుండి యనూదితమైన "వాసవదత్త"యను కావ్యమును స్థాలీపులాకన్యాయముగ విని యానందించితిని. కావ్య మత్యంత ప్రౌఢముగ సరసపదభూయిష్ఠమై మధురార్థప్రతిపాదకమై శ్లేషాద్యలంకారోపశోభితమై సలక్షణముగ విరాజిల్లుచుండుటచే సహృదయహృదయాహ్లాదక మనుటలో సందియము లేదు. శ్రీ కవిగారిట్టి సద్గ్రంథభూషలచే నింకను నాంధ్రభాషామ తల్లి నలంకరింతురుగాత మని కోరుచున్నాను.

హాల్ మకాం ఏలూరు,
19—7—1949.

మండలీక వెంకటశాస్త్రి,

---

శిరోమణి, శ్రీ వేదాల తిరువెంగళాచార్యులుగారు.

*

సుబంధుమహాకవి గీర్వాణభాషయందు రచించిన "వాసవదత్త" ప్రత్యక్షరశ్లేషమునఁ బ్రపంచవిన్యాసవైదగ్ధ్యనిధి. అతి కఠినపాకము. అది సామాన్యముగా నెవ్వరును జదువరు. ఏ కొలఁదిమందియో పండితులు మాత్రము దానిని జదివెదరు. పరగ్రంథాన్వయము నభ్యసింపఁగోరు కొలఁదిమంది విద్యార్థులు కూడ దానిని దమతమ యాచార్యులయొద్దఁ గొలఁదిగా నభ్యసించుట యను నటనటఁ బ్రాచీనకాలమునఁ గలదు. మొత్తము మీఁద భావస్ఫూర్తిఁ గల్గించు పట్టు లెడపడడప నాగ్రంథమున లేకపోలేదు; కాని రసస్ఫురణమును సద్యఃకాలమునఁ గలిగించు పట్టులు లేనేలేవనవచ్చును.

అయితే యిట్టిదానిని "కవీనా మగళ ద్దర్పో నూనం వాసవదత్తయా శక్త్యేవ పాండుపుత్రాణాం గతయా కర్ణగోచరం" అని బాణభట్టు ప్రశంసించె ననవచ్చును. అది ఈ వాసవదత్త కాదు. "లుబాఖ్యాయికాభ్యో బహుళం ఆఖ్యానాఖ్యాయికేతిహాసపురాణేభ్యశ్చ" అను వార్త్తికముల భాష్యమునందు భగవానుఁడు పతంజలిమహర్షి యుదహరించినది. అది చాల రసవంతమై యుండఁబోలు. మహాకవి బాణభట్టు ప్రశంసించినది, "సుబంధు వాసవదత్త" యేల కాదందురా? "సదారామాశ్రితై ర్మహావీరచరితై రివ నారికేళీధరైః" అని వాసవదత్తలో బాణుని తరువాతి వాఁడగు భవభూతి స్మరింపఁబడి యున్నాఁడు. అట్టియెడ నాగ్రంథమును సుబంధుని కన్న నొక శతాబ్దము పూర్వ

వాఁడగు బాణుఁ డెట్లు స్మరింపఁగల్గును? క్రీస్తుశక సప్తమ శతాబ్దములోని సుబంధుఁడు రచించిన వాసవదత్త బాణుని స్మరణలోనిది కాకపోవుటయే కాక వాఁడఁదగినదిగాఁ గూడ లేదు. ఏమనఁగా? మొదటనే నుడివితిమి కదా! అది రసవంతము లగువానిలోనిది కాదని, శ్లేష విన్యాసము తక్క మిగిలిన వాని విన్యాసవైదగ్ధ్యము కూడ నందు మృగ్యమే. అట్టి దానిని "బాణోచ్ఛిష్టం జగత్త్రయం" అను ప్రఖ్యాతి నొందిన బాణభట్టు అట్లు స్తుతించునా? అట్టి స్తుతి దాని కర్హ మగునా? అది శ్లేష వైచిత్ర్యము నెఱుంగ గోరువారికిని గీర్వాణ భాషాభ్యాసము సేయఁగోరువారికి నవశ్య పఠనీయము.

ఆ గ్రంథమునుఁ దుదముట్టఁ జదువుద మని నే నైదారు పర్యాయములు ప్రయత్నించి రెండు, మూఁడు పేజీలు చదివినంతనే విసుఁగుదల జనించి యూరకొనుచు వచ్చితిని. ఇక నెట్లయిననుఁ దుదముట్టఁ జదువవలె నని మహాసంరంభమున నెట్లో యొకటిరెండుపర్యాయములు సంస్కృతగ్రంథమునుఁ జదివితిని. ఫలితములు విసువుదల, అతృప్తి, శ్రమ, ఇట్టి గ్రంథము సంస్కృతకావ్యము. పూర్వ మెవ్వరో తెలిగించిరట కాని నేను దానినిఁ జూడలేదు. ప్రకృత మీ ముదిగొండ వీరభద్రమూర్తిగా రొనర్చిన యీ యనువాదమును నే నయిదారుపర్యాయములు సావధానముగా వినుట సంభవించినది. వినిన ప్రతితడవయు సంస్కృతగ్రంథముఁ జదువు నప్పటిస్థితికి వ్యతిరేకముగా నున్నది. ఈ కవి వక్తవ్యవిషయ

మును జక్క-గా మనమున భావించుకొని తన స్వాంతవిష యముగా దానిని వెలువరింపఁగలవాఁడు. చాలమంది యను వాదకుల నెఱుంగుదును. వారు ముక్కు-నఁ బెట్టుకొని పరాయి తనముఁ జూపింతురు. శ్లోకార్థము పద్యములం దుండును; కాని యది యెట్లో యొదుగక కృత్రిమముగా నచట నిడినట్లుండును. ప్రకృతపుటనువాద మట్టిది కాక మూల మున్న దని తెలియని వారి కిది స్వతంత్రముగా రచించినట్లుగానే స్ఫురించును. ఇందుకుఁ గల కారణ మేమి? మూలగ్రంథములోని విషయ ములనుఁ బలుమారు భావించిభావించి వానిని స్వభావనా రూపావగాఢములుగా నొనర్చుట. ఈ విషయమున 'మహాకవి మురారి' యిట్లనుచున్నారు.

శ్లో॥ చేతస్సు క్తికయా నిపీయ శతశ శ్శాస్త్రామృతాని క్రమా

ద్వాంతై రక్షరమూర్తిభి స్సుకవిభి ర్ముక్తాఫలై ర్గుంభితాః''

అని. ఇంతకు దీనిసారాంశము భావనాపరిపాకమున గాని విషయములు సరియగు తీరున వినుపింపఁబడవు. అపుడుగాని సహృదయాస్వాదము నొందఁజాలవు.

భావనాపరిపక్వములగు విషయములకు సరియగు పదముల యదుకు లేనిదే రుచింపవు. అందుకు మృదుపదములతోఁ బాటు వాని న్యాసముకూడ నతిలలితసరళముగా నుండ వలయును.

అదియే శైలీసౌభాగ్యము. ఇందును శయ్యాపాకము లని ద్వైవిధ్యము కలదు. ఇవి సౌరభపరిమళములు వంటివి. అతి

సూత్రాంతరము లగు వీనిని గ్రహించి చక్కగా సంధింపఁ గలిగిన నాఁడే గ్రంథము సభ కెక్కఁగల్గును. సంస్కృతగ్రంథమున శయ్యాపాకములఁ గల వైలక్షణ్యమును ఆస్వాదనసౌఖ ర్యములో గ్రహింపలేకపోవుదురేమో! ఇంతటి చక్కని శైలిలో వాసవదత్త ననువదించుట చాలామందికి దుష్కరమనియే నా యభిప్రాయము. ఈ కవి సంస్కృతగ్రంథమును సమన్వయపఱచుకొనుట నా యా పట్టులందు స్వయముగా నెఱుఁగుదును. ఈయనతో నొక సంవత్సరమునుండియు బాగుగాఁ బరిచయము నాకుఁ గలదు. ఇందువలన నీ గ్రంథ సందర్భమునఁ గల విషయము లన్నియు సావకాశముగఁ దెలియుటకుఁ దగిన వీలు దొరకినది.

ఈ రచయిత కావ్యకవి. అనగా నొకటి తర్కశాస్త్ర ఫణితినిఁ గూడ మాటలనేర్పుతో విడఁదీసి పాఠకులకుఁ జెప్పఁగలఁడు. ఈ విషయము కావ్యమునఁ బలుతావులందును స్పష్టమగును. మూలకావ్యము నా యా స్థలములయందుఁ జూచుచో నీ కవిప్రతిభ యనువాదమునం దెట్టి బంగరు పూవులఁ బూచినదో తెలియఁగలదు. రాజశేఖరుఁడు నిరూపించిన యష్టవిధకవులలో నీతఁడు మొదటివాఁడగు రచనాకవిగా నాకుఁ దోఁచుచున్నాఁడు. ఇంతేకాక యుక్తివైదగ్ధ్యము కూడ ప్రచురపుష్పిత మగుటవలన సుక్తికవి కూడ నగును. ఇట్టి వైదగ్ధ్యములు లేనినాఁడీ కావ్యము ననువదించుట—అనఁగా సహృదయులకు శ్రుతిమనఃపేయముగా నందఁజేయుట గగనకుసుమమే. కావుననే శాస్త్రీ కవియందీ [illegible]

బరస్పరస్పర్థాసాహిత్యముతో నలరొందునట్లు పరమేశ్వరుఁ డనుగ్రహించినాఁడు. లేనినాఁడు దుశ్శ్రవమును దుర్లభము నగు సంస్కృతములోని "వాసవదత్త" మనకెట్లీనాఁడు సుశ్రవ మును సులభము నయి యుండును? ఇట్టి మధురవిద్యాప్రౌఢిమ మింకను రచనాప్రపంచమున విస్తరించి మకరందతుందిలము లగు సుమముల మన కందించుఁగాతమని నా యాశాసనము.

అనంద తీర్థాశ్రమము
గుంటూరు
2—7—1949

వేదాల తిరువెంగళాచార్యులు
శిరోమణి.

---

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, అభినవవ్యాస, ప్రసన్నవాల్మీకి, కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు.

*

వాసవదత్త:— ఈ యద్భుతోపాఖ్యానము ద్రాల్గి సుబంధు వను మహాకవి రచించి లోకమునకు సమర్పించినాఁడు. ఈ గ్రంథ మంతయు శ్లేషయమకాదులతో నద్భుతముతో నలం కారములతో నిండియున్నది. ఇది తెలుగునఁ బరివర్తింపఁ జేయుట కష్టసాధ్యము.

దీనిని శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు నిజశేముషీ విశేషంబునఁ జేసి వ్రాసి మీఱఁ జేసియున్నారు. ఈ గ్రంథము నేను స్థాలీపులాకన్యాయముగాఁ జదివి యానందించితిని. కవిత్వము మృదుమధురముగా నుండి పాండిత్యముఁ బ్రక టించుచున్నది. వీరి తెలుగులోని శ్లేషలు సంస్కృతమునకు

సరిపడి మిక్కిలి యానందము నుం గూర్చుచున్నవి. శ్లేషయమక చిత్రగర్భాది మగుటన్ జేసి [illegible] చుట [illegible] మని తోప వచ్చిన వచ్చునే. అది కవిదోషము కాదనియు నెంత సౌల భ్యము నాసించునవారైనను విశ్లే చేయనలసియుండు ననియు మనవిఁ జేయుచున్నాను.

రాజమహేంద్రవరము. }
7—4—1949. } శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

---

కింకపీంద్రఘటా పంచానన, శతావధాని, శ్రీ చెళ్లపిళ్ల వెంకట శాస్త్రిగారు (మద్రాసు ప్రభుత్వాస్థానకవులు)

*

బ్ర॥ శ్రీ॥ మాదిగొండ వీరభద్రమూర్తిగా రుభయభాష లలోఁ గూలంకష ప్రజ్ఞఁగల ప్రతిభాశాలి యైనకవి. శ్లేషమయ మై రమణీయభావకల్పనా చాతుర్యము గల మహాకవి సుబంధు వాసవదత్తాకావ్యము నింత రసవంతముగా నాంధ్రీకరించినవీరి నిఁగూర్చి ధారాశుద్ధిఁ గలవారు మధురముగా వ్రాయఁగలవా రని వ్రాయ నవసరము లేదు. ఇందుమూలములోని శ్లేష లన్నియు వచ్చినవి. జతుకాష్ఠశ్లేష లొండు రెండు విడువఁ బడినవి. అవి తెలుగుసేయ నెవరికిని సాధ్యపడవు. కనుకనే

మ॥ "జతుకాష్ఠక్రియ నొప్పు సంస్కృతపు శ్లేషల్ తెల్గులో
మార్ప మా। మతికిన్ శక్య మటంచుఁ దోప దల
శ్రీనాథాదు లిప్పట్టున। న్నతు లర్పించిరి నిక్కమియ్యది
ప్రమాణంబుల్ తదుద్గ్రంథముల్"

అని మేము శ్రీనివాసవిలాసకావ్యములో వ్రాయవలసి వచ్చినది. వీరనేకకావ్యము లిట్లు రచింతురుగాత మని యాశీస్సులు.

క్షీరసాగరంబిల్డింగ్సు
విజయవాడ
11—7—1949.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి.

కవిసమ్రాట్, విశ్వనాథ సత్యనారాయణగారు, M. A. ..

*

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు రచించిన వాసవదత్త నాకే వినిపించగ కొన్ని భాగములు వింటిని. వీరిరచన మధురమైనది, ధారాశుద్ధిగలది. 'వాసవదత్త' శ్లేషప్రబంధము. కొన్ని శ్లేషలు తెనుగున కొదుగవు. ఈ కవి యీ తెలుగుసేత యనేకక్లిష్టబంధములు సులభముగాఁ జేసియున్నాడు. ఈ 'వాసవదత్తను' సంస్కృతములోఁ జదివినవారే యెరుగుదురు. దానిని దెలుగులోఁ జనువునట్లుఁ జేసిన యీయనకుఁ దెలుగువారు ఋణపడియున్నారనవచ్చును.

విజయవాడ,
9—7—1949.

విశ్వనాథ సత్యనారాయణ.

సాహితీ సమితి సభాపతి, తీర్థాశ్రమ సాపక, సాహిత్యాచార్య, కవీంద్ర, శ్రీ శివ శంకరస్వామి.

*

శివశ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు ఆంధ్రీకరించిన "వాసవదత్త" మూలకవి సుబంధువు. వాక్పతిరాజ విరచిత మగు 'గౌడవధ' కావ్యములో భాస, కాళిదాస, హరిచంద్రు

లతో పాటు సుబంధునామము కానవచ్చుచున్నది. మంఖకుఁడు తన 'శ్రీకంఠచరిత' మహాకావ్యమున 'మేంఠ, భారవి, బాణు' లతో సుబంధువును గలిపినాఁడు. సుబంధువు, బాణభట్టు, తానును శ్లేషలో సిద్ధహస్తుల మని కవిరాజు చెప్పికొన్నాఁడు. క్రీ. శ. ౧౧౬౮ సంవత్సరమునాటి కర్ణాటకశిలాశాసనమున సుబంధువు కావ్యరీతిలో గట్టివాఁ డని తెలియుచున్నది. డాక్టర్ "కీత్" పండితుని మతప్రకారము సుబంధువు బాణభట్టుకన్నఁ బూర్వుఁడు. కామసూత్రము, ఛందోవిచితి, నాట్యశాస్త్రము, బృహత్కథ, ఉపనిషత్తులు, న్యాయము, పూర్వమీమాంస, బౌద్ధధర్మము మొదలగువానిలో సుబంధువు నిష్ణాతుఁడు.

ఒకచో తరుణిని వర్ణించుచు "న్యాయస్థితి మివ ఉద్యోతకర స్వరూపామ్; బుద్ధసంగతి మివ అలంకార భూషితామ్" అన్నాఁడు. ఇక్కడ ఉద్యోతకారుఁడును, ధర్మకీర్తియు సూచితులు. వీనినిబట్టి సుబంధు క్రీ. శ. ఏడవశతాబ్ది ద్వితీయ దశకములోనివాఁ డనియు భట్టబాణునకు సమకాలీనుఁ డనియు స్పష్టముగాఁ జెప్పవచ్చును. భట్టబాణుఁడు తన హర్షచరిత ప్రస్తావనలో:—

శ్లో॥ కవీనా మగలద్దర్పో నూనం వాసవదత్తయా
శక్త్యేవ పాండుపుత్రాణాం గతయా కర్ణగోచరమ్—

అని చెప్పియుండుట సుప్రసిద్ధమే కదా.

సుబంధుకవి కథావిధానమునకును పాత్రోన్మీలనమునకును పాటుపడలేదు. భాషాప్రభుత్వమును ప్రదర్శించుటయే

ఆయన ప్రధానోద్దేశము. "వాసవదత్తలో" ప్రముఖమైనది గౌడీయరీతి. ప్రబంధమో ప్రత్యక్షర శ్లేషమయ ప్రపంచ విన్యాస వైదగ్ధ్యనిధి. గౌడీయశైలి సమాసభూయిష్ఠము. ఓజో గుణమే ప్రధానమగుటచే నెడనెడ కటుశబ్దములుకూడ కర్ణ గోచరములగుచుండును. ఒక్క ధాతువుపై నాధారపడి, వాక్యము బహుదూరము పరుగువారుచుండును. ఇట్టి వాక్యములు వాసవదత్తలో నెన్నో యున్నవి; కాని చిన్నచిన్న వాక్యములుగూడ సందర్భానుసారముగా కొన్నికొన్ని గోచరించును. కావ్యము శబ్దాలంకారభూయిష్ఠము. యుక్తులు, శ్లేషలు, విరోధాభాసములు నిండుగా నుండును. మొత్తము మీద రచన రమణీయము.

"కందర్పకేలిలంపట లాటీలలాటతట లులితాలక
ధమ్మిల్లభార కుసుమపరిమళ సమృద్ధమధురిమగుణః
కామకలాకలాపనిపుణ కర్ణాటసుందరీ సుందర స్తనకలశ
యుగళ ఘుసృణధూలిపటలపరిమళామోదవాహీ,
రణరణకరసితాపరాంతకాంతా కుంతలోల్లసిత
సంక్రాంతపరిమళ మిలితాలిమాలా మధుకరఝంకార
రవముఖరితనభఃస్థలః, నవయౌవనోద్ధత కేరలీకపోలపాలీ
పత్రావలీపరిచయచతురః, చతుష్షష్టికలా కలాప
విదగ్ధముగ్ధముఖరమాలవీనితంబబింబ సంవాహన
సుభగః, సురతపరిశ్రమపరవశాంధ్రపురంధ్రీ నీరంధ్ర
పీనపయోధరభార నిదాఘజలకణనికరశిశిరః
మలయమారుతో వవౌ."

ప్రారంభ ప్రస్తావనలో ౧౨ ఆర్యావృత్తములు, గ్రంథ మధ్యమున రెండు శార్దూలవిక్రీడితములు, ప్రదేశాంతరమున శిఖరిణీ ప్రక్షిప్తములు కలవు. గ్రంథమందలి రెండుశ్లోకములు మాత్రము సుబంధుకృతములు కావు.

కుసుమపుర నృపాలుఁ డగు శృంగారశేఖరునకు, రాజ్ఞి అనంగసేనకును ముద్దులబిడ్డ యీ వాసవదత్త. నాయికా నామమునుబట్టి ఈ యాఖ్యాయికకు వాసవదత్త యనుపేరు వచ్చినది. ఈ గద్యకావ్యమును పఠించి, ముగ్ధుఁడై భట్టబాణ కవీంద్రుఁడు అప్రతిమానము లగు నిజగ్రంథములు రచించి నాఁడు.

వాసవదత్తను పద్యరూపమున ఆంధ్రీకరించినవారిలో మూర్తిగారు ద్వితీయు లని తోఁచుచున్నది. వీరు విద్వత్కవి కుటుంబములోనివారు. మూలమును సంపూర్ణముగా గ్రహించి సాధ్యమగునంతవరకు యథామాతృకముగా తెలిఁగించినారు. మూలములోని శ్లేషలు, యుక్తులు, విరోధాభాసలు సమర్థతతో ఆంధ్రములోనికి తేఁగలిగినారు. మూర్తిగారిది మొత్తము మీద ప్రౌఢధోరణి. పానకములో పుల్లవలె పద్యములనడుమ వచనము వెగటు కలిగించును. అట్టిలోపము రాకుండ, వీరు గ్రంథమంతయు పద్యమయముగా నడపుట ప్రమోద దాయకము.

గీర్వాణవాణిలో ప్రసిద్ధములై ఆంధ్రములోనికి రావలసిన గద్యకావ్యము లింకను గలవు. 'ధనపాలుని తిలకమంజరి,'

‘వాదీభసింహుని గద్యచింతామణి,’ ‘వామనభట్టబాణుని వేమ భూపాలచరితము’ వంటివి మూర్తిగారు ఆంధ్రీకరించినచో ముదావహమగును.

ఇతి శివమ్

సాహితీసమితి, పిఠాపురము<br>సర్వధారి, మహాశివరాత్రి

శ్రీ శివ శంకర స్వామి.

---

శ్రీ భువనగిరి కోదండపాణిగారు.

(Retired Joint Subregistrar.)

*

కవి కెందే ననువాద మన్నది పరీక్షాపత్ర మందున్ మహా
కవి యీ "వాసవదత్త" నాఁ దగు మహాకావ్యమ్ముఁ దెల్గించుటన్
వివరంబందుఁ బ్రవాహమందుఁ బ్రతిభన్ విన్నాణ మేపారఁ ది
వ్యవిధిన్ గూర్చితి వీరభద్ర! కవిరాడ్భ్రాసనాధిష్ఠితా!

గుంటూరు.<br>13—7—1949.

భువనగిరి కోదండపాణి.

---

సర్వతంత్రకళాశాలా ప్రధానాచార్యులు, బాలసరస్వతి శ్రీ॥ తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రిగారు

*

శ్లేషాలంకారపరసీమలోఁ జిందులు త్రొక్కి చిన్నారి పొన్నారి నడకలఁ బ్రదర్శించిన సిద్ధాంతకవులలో సిద్ధహస్తు

డైన 'సుబంధు'మహాకవి శేముషీనిధి యనియు, దానిని సమన్వ
యించుట సాహిత్యనిధులకే సాధారణ మైనది కాని సాధారణ
పండితుల కసాధారణమైన దనియు వేరే చెప్పనక్కర లేదు.
ఇక సంస్కృతభాషనుండి తెలుగులోని కనువాదము
జేయుట; అందును బ్రసాదగుణముతోఁ బ్రకాశించుట;యు నె
సహజకవి కైనను శ్రమ సాధ్యమనిపింపక పోదు. సులభసాధ్య
ముగా నుండునందురా 'నమోస్తు తేషాం విలక్షణ విశాల
బుద్ధీనాం బహుతరనియమైః క్లిష్టాయాః పూర్వకవితాయాః
మూలోన్మూలనే సిద్ధహస్తానాం ప్రకృత మనుసరామః"

ఏతావతా కష్ట మనువాదము శ్లేషకవితానువాదమో కష్ట
తరము. ఇక సుబంధుకవికృతశ్లేషప్రబంధానువాదమో
కష్టతమమని తేలినది. దీనితో ననుస్యూతములైన బహుగ్రంథ
ములకు రచయితలును ననేకవిధరచనాశైలీ సిద్ధహస్తులు
నైన (శ్రీ) ముదిగొండ వీరభద్రమూర్తిగారు మహాకవి యని
తేలినది. ఇతర ప్రబంధశ్రవణసందర్భములలోనూ వీరు
మధురకవితతో నా కనులకుఁ గట్టినట్లు మహాకవులను సాక్షా
త్కరింపజేసినారు. మరల ననువాద గ్రంథము నింతటి ధారా
శుద్ధితో ననువదించుట యాంధ్రుల భాగ్య మని యానం
దించుచు దానితో నివ్వెరపాటు పొందినాను.

విజయవాడ,
15—6—49

తాడేపల్లి సాంబమూర్తి.

శ్రీ ధూళిపాళ శ్రీరామమూర్తిగారు.

*

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారిని నేను బాగుగా నెఱుఁగుదును. ఈయన మంచికవి. మధురముగా వ్రాయఁగలవారు. ఈ మాధుర్యము పరజన్మనుండి తెచ్చికొన్నది. దీనికిఁ దోడు "మాష్టరు"గారి దివ్యపరిచయభాగ్యమువల్ల నీయనరచన [illegible] ప్రౌఢి గడించుకొన్నది. ఇంతేకాదు, పద్యము చదువుటయందుఁ గూడ నీయనను మెచ్చుకొనవలసినదే. మఱి కావలసినదేమి? వలసిన గుణము లన్నియు నున్నవి. ఇట్టి గుణసమాహార మెచ్చటనో!

ఈయన యిట్టి తెలుగుసేతలతోనే కాక స్వతంత్రరచనలచే నాంధ్రసరస్వతి పాదపూజ నొనర్చుగాత.

విజయవాడ,
17-7-1949.

ధూళిపాళ శ్రీరామమూర్తి.

---

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు M. A. B. L.

*

శ్రీ మహాకవి ముదిగొండ వీరభద్రమూర్తిగారి హృదయము బృందావనము. కనుకనే సామాన్యులకు స్వాధీనపడని శ్లేషాలంకారరమణీయమైన వాసవదత్తాకావ్యము ఆశ్చర్యపఱచునంత మధురముగా వీరిచే నాంధ్రీకరింపబడి వేణుగానభరితమైనది. సుబోధకమై ధారాధిరూఢమైన యభంగసభంగశ్లేషకవిత్వము వీణెపాటయై హృదయముఁ జూఱగొనును. అది కలవానిలో మరల నింతకాలమునకీ యాంధ్రవాసవదత్త యొకటి.

విజయవాడ
11—7—49

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

# ప ప్రధాన సహాయకులు

---

శ్రీ భోగరాజు [illegible]గారు.

కార్యదర్శి, సాహిత్యమండలి, ఏలూరు.

,, సాహిత్యమండలివారు, ఏలూరు.

,, విద్యాదాయక ఈదర వేంకటరావు పంతులుగారు,

ప్రొప్రయిటరు [illegible] ప్రెస్, ఏలూరు.

,, భాగరాజు వేంకటసుబ్బారావుగారు, బి. ఎ. వసంతవాడ.

(ప. గో. జి)

,, మాగనపూడి సుబ్బారావు [illegible]గారు,

కార్యదర్శి, విజ్ఞాన సమితి, తాడేపల్లిగూడెం.

,, రాజా రాఘవరాజు [illegible]రంగరాజుగారు,

వెంకటాపురం. (తూ. గో. జిల్లా)

,, విజ్ఞానసమితివారు, అమలాపురం. (తూ. గో. జిల్లా)

---

# ప్రధాన సహాయకులు

---

## విజయవాడ

శ్రీ డా॥ దమ్మాలపాటి రామారావుగారు,

సత్యనారాయణపురం.

,, యం. పి. సదాశివరావుగారు, }
,, K. S. R. ఆంజనేయులుగారు, } శ్రీ మారుతీ ఇంజనీరింగువర్క్సు ప్రొప్రయిటర్లు.

,, సిరిపురపు కోటేశ్వరరావుగారు, M. C.

---

,, మూదల లక్ష్మీకాంతంగారు, మూదల. (గుం. జిల్లా)

,, మూదల గోపాలరావుగారు, మూదల. (గుం. జిల్లా)

,, డా॥ గంగరాజు [illegible] శాస్త్ర్యులుగారు, L. M. P.
కొమ్మూరు (గుం. జిల్లా)

---

## ఏలూరు (ప. గో. జిల్లా)

,, కలిదిండి సుబ్బరాజుగారు, B. A.
(Special officer, Dt. Board,) సాహిత్యమండలి ఉపాధ్యక్షులు.

,, పోఫ్పూరి వేంకటరామ మృత్యుంజయరావుగారు, M.A.B.L.అడ్వకేటు.

,, సోము చిలింగయ్యగారు, B. A. B. L. అడ్వకేటు.

,, నల్లాన్ చక్రవర్తి శ్రీనివాస పార్థసారథి అయ్యవారు,

,, ,, . శ్రీనివాస వెంకటాచార్యులుగారు,
శతావధానులు, శ్రీనివాససోదరకవులు.

,, కలువలపల్లి సుబ్రహ్మణ్యంగారు,

,, బుద్ధిరాజు రాజభూషణరావుగారు. B. A. B. L. అడ్వకేటు
అధ్యక్షులు, సాహిత్యమండలి.

,, సందూరి రామకృష్ణరావుగారు,
అసిస్టెంటు బ్రాంచి మేనేజరు, స్టాండర్డు ఇన్సూరెన్సు కంపెనీ.

,, డా॥ దుగ్గిరాల రాజశేఖరరావుగారు M. B. B. S.
ఉపాధ్యక్షులు పురపాలకసంఘం, ఏలూరు.

,, డా॥ రుద్రపాక విశ్వేశ్వరశర్మగారు
ప్రొప్రయిటరు: త్రిపురసుందరీ ఆయుర్వేదౌషధాలయం.

,, ఈదర వెంకయ్య పంతులుగారు
ప్రొప్రయిటరు: రామా అండ్ కో., ఏలూరు.

,, ఉభయభాషాప్రవీణ, సామవేదం జానకిరామశర్మగారు

ఆంధ్రోపాధ్యాయులు, పాలిటెక్నికోన్నత పాఠశాల

,, చాగంటి శంకరశాస్త్రిగారు B. A. B. L. అడ్వొకేటు

---

,, కాటూరి వేంకటేశ్వరరావుగారు

ఎడిటర్: కృష్ణాపత్రిక (కాటూరు కృ.జి.)

---

రామచంద్రపురం (తూ. గో. జి.)

శ్రీ రామచంద్రపురం క్లబ్బువారు

,, రాజా కాకర్లపూడి రామచంద్రరాజు బహద్దూరుగారు

,, బుద్ధవరపు మహాదేవుడుగారు B. A. B. L. అడ్వొకేటు

,, జ్యోతిస్సమ్రాట్ వాడ్రేవు వీరేశలింగంగారు

---

శ్రీ బోడా వేంకటరత్నంగారు వర్తకులు, భూస్వాములు,

తాడేశ్వరం (తూ. గో. జి.)

,, అగస్త్యేశ్వరస్వామివారి విచారణమండలివారు ,,

,, మహాత్మాగాంధీ హైస్కూలు కమిటీవారు

ఆత్రేయపురం, (తూ.గో.జి.)

,, పోడూరు మృత్యుంజయరావుగారు

ప్రొప్రయిటరు: మృత్యుంజయ కాఫీమిల్సు. తాడేపల్లిగూడెం.

,, కోశా శివరామశాస్త్రిగారు దివాన్, పిఠాపురం ఎస్టేటు,

పిఠాపురం.

,, బచ్చు సన్యాసిరావుగారు (B. Com.)

మర్చంట్సు అండ్ బ్యాంకర్సు కాకినాడ.

శ్రీ పైడా శ్రీరామకృష్ణయ్య జమీందారుగారు ,,
,, ఇవటూరి వెంకటలక్ష్మీ నరసింహారావుగారు B. A. B. L.
అడ్వకేటు. రాజమహేంద్రవరం
,, మందపాటి సీతారామరాజుగారు
గుండంవారిపాలెం (గు. జి.)

---

# సహాయకులు

---

ఏలూరు. (ప. గో. జిల్లా)

శ్రీ యల్లాపంతుల జగన్నాథం పంతులుగారు
(B. A. (Retired Subregistrar)
,, గరిమెళ్ల కృష్ణమూర్తిగారు, రిటైర్డు ఇంజనీరు
,, వారణాసి పద్మనాభంగారు M. A. L. L. B. వకీలు.
,, ఆత్మకూరి గోవిందాచార్యులుగారు M. L. C.
,, నండూరి వెంకటసుబ్బారావుగారు B. A. B. L. వకీలు.
,, పల్లా సుబ్బారావుగారు
,, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు B. A. B. L.
వకీలు.
,, శ్రీమతి చుండూరు రత్నమ్మ జమీందారిణిగారు
,, ఉభయభాషాప్రవీణ,కవిశేఖర,గరికపాటి మల్లావధానిగారు
తెలుగు పండితులు, సర్ సి. ఆర్. రెడ్డి కాలేజీ.
,, దామరాజు వెంకట్రావుగారు, అగ్రహారీకులు
Ex-Chairman

శ్రీ బొడ్డు మల్లిఖార్జునరావుసోదరులు, జమీందార్లు.
,, బండా కనకలింగేశ్వరావుగారు B. A. B. L.
,, విద్యారత్న, సాహిత్యభూషణ, నందిరాజు చలపతిరావుగారు
ప్రొప్రయిటరు: మంజువాణీ ప్రెస్
,, గంధి ఆంజనేయులుశ్రేష్ఠిగారు
,, విద్వాన్, సాహిత్య విద్యాప్రవీణ ఇంద్రకంటి సూర్య నారాయణమూర్తిగారు
ఆంధ్రోపాధ్యాయులు, థియసాఫికల్ మిడిల్ స్కూలు.
,, పాలూరి సత్యనారాయణరావుగారు
ఉపాధ్యాయులు, థియసాఫికల్ మిడిల్ స్కూలు.

---

తాడేపల్లిగూడెం (ప. గో. జిల్లా.)

శ్రీ డా॥ తేతలి సత్యనారాయణమూర్తిగారు L. M. P.
,, దూడగడప కృష్ణారావుగారు
,, ములుగు లక్ష్మీనరసింహాచార్యులుగారు
ప్రొ॥ ధనంజయ మోటారు బస్ సర్వీసు
,, బొమ్మిరెడ్డిపల్లి రామలింగేశ్వరావుగారు B. A. B. L.
అడ్వకేట్.
,, భూపతిరాజు వెంకట సుబ్బరాజుగారు
ప్రొ॥ మారుతీ మోటారు బస్ సర్వీసు
,, పోతుకూచి శ్రీరామమూర్తిగారు
,, చివుకుల సూర్యనారాయణశాస్త్రిగారు
,, మల్లాది శ్రీరామమూర్తిగారు
చిత్రకారులు, గాయకులు - లలితకళాశ్రమము
,, డా॥ S. R. అత్తిలిగారు L. I. M.

## శ్రీ విద్వాన్, కొత్తపల్లి రామశాస్త్రిగారు

రామచంద్రపురం (తూ. గో. జిల్లా)

శ్రీ డాక్టరు చెలికాని రామారావుగారు, L. M. & S.

,, పులవర్తి వెంకట నరసింహంగారు.

,, దేశపాండ్య, డా. నండూరి సూర్యప్రకాశరావుగారు.

,, బంధకవి బాపిరాజుగారు, B. A, Vakil.

,, డా. నందివాడ సత్యనారాయణరావుగారు, M. B. B. S.

,, ముక్తేవల్లి వెంకటనారాయణగారు, B. A. B. L. Vakil.

,, పిడపర్తి పూర్ణయ్యగారు, B. A. B. Ed.

ఉపాధ్యాయులు, జాతీయోన్నత పాఠశాల.

,, క్రోవి సోమసుందరశాస్త్రిగారు, B. A. B. Ed.,

ప్రధానోపాధ్యాయులు, జాతీయోన్నత పాఠశాల.

,, తటవర్తి సుబ్బారావుగారు, Retired Asst. Teacher

జాతీయోన్నత పాఠశాల.

,, తంత్రవహి వెంకటలక్ష్మీపతిరావుగారు, B. A. B. Ed.,

ఉపాధ్యాయులు, జాతీయోన్నత పాఠశాల.

,, శతావధాని, విద్వాన్, మధురకవి,

పులుగుర్త రామారావుగారు,

కనకదుర్గా మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ.

,, దువ్వూరి నరసరాజుగారు, B. A. B. L. Advocate.

,, ఆర్టిస్టు, దుర్గవరపు సర్వేశ్వరరావుగారు,

దక్షవాటికా చిత్రకళా సమితి.

,, మట్టె ఉమామహేశ్వరరావుగారు, శ్రీకృష్ణా రైసుమిల్లు.

శ్రీ తటవర్తి రామచంద్రరావుగారు.

,, ఖండి గౌరాంగమూర్తిగారు, వ్యవసాయ మినిస్ట్రరుగారు.

## రాజమహేంద్రవరము

,, అవసరాల రంగారావుగారు, B. A. B. L. Advocate.

,, ఎండూరి బంగారయ్యగారు, B. A. B. L. Advocate.

,, దువ్వూరి రామకృష్ణరావుగారు, B. A.

,, వడ్డాది అప్పారావుగారు, B. A. B. L. Advocate.

,, ఉండవల్లి శంకరకోటీశ్వరరావుగారు,
మ్యునిసిపల్ కౌన్సిలర్ & టింబరు మర్చెంటు.

## గంగ్రేడు

,, జ్యోతిర్విద్యావిశారద, ర్యాలి శ్రీ రాజాపంతులుగారు,
శ్రీ వ. చముణి నూనె మల్లేశ్వరస్వామి ఆలయం.

,, నూనె నరసన్నగారు, గ్రామ మునసబు.

,, నూనె అమ్మన్నగారు.

,, G. V. S. సత్యనారాయణగారు,
(Section Officer. P. W. D.) విజయవాడ.

,, భువనగిరి కోదండపాణి శర్మగారు,
(Retired Joint - Sub Registrar) గుంటూరు.

,, ఉండవల్లి సత్యనారాయణమూర్తిగారు,
పంచాయితీబోర్డు ప్రెసిడెంటు, గోటమిల్లి. (ప. గో. జిల్లా)

,, ముంటముక్కల వెంకట్రామయ్య దుర్గాప్రసాదరావు
జమిందారుగారు, మలకపల్లి. (ప. గో. జిల్లా.)

(తూర్పుగోదావరి జిల్లా)

,, డా॥ రొవ్వారి బ్రాహ్మణరెడ్డిగారు, పసలపూడి.

శ్రీ పోతంశెట్టి సుబ్బిరెడ్డిగారు, పసలపూడి.

,, కొంపెల్ల గోపాలకృష్ణగారు, తుని.

,, నట్టిగూటి సత్యనారాయణమూర్తి చౌదరిగారు, పులుగుర్త.

,, నేమునూరు శ్రీరామమూర్తిగారు, నేదునూరు.

,, ఆయుర్వేదాచార్య డా॥ కె. హరిహరస్వామిగారు,
M. B. B. S. & A. I. M. కాశ్యప చికిత్సాలయము, అమలాపురం.

,, కందుకూరి రామభద్రరావుగారు, B. A. B. Ed.,
ప్రధానోపాధ్యాయులు, మహాత్మా గాంధీ హైస్కూలు, ఆత్రేయపురం.

,, మేడేపల్లి వెంకటేశ్వర దేవలరాజుగారు, B. A.
గొల్లలమామిడాడ.

---

కాకినాడ

,, విద్వాన్, సాహిత్య విద్యాప్రవీణ,
కనకదండి గోపాలకృష్ణశాస్త్రిగారు.

,, కిళాంబి రాఘవాచార్యులుగారు, M. A. B. L. Advocate.

,, సమయమంత్రి అచ్చన్న పంతులుగారు B.A.(Hon) B.L., Do.

,, బులుసు వెంకట సుబ్బారావుగారు B.A.B.L. Advocate.

,, తోపల్లె కృష్ణబ్రహ్మశాస్త్రిగారు B. A. B. L. Vakil.

,, చిట్టూరి రంగయ్య అండు సన్సు
Merchants & Manufacturer's Agents

,, బొల్లాప్రగడ రామంగారు Vice Chairman

,, చావలి రామసోమయాజులుగారు B.A.B.L. Advocate

---

తాపేశ్వరం (తూ. గో. జిల్లా)

శ్రీ బి. వి. సుబ్బారావుగారు, ఫ్యాక్టరీకంపెనీ యిన్స్పెక్టరు.

శ్రీ డా॥ ద్రోణంరాజు కాస్తూరరావుగారు L. I. M.
,, పెనువర్తి చాపారావుగారు గ్రామమానసబు

పిఠాపురం (తూ. గో. జిల్లా.)

(శ్రీ) కేశవరపు కామరాజు పంతులుగారు, వకీలు.
,, దర్భా రామబ్రహ్మంగారు B. A. B. L. Advocate
,, శొంఠి సత్యనారాయణమూర్తిగారు B. A. వకీలు.

# కృతి సమర్పణము.

గీ॥ "చిన్నతనమందె కజనయ్యె నాన్నగారు
మల్లికార్జునశాస్త్రి సంపదలచెలమ"

పలుకులఁ గండచక్కెరలఁ బంచిన చక్కని కైతతో సుమ
జ్వలతరకీర్తితో మధురసాహితితో విలసిల్లు తండ్రిగా
రిల ననధానముల్ సలుప నేఁగననోచన నాకవిత్వపున్
దొలుసున కెంత మెచ్చుకొనునో! ఋణమీగతి వంచునున్నచో॥

ఓ! తండ్రీ! భవదీయ మీ తనుపుమన్ వ్యుత్పత్తి నీ పాదసే
వా తీర్థమ్ముననే గామి కెంత నగతున్ బ్రారబ్ధమిట్లుండె నీ
రీతిన్ గొంత యుపాజ్ఞిల్లి కృతి నర్పింతున్ గపర్దేయుతో
భాతారళ్యము. గొన్న నీ విదియు సంభావింపు మల్లప్రభూ!

ఇనవనిఘ్నసంవత్సరములే తెన్నై చనుచున్న నప్ప శం
కరుమెయి నుండి యాత్మరుచి కాంతమునన్ రజితాద్రియందు ని
త్తిజే విబుధావళిన్ బలె పితా! శత కావ్యరసామృతప్రభా
ఝరిఁ గవిరాట్చకోరముల సంతతమున్ దనియింపకుందువో॥

శివాభ్యాం నమః

# వాసవదత్త

## అవతారిక

శ్రీవాణీగిరిజాధిపాధిపు శివున్ సేవించి చిచ్ఛక్తినిన్
దేవిన్ మ్రొక్కి "సుబంధు" ప్రౌఢరచనన్ దేదీప్యమానమ్ములౌ
భావమ్ముల్ రవలోల్యకాంతుల కదంబం బిందు బింబింపమేల్
దావున్ వాసవదత్త నీ కృతిని సందర్భింతు నాంధ్రమ్మునన్॥

కం॥ శ్రీ మంజిమ ప్రథోన్నతుఁ
డౌ మద్దీక్షాగురున్ మహాత్ముఁ దలఁతు వి
ద్యామరగురునిన్ ముదిగొం
డామృతవంశభవు "మల్లికార్జునశాస్త్రి"న్.

కం॥ ఏ విబుధుడు నిగమాగమ
శేవధి సాహిత్యమున విశేషప్రజ్ఞుం
డా "వీరభద్ర" గురునిన్
భావింతు మదీయవంశ్యుఁ బరమప్రేమన్॥

గీ॥ "మల్లికార్జునశాస్త్రిని" మామకీన
జనకు సత్కవిచంద్రు బ్రమొక్కి నుతియింతు
మజ్జననియైన "నాగమాంబకు" నమస్సు
లివియె శరణులు నిఖిలమాహేశ్వరులకు॥

గీ॥ కాళిదాసాది సంస్కృతకవుల నాంధ్ర
కవుల నన్నార్యముఖ్యుల గణుతిసేతు
సత్కవుల నెల్లరనుఁ బ్రేమ సంస్మరింతు
నాధునికులనుఁ గావ్యశిల్పార్ణవులను.

సీ॥ శ్రీ శేషగిరిరావు చిరమిత్రుడు మనీషి
వేంకట రాయని పెద్దకొడుకు
దమ్మాలపాటి వంశమ్మున మేల్మిత్య
మారువేల నియోగి యతిమనస్వి
సత్యవచస్వి సాహిత్య శిరోమణి
పట్టమ్ము నొందిన పండితుండు
సంస్కృతభాష వాసవదత్త నన్వయిం
చుటలోనఁ గొంత బాసటగ నిలచె

గీ॥ నా విబుధు తమ్ముడౌ రామరావు వైద్య
శేఖరుఁడు సర్వసద్గుణ శ్రీయుతుండు
విజయ వాటీని వాసుఁడు విమల కీర్తి
[illegible] రసపిపాసి యలరు

నైషధకావ్య మాంధ్రగతి నొసంగిన మా కవినాథ శేఖరునీ
భూషణసుమా మనోజ్ఞకరభూషణ లేఖినినై కవిత్వపీ
యూషము బాల్యమిచ్చి విబుధోత్కరమున్ దనియించునన్న సం
తోషము సంతరించితి నిను భజియించితి మాట నిల్పుమా!

సీ॥ ఏని దయ ననేక మైన గంధమ్ముల
కయ్యె శాసనమోసి పుట్టి ప్రాజ్ఞు
నుద్భటప్రభావు "నున్నగారాధ్యు" మ
ద్వంశకర్త నెలమిఁ బ్రస్తుతింతు

సీ॥ ఉన్నగారాధ్యవంశీను లొగి నిల ముది
గొండవారన శోభించి కొఱలువారు
బ్రాహ్మణులు శైవు లతివేలభవ్యయశులు
వేదవేదాంగములలోఁ బ్రవీణులైరి

కం॥ భారద్వాజసగోత్రులు ల
పాదాఖిలమంత్రశాస్త్రపారీణులు తే
జోరవులు నాల్గుజాతుల
వారల శిష్యులనుఁ గల్గి వఱలుదు రెందున్

తమ పాండిత్యప్రకర్ష రాజులు జమీందార్లున్ ధనుల్ శిష్యులై
విమలానేకమణీకసత్కనకముల్ పెంపారన్ జరీ పట్టుపు
ట్టము లీనాములు భూములీడనలు మేడల్ మెచ్చియర్పింప న
శ్రమమా పెద్దలు రాట్సభాంగణములన్ జాల్కొల్పి రానందమున్

సీ॥ ముదిగొండ యను శివపురముఁ "బ్రతాప రు
ద్రు"ని పూర్వ్యు లొసఁగ సంకు నివసించి
తదుపరి కొండవీటి దణీలు పిలుపించు
కొన వచ్చి తత్సభఁ గుస్తరించి
యగ్రహారప్రాప్తి నలరి "ప్రోలేశుడు"
పిలువ "మామండల" స్థలి వసించి
యమరావతీనేత లగు "వాసిరెడ్డి వా
రల" యొజ్జలై మాన్యముల గ్రహించి

గీ॥ నాఁడు "మామందలమ్ము"ను నేఁడు "మాద
ల"యు నయిన యూరఁ జాల కాలమ్ము నిలచి
యుండిరి మహాశయుల్ "ముదిగొండవారు"
భక్తిసేయఁగ "మాదలవారు" మెచ్చి

గీ॥ గణయుతంబైన కైలాస మనుకరించె
మా గణార్చనపరుల "మామందలమ్ము"
రుద్రపాఠమ్ము ఘంటల మ్రోఁత శంఖ
రవము శివపూజవేళ నారభటి మొఱయ॥

గీ॥ చందనాగురుకర్పూరసౌరభములు
వివిధకుసుమపరిమళవిలసితములు
లలితధూపసుగంధగంధిలము లవిర!
[illegible] స్తవములు షట్కాలభవ్యపూజ

సీ॥ ఏ దేవు మాహాత్మ్య మెలరొప్ప వ్రాసె మ
జ్జనకుండు "మల్లికార్జున" మనీషి
యే యీశు వైభవం బెచ్చించు "ముదిగొండ
సోమనారాధ్యుండు" సొమ్ముఁ గుప్పి
యే లింగముఁ బ్రతిష్ఠించె సద్భక్తి నా
సార్వభౌముడు మున్ను "సగరరాజు"
నే వంద్యునకు నిత్యనైవేద్య కల్యాణ
ములకున్నై మాన్యముల్ గలవు మిగుల

గీ॥ నట్టి "సగరేశ్వరుఁడు" లింగ మధివసించు
పావనస్థలి ధనికుల పట్టుఁ గొమ్మ
రాజకీయప్రసంగ చర్చావితర్ది
మా నివాసమ్ము "మాదల" మానితమ్ము

కం॥ పెఱియూళ్ళ భూములుండన్
వరశిష్యుల యభిమతమ్మునన్ "మాదల" నీ
డిరి నివసించుచు నా యా
యిరవుల "ముదిగొండవా"ర లెందఱో నేఁటన్

గీ॥ కలరు విద్వచ్ఛిరోమణుల్ గలరు కేతన
ధాను లాగమ వేదశాస్త్రప్రవీణు
లెందఱో కళాప్రపూర్ణులు నీ కొలంపు
వారిలో నేఁడుఁ గూడ సంపదలఁ బొదలి॥

గీ॥ అట్టి యారాధ్యవంశంబునందలి యొక
పండితుల కోవ మాయది యండ్రు నవల
కుంటి మా గ్రామమందె మా యొజ్జ తినము
భూమి జీవిక కాధారములుగఁ దనర॥

ఆ॥వె॥ బహుసహస్రసంఖ్య మహిదేవభోజన
మహితదానకలన మా కుటుంబ
ములఁ దరాలనుండి పిలువ "సహస్రాల
వార"నంగఁ బేరువడితి మేము॥

జనకుం "డప్పయయయ్యవారు" శివపూజానిష్ఠు డార్యేళలన్
దనసోదర్యులుసాంబ సూర్య్యులును "లింగయ్యయ్యవారు"ల్ గణా
ర్చననిష్ఠుల్ సుజనప్రపూజ్యులు సతీరత్నంబు "మీనాక్షమ్మ"
దన యర్ధాంగిగ నొందె మేలుగని మా తాతయ్య "నంబీశుడే".

కుందనమున్ హసించు మెయిసోమున నందము చిందు భోగి పల్
చంద ముశైన వైభవ మెసంగ సుఖించెను సాటినారిలో
నందఱ కన్న మిన్నగ శివాగమపండితు లాసవాడు మా
"నందయ"తాత చాతురి పెనంగొను మాటల పుట్టదిట్టయై.

గీ భవ్య "లింగాంబ" "బుచ్చిపాపయ్యవారి"
జాయ యాప్తి నొసంగె వత్సలతఁ బెంచి
శిష్యసరిచారభాగ మిచ్చె జనకుండు
ధన్య జీవితో మా తాత "నందయ్యవారు"

గీ॥ అస్మదీయపితృభ్రాత యాగమత్రిషు
  తిప్రవీణుడు సుందరదీప్రమహిత
  విగ్రహుఁడు "శంకరారాధ్య"విబుధుఁడేడి
  "వర్ధనమ" యేది తద్భార్య భవ్యచరిత

పలుకుల కండచక్కెరలఁ బంచిన చక్కని కైతతో సముఁ
జ్జ్వలతరకీర్తితో మధురసాహితితో విలసిల్లు తండ్రిగా
రిల యవధానమున్ సలుప నేఁగన నోచన నా కవిత్వపుం
దొలుకున కెంత మెచ్చుకొనునో ఋణ మీఁగితి వంచునున్నచో॥

గీ॥ మూఁడు తరములనుండియు "ముల్లువార"
  లనబడిన "వేమనారాధ్యు" నన్వయంపు
  వారితో సాఁగె మా కుటుంబంపు వియ్య
  మమ్మయును బొమ్మయును నామె యత్త గాఁగ॥

గీ॥ అన్నదానంబునందు మా యయ్య తల్లి
  నైన "మీనాక్షమ"కు నెన నైన వారి
  "వినము చూడను" టంచు నెందును వచింత్రు
  మమ్ము సుంతే నెరుంగు జనమ్ము లెపుడు॥

గీ॥ పంచకల్యాణిగుఱ్ఱంబు భాగ్యగరిమ
  దానశీలము పాండితి దర్పకోజ్జ్వ
  లాకృతియుఁగల "వీరభద్రయ్యవారు"
  ధార్మికుండు మసేయమాతామహుండు

గీ॥ ఠీవికిని గొప్ప దర్గాకు ఠావు "ములుగు"
కొలపు సంద్రదంపు నెల "యూటుకూరు" వాసి
యమృతహస్తుఁడు "వీరభద్రయ్యవారు"
దండివెజ్జు మదీయమాతామహుండు।

గీ॥ లక్ష్మి విహరించు పచ్చని లపనసీమఁ
బెద్ద కుంకుమబొట్టుతో పృథివినున్న
గౌరి వలె నయ్యె మా యమ్మఁ గన్నతల్లి
"యంబమ" పతివ్రతామణి యంఘశీల

ఒక నిముసమ్ము నన్నుఁ గనకున్న యుగమ్ముగ నెంచుచుండు నే
నొకఁడనె సంతు కాగ విభవోద్ధతి నే నెటు లెన్ని వేలు రూ
పికలను వెచ్చబెట్టినను "బిల్లఁడునొచ్చు" నటంచు బెట్టఁ బ
ల్కకె నను దిద్దు నా జనని జ్ఞానధురీణయు ధైర్యరాశియై

ఉ॥ కన్నుల చందమామ యని క్రన్నన న న్గని "నాన్న తప్పితి
న్నినుఁ గళంకితోడ గుణియించితుతో క్షయరోగితోడఁ బో
ల్ప నిన్నుఁ బిల్చుఁ బుణ్యముల పంటనుగా నిపుడొప్పె"నన్న న
న్గన్న సుధీసతిన్ విమలి "నాగమఁ" గోల్పడి కష్టమందితిన్

కం॥ నే నేనుఁగుపై నంభా
రీ నూరేగినవి పెండ్లిరే లది గని తా
నేనుంగు నెక్కినంతై
యానందము నొందెఁ దల్లి యన నామె కదా!

నా పాటాడఁగ మెత్త పట్టుపఱుపుల్ నా యత్తమిల్లంగ మ
ల్లీపుష్పమ్ములశయ్య నా తినఁగ ఖిల్లీభోగ మృద్వన్న మె
న్నో పాకమ్ముల కమ్మవంటకములుం, గోర్వా-న్నటుల్ రత్నభూ
షాపాళిన్ సమకూర్చిన న్నెనిచి రసమ్మ న్మాతయుం బామ్మయున్.

గీ॥ చిన్నతనమందె కఱవయ్యె నాన్నగారు
"మల్లికార్జునశాస్త్రి" సంపదల చెలమ
నడివయస్సునఁ గఱవయ్యె "నాగమాంబ"
మలహర పదాంబుజాలంబ మామతాంబ

మా ముత్తాతల శిష్యులై సువిపులః మాన్యంబు నిప్పించి మ
మ్మామోదం బభిమానముఁ దోలుక నుద్యద్రీతి నీనాఁడు నెం
తో మన్నింతు రిక శ్రీప్రసిద్ధిగల "కొమ్మూర్" "గంగరాజ"న్వయ
శ్రీమంతుల్ ద్విజు లారువేలఘనవంశీకుల్ మహోదారులై

కం॥ మా తాతల శిష్యులు మ
మ్మాతతతిని భక్తియుక్తి నీక్షింతురు శ్రీ
స్ఫీతులు "మాధలవారు" సు
నీతినిరతు లారువేల నియోగివరుల్॥

సీ॥ వారలలో "పెదపండయ్య" మనుమలు
"గోపాలదాసు" సద్గుణు నిదాను
"డాదినారాయణుం" డతులమేధావి యా
శ్రితపోషకుండు స్వర్గీయుఁడయ్యె
బెజవాడ నుండు నవ్వీమలు తమ్ముడు "పాండు
రంగసదాశివరావు" విభవ
రాజి "లక్ష్మీకాంతరా" వాంధ్రపహాణభా
షల నారితేరె సౌజన్యశాలి

గీ॥ ధర్మకర్త యశస్వి యాధన్య గృహిణి
"రాజ్యలక్ష్మమ్మ" గృహలక్ష్మి పూజ్యచరిత
భర్తృసంసేవనవ్రత భాగ్యభరిత
మమ్ముగురుభక్తి నలరించు మహిత విదుషి

కం॥ ఆ "లక్ష్మీకాంతార్యుడు"
భూలక్ష్మీదాన మొసఁగి పూజించె మముశ్
శ్రీలలితుఁడు మర్యాదకు
శీలమునకు తావు మమ్ము జేకొను నెలమిఁ

గీ॥ వంద లొసగిరి "కల్వాలవారు" "పోల
వారు" మున్నగు శిష్యులు వైశ్యవరులు
నూరు లెన్నని "తుమ్మలవారు" "గుండు
వారు" మొదలగు శిష్టుడి నార. లటులె

కం॥ కొమరుల మువ్వుర నలువురఁ
గొమరితలన్ గంటి ఘూపగుంట్ల స్వయజా
త మదీయపత్ని ముప్పదె
నిమిదేఁడుల యీడువాఁడ నేఁ బార్థివతో॥



# వాసవదత్త

## ప్రథమ తరంగము

గీ॥ కరబదసదృశమ్ముగాఁ గవులు భువన:
తలము నెల్లను సూక్ష్మమతులగుచుఁ గను
గొందురో యత్ప్రసాదము నొంది యట్టి
దేవిని సరస్వతిని జయార్థినయి కొలుతు

అలసితి శైలముల్ వదలు మందజ మేము భరింతు మంచు గొ
ల్లలు త్వరవెట్ట దా భుజములన్ సడలించిన తోడ వారి ఔ
హులు వితథమ్ములై నిలువ నోపక భుగ్నములౌటఁ గాంచి కి
క్కిలి హసియించు సుందరుడు కృష్ణుడు మిమ్ముల నోము గావుతన్

గీ॥ పాలనయనప్రదీపమ్ము పయిని గౌరి
కాటుకనుఁ బట్టదలఁచి యుత్కంఠనిడిన
రాజితము శుక్తియా యన! రాజరేఖ
మౌళిఁ గలిగిన తండ్రి మమ్మేలుఁగాత!

గీ॥ కఠినతర దామ వేష్టనఘటిత లేఖ
లేమొ! యను సందియమ్ము నొందించు వళివి
భంగములు గల వనమాలి బ్రాతిఁ బ్రోచు
సర్వజనులను సంపదల్ సౌఖ్య మొసఁగి ॥ 4

గీ॥ ఇతరుల గుణమ్ము వృద్ధి నొందించు చున్న
సుజను సౌభాగ్య మధికమై సొంపు నించుఁ
గలువపువ్వుల విరియించు కతనఁ జల్ల
వెలుఁగుజిగి జమిలించిన చలువగాదె॥ 5

గీ॥ నీచకార్యమునం దవి నీతిపరుల
తెలివి కడుఁ జతురమ్ముగాఁ దేజరిల్లుఁ
గటికి చీఁకటిలోన మిక్కుటము కాదె
గుఱ్ఱగూబల కనుకలి కొఱలుటెల్ల॥ 6

గీ॥ విషధరకన్న ఖలు డతివిషమువృత్తి
యనిన బుధవచన మ్మసత్యమ్ము కాదు
నల కులద్వేషి యగు పిశునాత్ముకన్న
నకులవిద్వేషి సర్పంబ నయము కాదె॥ 7

గీ॥ బూతిచే మలినంబైన చేతి కీడు
చెడ్డవాడెంత రాపిడిన్ జేయుచుండు
నంత నిర్మలమగు వాసి నందగించు
దర్పణమునకు సరిఁబూఁగు ధార్మికుండు 8

గీ॥ పరుల గానములఁ జెఱుపఁగఁ బాపజాతి
ఖలుని మాలిన్య మధికమై కావిరించుఁ
గరము నలుపెక్కి కనుపట్టుఁ గాదె చంద
మామ మెఱుఁగును లోఁగొన్న మబ్బురంగు॥ 9

కం॥ అవిదిత గుణమయ్యును స
త్కవికృతి చెవిలో మరందధారలఁ గురియున్
డవులదు వల పైనను జా
జినిరుల సరి చూడక్కెంతో చెలువము కాదే। 10

కం॥ సుజనులకునుఁ దమగుణముల
నిజస్థితులు పరుల వలననే తెలియఁబడున్
బ్రజ లద్దం బెఱిగింపక
నిజనేత్ర ప్రభనుఁ దెలియ నేర్తురె యెందున్ 11

కం॥ భువి గీర్తిశేష మొందెన
ల "విక్రమాదిత్య" పతి కొలంకు బలె నయో
కవిత రసపుష్టి యొనరదు
నవకవి జృంభణములే కనంబడు నెందున్ 12

# కథాప్రారంభము

భూమిపు లెల్ల సంపదలఁ బొంపిరివోవఁ దదీయమాన్యచూ
డామణిశాణకోణముల డంబగు రాపిడి మకుటీతతి యే
కామితదాయి పాదనఖక్రమమణుల్ వెలుగొందు నట్టి చిం
తామణి నామధేయ వసుధాపతి భారతరత్నమై తగున్ 13

కృతవసు దేవతర్పణుడు కృష్ణుని మాడ్కి యశోద మెప్పు సం
తతముగఁ గంసమర్దనుఁ విధంబున గల్గు ననంతభోగి మా
ళి తల చిరత్నరత్నరుచి లీనపదుండు సముద్రశాయి య
ట్లతఁ డుదధిస్థితిన్ సమకరాంచితుఁడై తగు వాహినీశుఁడై 14

చెలగున్ దత్పతి తా హిరణ్యకశిపుక్షేత్రప్రదానంబులో
న లలిన్ మానవసింహుఁడై పృథివి నా నారాయణున్ బోలి భా
సిలి సౌకర్యమునన్ భరించును మహాసేనానుయాతుం డతం
డలరు న్నిర్జితమారుఁడై హరుని సామ్యం బొంది సౌఖ్యంబుమై॥15

గీ॥ విశ్వ కర్మాశ్రయుండును విబుధ నిలయు
డౌట మేరువుఁ బోలు నా శాంతరక్షు
ణుండు వరుణుని సరి యగస్త్యుండు మాండిక—
దక్షిణాశా ప్రసాధన దక్షుఁ డతఁ డు" 16

కం॥ రతి సుఖదుఁడు ననిరుద్ధో
న్నత సంపత్కలితుఁ డౌట ననవిల్తునకున్
గృత కావ్యాదరుఁడై భూ
పతి వసుదేవునకు నీడు వచ్చునుఁ బేర్మిన్॥ 17

కం॥ ఛాయా సంతాపంబును
ద్రోయుట క్షణదాన ప్రగతఁ దొడరుట రవి కె
ట్లో యా భూభుజునకు న
ట్లే యగునుం గాన సమము లిరువురి గుణముల్॥ 17

గీ॥ అతఁడు ధృతరాష్ట్రుఁడయ్యు గుణానురాగి
యతరళత్వంబుఁ గలిగియు నతఁడు నాయ
కమణి విద్యాధరుండయ్యు సుమనసుండు
నతఁడు రాజయ్యు మిత్రుఁడై యతిశయించు 19

కం॥ అనయము క్షమానుగతుఁడ య
యినను సుధర్మాశ్రితుఁడుగ నెసఁగును సరళ
త్వాని భృతి లోఁ గల డా జన
వనజరవి బృహన్నలానుభావుండయ్యున్ 20

గీ॥ జనితకుశలనయోరూపశక్తి గాన
రాముడనియు సుమిత్రాభిరాముడయిన
ధృతసుమిత్రుండు గాన పంక్తిరథుడనియు
కవులు కీర్తింతు రా కవికల్పశాఖిఁ॥ 21

గీ॥ అతని దాయ సదార్పార్థుఁడైనఁ గాని
తగఁడు తగఁడు మహాభారతరణమునకు
నగు నశాంతనవహితుఁ డయ్యధిపు వైరి
భీష్ముఁడయ్యును మతి చెడి బింకమెడలి॥ 22

గీ॥ మిత్రు నుదయంపు హేతువై మేలిమిఁజిగి
మీఱి యచలాధికశ్రీ సుమేరువైన
యతని పగఁగొని గోత్రభూషితుఁడు గాడు
సానుచరుఁడైన నెన్నఁడు శాత్రవుండు॥ 23

కం॥ అవధూతాఖిలకాంతా
రవిస్మృతి సుమనోహరుండు ప్రభుత నభోగో
త్సవపావకాగ్రసరుఁ డా
ధవమణి పొవడొందెఁ బటుసదాగతి యనఁగా॥ 24

కం॥ కటకచరద్గంధరో
త్కటసుఖదుఁడు ప్రకటితాత్మఘనశృంగభరో
ద్భటుఁ డా నృపావతంసుఁడు
పటుసామర్థ్యమునఁ దనరెఁ బర్వతవిభుఁడై॥ 25

కం॥ "స హిమానీగిరి సంస్థ
స్సహితో వృషకేతు" వనుచు సూరులు తన్నున్
బహుభంగులఁ గీర్తింపఁగ
మహినీశుఁడతండు తనరు మహిమోన్నతుఁడై 26

సీ॥ గోత్రోద్ధరణమయ్యు గోత్రోద్దళన మూనఁ
బ్రథమవరాహంబు ప్రథితమౌనె?
జనకభూచ్యుతుఁడయ్యు జనకభూసహితుఁడై
యడవిఁ బట్టిన రాముఁ దడవ నగునె ?
రామభక్తుండయ్యు రాజ్యవిరామంబుఁ
గొనినట్టి భరతుని గొడవ యేల?
దమయంతి నొందియుఁ దాఁ బునర్భూపరి
గ్రాహి యైన నలుండు గ్రాహ్యుఁ డెట్లు?

గీ॥ పృథువు గోత్రోత్సరణమునఁ బృథివిఁ బెంచె
గాన సరిరాఁడు లోపముల్ గలుగు నిట్టి
వెనుకటి నృపాళితో లోప మణువు లేని
పూజ్యుఁ జింతామణీశునిఁ బోల్పఁ దగునె 27

గీ॥ తగు జరాసంధు డటుల నాతండు ఘటిత
సంధివిగ్రహ కలిత ప్రచారుఁడగుచు
వెలయు నతఁడు సుదక్షిణాన్వితుఁడు గోవ
నమున చణుఁడై దిలీపభూరమణు నెనసి 28

కం॥ ఆయన సమానభోగం
బ్బే యొప్పను భాగ్యప్రసక్తి ననుగలముగ నా
రాయఁడు న్సృగాలనధముఁడై
జేయని చక్రధరుఁడనఁగఁ జెన్నలరారున్ 29

గీ॥ అతఁడు ముక్తామయత నున్న సతరళంపు
మధ్య మూనును దామోష్ఠమతి యయిన సు
బాహు నాతఁడు సమదృష్టిఁ బరఁగియును మ
హోత్యాగుం డన నగఁడు నా నృపవరుండు॥ 30

సీ॥ మొనసి కరచ్ఛేద మసలుఁ గోయుట యందె
కరపత్రికుల కోత కంజమందె
కమిచె నేత్రోత్పాటనము తపస్వులయందె
యనలతులాశుద్ధి కనకమందె
ఖలసంప్రయోగంబు వెలయు ధాన్యమునందె
పఱఁగు నాస్తికత చార్వాకులందె
కంటకయోగంబు కలఁడు యోగమునందె
తగు రాజవైరమ్ము తమ్మియందె

గీ॥ సూచిభేదంబు మణులందె చూడఁగలము
సార్వభౌమత దిగ్గజస్థంబె యయ్యె
నిలిచె పరివాద మెల్ల వీణియల యందె
నా మహారాజు పాలించు నవధియందు॥ 31

సీ॥ భారతంబందు కన్పడును దుశ్శాసన
వర్తనం బెవ్వారివలన లేదు
రెండునాల్కల వాని జేచుట పాముల
వాండ్రలోఁ దక్క నెవ్వరికిఁ గాదు
నారయ ఛలనిగ్రహప్రయోగము తర్క-
సమయమ్ములనె దక్క జరుగ దెందు
భామినీ నూతనప్రసవ వేళల యందె
గా కెందు శూలభంగమ్ము సున్న
గీ॥ దహన హీనుఁడ కృష్ణవర్త్మయు నగాశ్ర
యాశుఁడగు పావకుండు విషాది కాని
శంకరుండు సనాతన్రాశసరణి గళితుఁ
డగు త్రిశంకుఁడతండు రాజ్యంబుసేయ॥ 32

సీ॥ రతనములగని యనతిమయుండును సదా
హిమకరాశయుఁ డమృతమయుఁడనుచు
మర్యాదఁ గలఁడు విస్మయుఁడు సత్ప్రోతుండు
నోద్రోకుఁడౌ కడు యోగ్యుఁ డనుచు
"తస్య మహానదీన స్యాచలోపి న
క్రోధోః" యటంచు నగాధు డనుచు
బొగడుదు రతని సముద్రునిఁగాఁ గొంద
ఱెల్ల కళల పుట్టినిల్లటంచు
గీ॥ దనుపు క్షణదోజ్జ్వలతఁ గుముదవనముఖ్య
బంధు వనుచు నతారాత్రిబలుఁ డటంచుఁ
గొందరా తేనిఁ జంద్రుఁగాఁ గొని నుతింత్రు
శ్లేషభాషలఁ జతురిదు శేఖరింప॥ 33

గీ॥ అతఁ డకస్మాత్తుగా జీవనాపహృతుల
మెలఁగ డంతకు చాడ్పున మిత్రమండ
లగ్రహణమతి గాడు రాహుగ్రహాగతిఁ
గలివిజితవిగ్రహుఁడు కాడు నలుని మాడ్కి॥ 34

గీ॥ అట్టి నృపునకుఁ గలఁ డొక్కఁ డాత్మజుండు
పేరు "కందర్పకేతు" వ వ్వీరుఁడు శ్రిత
నందనుఁడు కల్పవృక్షంబు చందమున హి
మాద్రి వలెఁ జనితశివుండునై యెలర్చు॥ 35

కం॥ నానారామానందము
గా నామని వలెఁ జెలంగుఁ గంతుఁడు బలె స
మ్మానితరతి యతఁడు నరు వి
ధాన సమరసాహసోచితప్రజ్ఞుండున్॥ 36

గీ॥ ఒప్పు నా భూపతి మహేశ్వరోపభుక్త
కోటి కైలాసతుల్యుఁడై కొఱలు నతఁడు
విష్ణుపదయుక్తి నవదాతవిపులహృదయు
డాట వెన్నెలకాఱ్మ్రయిల్ దీటుఁగాంచి॥ 37

గీ॥ విమలతరవారిధారాప్రభీతరాజ
హంసమండలి యతఁడు వారవధి విధగ
నతఁడు క్రోడీకృతసుతను వచ్యుతుండు
బలె సుముఖనందనుండు సుపర్ణ నోజ॥ 38

కలితసుశర్మతన్ దనరుఁ గౌరవసేనల మొగ్గరంబునన్
బలెఁ గడలిన్ మథించు తఱి మందర మట్టుల భోగిభోగ చి
హ్నలలితుఁడై బలాప్తభువనధ్వని యాతఁడు కాలధర్మమున్
బెలుచ నధీనమందుఁగొని భీష్ముఁడు నా నతఁ డుల్లసిల్లెడిన్ ॥39

గీ॥ కువలయాపీడభూషణుం డవుట వలనఁ
గంసుఁ బురుడించు నీశౌనఘనవిభూతిఁ
దౌరయుఁ సంధ్యోచ్చలన మూని నరవరాత్మ
జన్ము డన్నింటఁ గడిదేరి జాణ యగుచు 40

సీ॥ సొగసొల్కువాని ననుగతదక్షిణసదా
గతిని కోమల కలకంఠకంఠుఁ
గనుపీనులకు హాయిఁ బెనుచు వానిని సతి
క్రాంతదమనకు వసంతసముని
సుఖ మిడెడు సురభిసుమనోమనోజ్ఞ భా
సురపల్లవుని సర్వసులభపద్మ
కనకంపువిరివిఁ గల్గిన యతనిఁ గృతకాం
తారతరంగు నుత్సాహభరితు

గీ॥ భ్రమరసంగతులైన ప్రవాళహారి
ణులును వే లుత్కలికలు సంకులతఁ గొన్న
విలసితవయస్కులు నగు భామ లుపవనల
తాసమల్ బొందఁ గోరుదు రాసజేసి! 41

అతఁ డొక వంశదీపముగ నయ్యెను మిక్కిలి వెల్గుచుండు న
క్షతదశ నెల్లవేళ రతికాంక్షితుఁడై యనిరుద్ధలీల ను
ద్ధతి విలసిల్లు నాతని లతాంతశరాసనుఁ గాంచి కామినీ
ప్రతతి సుఖించుఁ బొంగి వలరాయఁడు కన్నులఁ గట్టినట్లుగా 42

భరితకలుండు కైరవవిబంధువు నాతఁడు శర్వరీతిహా
రి రహిఁ బ్రసాధితాశుఁడు నెఱిఁ గనఁ జంద్రుఁడటుల్ ప్రజల్ సుఖం
తురటఁ బ్రసన్నసత్త్వముల దూరవివర్ధితజీవ నమ్ములన్
సురుచిరగోత్రియుక్తి మనుచున్ జలధిప్రకరమ్ము పోలికన్ 43

సీ॥ ఉర్వోత్తుఁగాఁ బోర నెవ్వాని కేల విల్
 వింట ముల్కియు ముల్కివిడుపున నరి
శిరము తచ్ఛిరమునఁ ధరయు నా ధరణితో
 ననుభూతపూర్వనాయకునిఁ దలఁచు
టా తలంపునఁ గీర్తి యా కీర్తి నేడు వా
 రిధులు వారినిధులఁ గృతయుగాది
ధరణీపతిస్మృతి దానఁ దేఁకువ దేఁకు
 వఁ బ్రతిక్షణముఁ డబ్బాటు, తోఁచు

ఆ॥వె॥ దత్ప్రతాపవహ్ని దగ్ధకాంత లయిన
పగరకాంత లెడఁదఁ బొదుకొనఁగ
నలఁగు భీతి నేమొ ! తలఁగె ముక్తాహార
ములు పయోధరముల కలిమిఁబాసి॥ 44

సీ॥ కఱకునారాచముల్ గాఁడి చీల్చిన మదే
భముల కుంభముల సుప్పాణు లురలి
పరిసరంబులఁ బర్వఁ గరిపాదకచ్ఛపం
బులు రక్తవారిలోపలఁ జలింపఁ
దరియించు పత్రరథమ్ములు మిట్టు క
బంధమ్ము లగణితవాహినులునుఁ
గలిగి కలంగి యుజ్జ్వలసురనారీస
మాగమోత్సుకచరదఖిలభటులు

గీ॥ హుంకృతుల నార్వ బెడిదమై యుదధిఁబోలు
కదనముఖమున నతని ఖడ్గము పదాతి
గజతురగరుధిరార్ద్రమై విజయలక్ష్మి
యడుఁగులత్తుక నెఱ్ఱనై నట్లు మెఱయు॥ 45

సీ॥ అట్టి వీరాతివీరుఁడు నందగాపు
నైన యా రాట్సునూజుఁ డహర్నిశోచి
తసకలోదాత్తసుఖభోగి తనిసి నిదురఁ
గూరెఁ బున్నమజాబిలి కూకుచుండె 46

గీ॥ కాలమను జైనసన్యాసికై ఫలార్థి
పెరుగుతో నిడ్డ తెల్లని పిండ మనఁగ
రాత్రియమునానదీ ఫేనరాశి యనఁగ
పూర్ణబింబంబు లోఁ దదస్తమయ వేళ 47

గీ॥ తేనె తెట్టె మెఱుంగు లోనూని చంద్ర
బింబ మపు డొప్పె నఖమార్జనంబుకొఱకు
మేనక విలాసవతులలో మేటి యిడిన
క్రమనుగు పటికపు రాతి ఖండ మనఁగ॥ 48

వెనుకటికొండదిండుపయి బిత్తరి శీర్షము నుంచిపోయిమైఁ
దనరెడి శ్యామ కున్న రజతశ్రవణాభరణం బనంగ రే
వనిత మిగిల్చినట్టి మధుభాగము నిల్చిన పాత్రమో! యవం
గ నపరవార్ధి శంఖరుచికాముకుఁడో! యనఁచందు మున్గినన్॥49

ఆ॥వె॥ తనువుమంచుబొట్లుతడి కదంబించుటఁ
బురద యయిన మెత్తపుప్పొడుల న
డుంగు లారుఁగూరి భృంగంబు లయ్యెడఁ
దొవఁ జిక్కి- యొదిగె నెవ్వరలేక॥ 50

గీ॥ వేగ నడచుచు రాగంబు విస్తరింపఁ
గావ్యకథ్యల రథ్యలఁ గ్రమఘణితి
ముఖరులై యాలపించుచుం బోవఁదొడఁగి
రత్తఱిఁ నిత్యయాత్రికు లైన జనము॥ 51

గీ॥ పటుకళాప్రలాపపరిబోధితాభిసా
రికలు శారికలు చరించి కెరలె
మఠములునుఁ బ్రబుద్ధమానితాధ్యయన క
ర్మరతము లయ్యె నుదయఘాగ ఘొదన॥ 52

రాతిరియందు నెల్ల తిమిరమ్ము నను మిక్కిలిగా గ్రసించి యే
రీతిగ నేనిఁ జీర్ణ మొనరించుకొనంగ నశక్యమై మషీ
వ్రాతమిషమ్ము నన్ వెడలఁ గ్రక్కెను దానినిఁ దీపముల్ దురా
శాతిసమార్జితంబయిన యర్థముఁ గ్రక్కు నశక్తు లట్లుగా॥ 53

సీ॥ తమక్రింద శరణాగతంబో! నాఁ బడియున్న
యంధకారము నల్ల[illegible]పి నిలిపి
స్నేహంబు దగ్ధమై నీచు మాటలు వోలె
తరతరంబుగను మాంద్యంబు నొంది
కామినీరతిలీలఁ గాంచుటకో! యనన్
దల లెత్తియెత్తి ఖిన్నత ముడింగి
వివిధవిలాసచిత్రవిచిత్రసురతకే
ళుల సాక్షులై నిట్ట నిలిచి యలసి

గీ॥ యెంతొ ముదుసళ్ళ పగిది దశాంత మొంది
దనువుసంతతి యన నిశాంతమున దలఁగి
యస్తగిరిశిఖరావళి యటుఁ బతత్ప
తంగమై దీపజాల మడంగుచుండె 54

గీ॥ మేటిరాజులు నాపద వాటిలంగ
పాత్రమాత్రావశేషతఁ బఱఁగుచుందురి
మాయటు లటంచుఁ జాటెడినో! యనంగఁ
గానుపించెను దీపముల్ కాంతి వోయి॥ 55

అత్తఱిఁ గేళికాగృహములం దెడలేక తొలంగు తేనెబో
ట్లొత్తుగఁ ద్రావి జుమ్మని మదోద్ధతి ముగ్ధములై ధ్వనించు తేం
ట్లత్తిన పూవుటెత్తులును నట్టివె గుత్తులు వాడువాటె లో
నుత్తలమంది రన్నులు ప్రియుల్ బెడఁబాసెడు వేళ యాటచే॥ 56

కం॥ ప్రియతమవియోగదుఃఖము
పయికొనఁ బడు బాష్పజలలవంబులొ నాగాఁ
బ్రియలకు భ్రమరకములనుం
డి యురలుచుండెను వరుసబడిఁ గుండమ్ముల్॥ 57

కం॥ ప్రియతములఁ బాయ వలదని
నియమించుచునుండె ననఁగ నెలఁతల పాద
ద్వయవాచాలితనూపుర
చయము మొరయఁదొడఁగె నపుడు సకలస్వనమై 58

కడపటిరేయి కూటముల గాఢపరిశ్రమమందు శైత్యముల్
విడివడి పై సరాల నరవిచ్చిన మాలతిపూల మాధురిన్
బడయ భ్రమించు తుమ్మెదల పక్షములఁ జిరుగాలి కల్గి పై
బొడమిన చల్లలేఁజమటబొట్లనుఁ ద్రోవ సుఖించి రంగనల్ 59

కరయుగ్మమ్మున నొత్తి కంకణఝణత్కారమ్ము తోరమ్ముగా
నెఱులఁ విచ్చి విదిర్చి గోటికొనలన్ జిక్కూడ్చుచో నొచ్చి సీ
త్కరణంబై ధవళించి రంగనలు తత్కాలాపతద్దుగ్ధము
గరదాభాకిరణమ్ము లొల్కి శయనాగారంబు నప్పట్టునన్ 60

పునరాలోకనపృచ్ఛల న్విధురలై పూర్ణానురక్తిన్ క్షణ
క్షణమున్ జూచుచు వీడలేక ప్రియులన్ గౌగిళ్ళ బంధించునే
ళ నఖాలంకృతులం బయోధరములన్ లాలించువారై శర
ద్దినలక్ష్మీనికురంబమో! యనఁగ సందీపించి రబ్జాననల్ ! 61

క్షణదాయాతరతిప్రసక్తమగు ధార్ష్ట్యంబౌ నుడి న్నేర్పి పెం
చిన రాచిల్కలు పల్కఁ జాటువును దానిన్ వింటచే సిగ్గు తత్
క్షణసంభూతము నొంది యొందిరి వసంతంబందు శోభిల్లు మే
ల్వనుల ట్లుత్కలికావికాసముల లీలన్ బ్రౌఢయోషామణుల్!

ఆ॥ చివురుఁబోడు లపుడు జీవితేశపురాభి
ముఖులుగా మెలంగి సఖుల విడువ
లేక విడువలేక వీఁకమై విడుచుచుం
డిరి మృతిని దరిసిన తెఱవ లట్లు 63

ఆ॥ రతిరణితనూపురమణుల రమణుల నెఱి
విరివిబుక్కావిదిల్చి మాసరములఁ బువ్వు
సరములనుఁ గదలించుచు సఖుల యలపు
తెరలఁ దెరలగు సన్న తెమ్మెరలు వీచె 64

సీ॥ కలువపుప్పొడి మన్మథోగ్రశరవహ్ని
ధూర్మ్మరము కాగ విరహిణీమూర్తి నింపి
హారిద్రముదాకరంబు ముదాకరంబు
[illegible] తమ్మితావి మందమ్ము వీచె 65

కం॥ రమణుల విరహాపు నలి క
ద్దమునం దోదార్చు నను̐గు దూరస్థవిహం
గమవిభ్రమతశోకప్రియ
తమారుతము మారుతము మొదలె నవ్వేళన్ 66

గీ॥ అట్టి యామవతీసమా ప్త్యంతరమున̐
బదునెనిమి దేండ్ల పరువంబు వఱలు నొకక-
కన్య కాన్పించె సుస్వప్నకలన మకర
కేతువును̐ బోలు కందర్ప కేతువునకు! 67



శ్రీముదిగొండవంశపు కరీరము సత్కవి మల్లికార్జున
స్వామికి నాగమాంబకు̐ బొసంగిన సంతు మనస్వికోకిలా
రామము వీరభద్రు డిల వ్రాసిన వాసవద త్త యన్న మా
ధ్వీమధురప్రవంతి తొలి వెల్చె రసోల్బణముగా దరంగముగా॥

# ద్వితీయ తరంగము

సీ॥ ఘన మన్మథనిధి జఘన కోశమందిరా
వరణమ్మునకుఁ బైడి ప్రహరి యనఁగ
బందీకృతాఖిలభావ కారాగార
వలమాన దీర్ఘికావలయ మనఁగ
పాఠీన కేతు భువన జయాంక సంశోభి
బంగారు శాసనపత్ర మనఁగ
జనలోచన శకుంతగణ పంజరాబద్ధ
కనకశలాకికాగుణ మనంగ

గీ॥ మనసిజాస్థానమునకుఁ దోరణ మనంగ
నారుతీవియపాదుచుట్టా పనంగ
బంధురకటీర విధుబింబ పరిధి యనఁగ
మెఱయు నొడ్డాణ మూనె నా మించుబోణి 1

సీ॥ అల ధాత సృష్టిలో హస్తబంధమ్మునఁ
గట్టిగా పీడించు కతన నేమొ!
చనుమిట్ట లడ్డమై కననీయకునికి ము
ఖేందుఁ గాంచఁగ లేక కుంది యేమొ!
పృథులనితంబంబుఁ బృథుపయోధరము లి
ద్దెసలందు నొత్తి బాధింప నేమొ!
యంతంతచనుగిం డ్లమాంతంబుఁ దలపైనఁ
బడునేమొ యని భయంపడుట నేమొ!

గీ॥ గురుకళత్రముతోఁ దాను గూడి యున్న
పాప మెట్టుఁ దీఱు నను ననుతాపముననొ!
మిగులఁ గృశియించియున్న దా మేలుఁత కౌను
సన్నగిల్లరె మదిఁ దిగు లున్నవారు 2

సీ॥ త్రిభువన విజయపరిశ్రమ శ్రమిత మ
న్మథవిశ్రమైకాంతమందిరములో!
కందర్ప దర్పక కఠినశిలాచూర్ణ
పూర్ణమ్ములైనట్టి పొనుపసంట్లో!
హరరోమాళి భాగీరథీయమునల
కలయిక యను ప్రయాగంపు దరులో!
హారమృణాలమ్ములందు జక్కవలో! హ్రా
స్నీరజాకర పద్మకోరకములో!

గీ॥ మరుని మైపూత నించు చాతురికయుగమొ!
యారుఁదీవియపండ్లో! సర్వావయవవి
నిర్మితిఁ మిగిలిన చెన్నునిగ్గు పోసి
చేసిన కుచమ్ములా విలాసినికిఁ దనరు 3

నలువ భరమ్ము లూడిపడినన్ బడవచ్చునటంచు చూచుక
చ్ఛలమునఁ జీలతాపడము సల్పె ననంగఁ దదగ్రముద్రలన్
బొలిచెను రాగరత్నములు పోసిన హారాంబరిణెల్ పొలంతిచ
న్నులు సకలాత్మపాతమునవో! యన సంభృతగౌరవమ్ములున్ 4

ఆననచంద్రమండలనిరంతరసన్నిహితంబుగాగ సం
ధ్యానిభృతప్రరాగమొకో! యాంతరరాగము పొంగువాఱునో
నా! నెగడొందు రంజిలిన నాతుకలేఁజిగురాకుమోవి తుం
దనది రాగసాగరమునందలి మేల్పవడం బిదే యనన్ 5

కం॥ భాసురతద్ద్విజమణిర
    తౌసింహారాభిముద్ర కాంబోలు! హారం
    బై సుదతీమణి మృదురద
    వాసఃకిసలయము మధురభావముఁ గొలుపున్ 6

కం॥ మదనుఁ డను మృదువిలాసుని
    యెద యనియెడి పడకటింటి కివి కిటికీలం
    చుఁ దలఁపవచ్చును రెప్పల
    కదలిక నలసమ్ములైన కామినికనులన్ 7

సీ॥ పాలమున్నీర్లు వేవేలొల్కి జగమెల్ల
        తెలుపార్చుచున్నట్లుఁ దేజరిల్లి
    శ్రుతులు పోనీక నిరోధించెనను కోప
        మునవో! యెట్లు నపాంగమున ధరించి
    కేతకీదళముల రీతిఁ బొడుఁగువాఱి
        రాగ మూనియును నిర్వాణమిచ్చి
    వికసిన క్రొందమ్మివిరుల కారడవిఁ బై
        సృష్టించుచున్నట్లు దృష్టిఁ బఱపి

గీ॥ కుందకుసుమవిలీనమై యుఁదగించు
    నుత్పలమ్ముల మాలిక నుల్లసమునఁ
    బరిహసించెడి యా శతపత్రనేత్ర
    నేత్రములఁ బోల వెవ్వారి నేత్రములును 8

గీ॥ దశనమాణిక్యముల తులాదండమనఁగ
నయనదుగ్ధాబ్ధిసేతుబంధన మనంగ
యౌవనమను మదను మదహస్తులకుఁ బ
రండక మనంగ నొప్పు నా రమణినాస 9

కన్నులకల్వదోయి పయిఁగ్రాలెడి తుమ్మెదబారులో! ముఖం
బన్నవిల్తుసౌధమున కందపుఁ దోరణులో! ప్రసూనసేనుం
డెన్నుకొనంగఁ దోఁడు నటియించు నటీమణులో! సదానురా
గోన్నతిసింధువేణికలో! యొప్పులకుప్పను నొప్పుకన్బొమల్ 10

సీ॥ శచి వోలె నందనేక్షణరుచి యుష వోలె
ననిరుద్ధదర్శనజనితసౌఖ్య
వృశ్చికరాశిరవిస్థితి వలె నతి
క్రాంతకన్యాతుల కౌతుకనిధి
ఘనసమయోజ్జ్వలాకాశలక్ష్మిని బోలి
యుల్లసద్ధారపయోధరాంత
ధృతరాష్ట్రతనయుని ధృతి వోలె కర్ణవి
శ్రాంతలోచన కామజయపతాక

గీ॥ వింధ్యపర్వతాటవి వలె తుంగశ్యామ
లకుచ తుంటవింటిసొగసుకాని
యింద్రజాలవిద్య కిరవౌ మహౌషధీ
మూలికయొ! యనంగ ముగుద యొప్పు 11

సితహారంబు శన్నైశ్చరాంఘ్రి [illegible]చ్ఛన్నవ్య భాస్వత్పరి
ష్కృతిసౌమ్యత్వములోపహితాపరము భాసించెఁ గురుశ్రోణినా
నతనాభిన్ గమలాక్షినిన్ గ్రహపుంజముగా సంగసమ్మోహ
దీప్తినిగా నా మకరాంకునూహాప్రశక్తిఁ గాఁదలంపన్ దగున్ 12

గీ॥ యౌవనరసాయనపు సిరి యనఁగ వెల్లి
విరియు శృంగారసంకల్పవృష్టి యనఁగ
భూరిలావణ్యసంకేతభూమి యనఁగ
బఱఁగు నా భామ సర్వసౌభాగ్యసీమ 13

సీ॥ జయఘోషణము లొందు జనపతిమూర్తి భా
తిగఁ దులాకోటిప్రతిష్ఠఁ గలది
వామనలీల వోల్ ప్రకటితబలిభంగ
మనసిజాకర్షణమంత్రసిద్ధి
శూలితాండవలీల పోలె లసన్నేత్ర
కర్ణ కందర్పుని కదనభూమి
వానరానీకిని భంగి సుగ్రీవాంగ
దాలంకృత రుచివిహారధాత్రి

గీ॥ త్రిజగతీరంగ సంసారదీప్తభిత్తి
చిత్రితంబైన జగదేకచిత్రరేఖ
యా భృతసుగంధ త్రిభువనలోభనీయ
మధురపదమేష్టికృతి వేయుమాట లేల ? 14

గీ॥ అట్టి కన్నియ నరసి రాజాత్మజుండు
ప్రీతి విలసిల్లు కనుల నవ్వొలఁది చెలువుఁ
గ్రోలుచున్నటులుండె యూరువని నిదుర
మిగులఁ దడవ్వూనినది వీడ మేలుకొనియె 15

అతఁడు ప్రబుద్ధుఁడయ్యు దురితాత్మవిబోధితుఁడైనటుల్ విపా
వృతసరసి మ్మనింగి నటు లెంతో కలంగిన తన్నుఁ దాన యే
వితముగ దిద్దుకోఁ దగఁడ వింటఁ దదంగన నిల్చినట్లుగా
మతివడి చాఁచు బాహువులు మాటికిఁ దత్పరిరంభణార్థియై 16

'ఎక్కడి కేగ కేగకు సఖి! యిటురమ్మిటురమ్ము కౌఁగిటన్
జిక్కు' మటంచుఁ బల్కు నవనీధవసూనుఁడు లోఁదలంచు న
ల్లిక్కులలో విదిక్కులఁ దదీయము రూపు లిఖించుకొన్నటుల్
దృక్కులనుంచుకొన్నటుహృదిన్ జెలియన్నెలకొల్పుకొన్నటుల్

పరినిఁ జేరనీక యతఁ డేకతఁ దల్పుల మూసి పాన్పుటా
గారమునందు శయ్యపయిఁ గందిన డెందముతోఁ బరుండి యే
తీరగు భోగము ల్గొనఁ డతృప్తి నెటో పవలేగ బుచ్చె న
ట్లే రెయిఁగూడఁ గ్రమ్మఱఁ జెలిన్ గలలో దరిసించునాసతో 18

గీ॥ అంత మకరందుఁ డను తదీయాప్తహితుఁడు
తద్గృహము నెట్లొ సొచ్చి కందర్పశరస
మర్పితాత్మీయదర్పుఁ గందర్పకేతుఁ
బలికె నెయ్యంబు తియ్యంబు దొలుక నిటుల 19

సకుఁడ! యసాంప్రతం బగు నసాధుజనోచితరీతి నిట్లు నీ వొకఁడవె యుండి చింతిలుట యొప్పునె? నీ యిది విన్న సజ్జన ప్రకృతి వితర్కడోలికలఁ బైకొని యూఁగదటయ్య! నిన్ను దు ర్జను లపకీర్తిపాలుగఁ బ్రచారము సేయరటయ్య! పొక్కినన్ 20

సీ॥ వృషభంబు వలె సురభిప్రాప్తివికలుండు
 నళికు భద్రశ్రీని పరశు వట్లు
గోత్రంబు మార్చి పెక్కు విధురత్వము నొందు
 వామాధ్వమును మెచ్చుఁ గామి వోలె
వ్యాధి జీర్ణించిన వాఁడు బలె గళేబ
 రవచనమాంద్యంబు సవదరించు
నిజవశాపరముతో నెమ్మోముతోఁ గ్రిందు
 వడినదానంబొ నిభంబు పోల్కిఁ

గీ॥ గటపల విభావరీరక్తిఁ గలిగి యుండు
వంచకము వోలెఁ బీనుఁగు భాతి బంధు
తాపదర్శనుఁడు ఖలుఁడు తత్స్వభావ
మే వ్యసనగతి యట పోరు మిమ్మ్రబోంట్లు 21

సీ॥ తెలిగంటి యొకిమీని తురగంబు వోలె ను
 చ్చైశ్శ్రివంబు న దేశజ ప్రశంసి
యక్షుల కిడు బలి య ట్లాత్మఘోషర
 వంబును మండలభ్రమరకంబు
బహుమత్సరం బెండపదనునఁబగలు వి
 ధగ సుమనోతిసంతాపకారి
యాఁపాతమధురంబు నయ్యును దాటిపం
 డ్లరసంబు వలెఁ దిక్తవిరసము తుది

గీ॥ నంధకారంబు మాడ్కి నొసలు బెంగ
నై పఱఁగు విశ్వకర్మాపకారమహిమ
రుద్రు తెఱఁగునఁ గోఁచు విరూపదృష్టి
కడఁగి యెంతెంతకును గాని! ఖలుని మనము 22

సీ॥ విషతరుప్రసవంబు విధమునఁ గాంతెంతొ
యనుభవింతురో మోసి నంత పెంచు
దళితగోత్రంబు గ్రుద్దలి పోలికఁ జేను
నెలయు ప్రాణులను హింసించు నుండు
నవధూతమయ్యును నఱుఁగు సుమ్మృతులఁ గాఁ
దల్పైఁ గషాయత నందగించు
సర్షపస్నేహంబు చాయఁ జే గాంచించి
తలదాల్చినను గటుత్వంబు విడదు

గీ॥ శౌరిసంకాశముగ నది చక్రధారి
భిన్నమైనను స్నేహంబు విడక కూర్చు
హృదయమును మీఁగడ పెరుంగు నెటు మథించుఁ
గవ్వ మటులఁ గలంచును ఖలుని మనము 23

సీ॥ ఇట్టి యసాధుల హృదయమ్ములో మొద
లిసుమంతయయ్యును నెసక మూసఁగి
వెసఁ గరాలంబాను దాసఁగు నీబోంట్లు స
చ్చరితుల హృదయంబు జొర దటట్లో
జొరఁబడఁ దోఁడఁ బాదరసంబు వలె వెలి
కుఱుకును నిల్వదు నరవరేణ్య!
దుర్వ్యసనంబన దొడ్డచెట్టది విత్తు
లేకయే మొలకెత్తి పీకఁ బెరిఁగి

ఆ॥ కాండహీనమయ్యు ఘనతర శాఖోప
శాఖలాను దాని జననమందె
పెఱుకవలయుఁ గాని తరువాత నలఁతులఁ
జావ దెంత నఱుకఁ జాలియున్న 24

గుణులు వినోదవింద్వవశగుల్ మృగశుల్యులు రాజ! యట్టివా
రొనరొనరించి దుర్దినపుకూర్కి హరింత్రు భవాదృశుల్ సుఖం
జనములు శారదస్తుదివసమ్ములు పూదిరి మిత్రచేతనా
వన మనుకూలమై వెలయ వర్ధిల జేయరె! కార్యసంపదల్ 25

సీ॥ మైత్రిమాధుర్యంబు మనసెన్నఁగలమె య
చేతనమ్ములఁగూడఁ బాతుకొనియెః
దీపి చల్లనయు సంతాపశాంతియు శుచి
త్వమ్ము పయస్సను పేరు తనవలె నది
కలదని నీటితోఁ జెలిమిఁ బాటించిన
పాలకున్నె నీరు క్వాథమందుః
దా మున్నె క్షీణించుఁ దనసంగతిఁ వర్ధి
లినదను నభిమానమున నె కాదె

గీ॥ మరల నా పాడిపై నల్గె మనుచుఁ బాలఁ
బోవనీయక నీ నెగపొంగు నుడిపి
కాన నీ కుందు మాన్పక నేను సీకు
మిత్ర మనఁ జెల్లునయ్య! భూమిపమిత్ర! 26

పారపడ నుత్పథంబయిన బుద్ధి మరల్చి గుణా[illegible] [illegible]
సరణిఁ బ్రవర్తిలంగల రసాధులు వ[illegible] [illegible] నా!
పురుషసుధానిధీ! మిలుచ పోలిక నీవు నిటుల్ మనోవ్యథా
భరమున కగ్గమాట తగవా? నడువంగఁ! సత్పథమ్ముననే 27

గీ॥ నీతిమకరంద మొలుక నీ రీతిగఁ బ్రియ
సఖుఁడు మకరందుఁ డన విని స్మరశరప్ర
హారపరవశుఁడు పరిమితాక్షరముగ
నొడివె నిటుఁ బుడమిరెయొడయని బెడఁగుకొడుకు 28

కం॥ దితి వలె మాదృశులకు మతి
శతమన్యుసమాకులంబు చా లుపదేశిం
చుతతి యిది కాదు వెడలెడు
గతి నుడికెడువిధి మదసున్ప గాత్రముఁ బరఁగన్ 29

కరణమ్ముల్ తపియించునట్లును వివేకం బూడినట్లున్ స్మృతి
స్ఫురణం బాఱిన యట్లు నా కిపుడు తోచుం జెప్పలే నింతక
న్న రజఃక్రీడల బాల్య మాదిగ వెతల్ సౌఖ్యంబు నాతోడ నా
కరణిం గంటివో నాబడి న్నడుమనుంగా! పోదమెం దేనియున్ 30

కం॥ అని పలికి యపరిజనుఁడై
యనుగుంజెలికానితోడ నా రాకొమరుం
డు నగరమును విడచి యనే
కవల్యాశతమ్మాత్రమార్గగతిఁ[illegible] 31

క॥ అటులఁ జని వారు చేరిరి
కటకచరకరీంద్రకరనికరభగ్నమను
ద్విటపిరసనుగంధానిల
ఘటితశిలాశైత్య వింధ్యకాననభూమిన్ 32

క॥ ద్రుహిణాండఖండగతనిజ
సహస్రశిఖరములఁ గుంభసంభవమోదా
వహముగ వింజం బణఁచుట
మహీజనుల మనుచుటయ్యె వ్యగ్రకయుండన్ 33

క॥ జీవంజీవకపక్షులు
వావిరిఁ గవగూడి వివిధఫలరసమానం
గా వలచుఁ గమ్మగా న
త్త్రావిన్ సెలయేళ్ల కడల తావులు మలపై 34

గీ॥ కందరమ్ముల సుఖసుప్తిఁ గాంచి లేచి
వనిచి విద్యాధరుల మిథునములు గాన
మాలపింపఁగ నెత్తమ్ములందు సాగయు
చమరు లట శబరులకుఁ జిక్కి చచ్చు నకట ! 35

క॥ మిగుల: బయినుండి పడుటన్
బగిలిన తత్కుధరతాళఫలముల రసమున్
దెగఁ బులుముకొనిన చేతుల
నిగిలించుచు నాకి చప్పరించునుఁ గ్రోఁతుల్ 36

సీ॥ మల్లికార్జునయుక్తిని శ్రీగిరిం బోలు
వనమాలతో రమానాథునిం బోలు
సప్తపత్రస్యందనాప్తి సూర్యునిం బోలు
ధాత్రీధృతిఁ శిశుత్వమునుఁ బోలుఁ
బత్రవనమ్ముల బంధురారుణకాంతి
యవఘళింపంగ రేవనునుఁ బోలుఁ
బటుశిఖండివిముక్తిఁ బఱఁగిన యగ్రచం
ద్రములు హైఁగూర శాంతనవుఁ బోలుఁ

గీ॥ బనస కేసరి ఋక్ష గవయ శరభ కు
ముద నిషేవితపాదముల్ బోలుచు వింధ్య
భూభృదగ్రణి సుగ్రీవుఁ బోలు శంబ
రకులమునుఁ జేర్చి పోలు హిరణ్యకశిపు 37

సీ॥ దంతాంతరాలగతమ్ములౌ శాఖామృ
గమ్ములు కల కుంభకర్ణసముఁడు
శతకోటిదానముల్ జరుగఁ గర్ణసముండు
బహులతాభృతిఁ గృష్ణపక్షసముఁడు
లలిఁ బ్రియంగుశ్యామలాలిత్యమున నర
వాహానదత్తనృపాలసముఁడు
సన్నిహితగుహుండు సశివుండు నాగని
శ్వాసధూతవిభూతి భర్గసముఁడు

గీ॥ మరియు నాగట్లరతనమ్ము మల్లనాగ
ఘటితకాంతారసామాది కామసూత్ర
సమ్ముఁడు రవి తేరు పైఁ ద్రోవ సాగఁగోరు
[illegible] మెఱయుచున్నాఁడు 38

సీ॥ సానుగ్రహప్రచారానూనమహిమనుఁ
ప్రచురింపఁగా మంచివాఁడు కాదొ !
పెరిగిన గుల్మము పరఁగి ధాతువికార
కలితుఁడై రోగసంకలితుఁ డేమొ !
దర్శితాభయుఁడయ్యుఁ దా మృత్యుఫలదుండు
ప్రమితిశూన్యుండయ్యుఁ బ్రష్ఠయుతుఁడు
పిహితాంబరుండయ్యు విలసదంశుకుఁడు భీ
ముఁడునయ్యుఁ గీచకముఖ్యుఁ డతఁడు
గీ॥ నతఁడు నకులీనుఁడయ్యు వంశాభిరాముఁ
డాతఁడు సనాదుఁడయ్యు నపేతనాదుఁ
డతివిచిత్రచరిత్రుఁ డయ్యద్రినేత
వితతఫలజాత జంతుసంతతుల యాత 39

సీ॥ భద్రశకునినాగవద్దేవఘూకముక్తు
లనువొంద సకరణ మనఁగ నొప్పు
మీననక్రకుళీరమిథునసంగతి రాసు
లకుఁ దావరంబైన లాగుఁ దనరుఁ
బుష్కరాక్షోత్పత్తిఁ బొంపొంది హరివంశ
భరితమా ! యన సిరిఁ బరిఢవిల్లుఁ
బిహితదిగంబరవిపులదర్శనము మీ
మాంసకన్యాయంబు మాడ్కిఁ దోఁచుఁ
గీ॥ బుష్పితాగ్రలు శిఖరిణుల్ పొగిఁ బ్రహర్షి
ణులును సుకుమారలలితలునుఁ గుసుమవి
చిత్రలు నగు లతలు వంశపత్ర పతిత
అలర భుజగవృత్తలసితమ్మై వెలయుఁ గొండ 40

కం॥ పరభసహాకిసాహస్రసన
ఖరదళితమదేభకుంభగళితసముద్య
ద్భరముక్తాఫలశబలశి
ఖర మది తగఁ గొనలఁ దారకల నింపినదో! 41

కాంతారోషరసానుగమ్ము మదనాక్రాంతమ్ము నా కాముక
స్వాంతంబోజఁ బవిక్షతిక్షతబిలస్రస్తమ్ములా పేవుల
క్లైంతే జంపగు వృద్ధసర్పములఁ బాటించు నన్నగేంద్రంబు కూ
టాంతస్థేనహిమాంశుదృగ్గురునిరీక్షాలోలమో! నా దగున్ 42

గీ॥ పంకిలాలక్తరసరక్తపాదసరణి
ప్రకటితవిహారలకు శచీవరు విలాసి
నులకు నప్సరసల కల మలనుఁ గలవు
మంజుసంకేత కేతకీమంటపములు 43

ఆ వింధ్యమ్మున నీట బెగ్గురులు రాయంచల్ మదాంచత్కలా
రావం బార్వఁగఁ దాఁక నుత్కటములుద్భ్రాంతమ్ములై తమ్మిపూ
లా వైసారిణకంజకచ్ఛహతిచే నల్లాడఁ దన్మాధ్వీ
స్రావామోదముతోఁ దొరంగుఁ దటినీరత్నమ్ము రేవాఖ్యమై 44

దరులన్ బట్టి చరించు నేనుఁగుల మందన్ జెక్కులందుండి ని
ర్భరమై కాఱు మదాంబుపూరమునఁ బల్వర్ణమ్ములై జిడ్డుగొ
న్నరసమ్ముల్ నది నించు సంజతఱిఁ దానంబాడు పౌళిందరా
త్తరుణీపంక్తికి లోఁతుబొడ్డుసుడిగుండాలందు నిండారగా 45

తత్తటినిన్ దఁగావటగతల్ జలదేవత లుండ్రుమ తోఁగువా
రెఱుఁగ నబ్జషండముల నేర్పఱుపంబడుమంటపమ్ములన్
ఘూర్తని భీతిఁ గొల్పు ననుకూలజకంజనికుంజసీమలన్
మొత్తము లాఁచు మత్తిలుచు మూర్ఖులపోలికఁ గానకోళ్ళటన్ 46

సీ॥ కెలఁకుల మొగలిమ్రాఁకుల పూరజము నిండి
యాతపసేవాసమాగతాంబు
మానుషీమృదితకోమలమ్మైన య య్యేటి
కెలని సైకతమందు మెలిచి గుబురు
గొనిన ప్రబ్బలివనిఁ గూడి దాత్యూహాస
మూహ ముత్కట కేళిమోహజనిత
కుహూకుహూరావమ్మై కొసరుట విభుధుల
మిథునముల్ గని వేడ్క మెచ్చుకొనుచుఁ

గీ॥ దాము నటులె క్రీడింతురు దత్సుగంధ
సాక్షి యుపవనపవనమ్ము సాఁగఁగొలుపఁ
దరళతరములు తఱగలు తళుకులొలుకఁ
గదలు నర్మద య వ్వింధ్యకటకసీమ 47

సీ॥ ముఖభంగములనుఁ జూపునుఁ గోపమున వోలె
సమద వోలిక గతిస్ఖలన మొందు
భూభృత్తు నంటెఁ గాముకి వలెఁ బ్రాతస్స
మయలక్ష్మి వలె వర్ధమానవేల
భారతసమరభూభాగంబు రేవ నృ
త్యత్కబంధమ్ముల నడరుచుండు
శతపత్రనికురంబసంఛన్నవిషధర
మ్మై వర్షఋతువున కనుగలంబుఁ

గీ॥ ప్రియతముని నల వింధ్యగిరిప్రకాండు
కడలుచేతులఁ జెగజాచి కౌఁగిలించు
మేఖలాత్మజ జకర్కరమిస్న నర్మ
దాతరంగిణి సోముని బాలికబిష్ణ 48

గీ॥ తమ్మికీవియపొదల వేతసములందు
గొంగురనక మొదలకున్న కొంగజతల
మత్స్యబుద్ధుల గనిపెట్టి మసలుచుండుఁ
బెద్దబేడిస లన్నదీవిచులందు 49

కలసెడివేళ వాటమని కాటుకపిట్టలఁ బట్టఁగోరి లు
బ్ధులు తగినట్లుఁ ద్రవ్వ నడిబొడ్డునఁ బల్లముఁ బ్రక్క మిట్టునై
పొలుచును దత్తటంబు ఘనపుచ్ఛభయంకరమీనదర్శనో
చ్ఛలదురువేగరాజిలప్రచారచలజ్జలఘట్టనమ్ములన్ 50

క॥ ఆ కమనీయధునీతటి
రాకొమరుడు హితుఁడు శ్రమమలన్ విశ్రాంతిన్
గైకొని సుఖోపవిష్టతఁ
బ్రాకటగిరివైభవంబుఁ బరికించు నెడన్ 51

గీ॥ అనియె మకరందుఁ డో! మిత్రమా! మృగేంద్ర
హాన్యమానగజారావ మనెడు కేకఁ
బాళిబాహులఁ జైకెత్తి తగ నగస్త్యు
బిల్చుచున్నట్టులున్నదీ వింధ్యనగము 52

సీ॥ ఒడలఁ బూర్వార్ధము నొగి నిగుడించి ప
    శ్చార్ధము వంచి రొయ్యనఁ గుదించి
తలగకె టుత్తానితమ్మగు వెన్నునఁ
    గల వాలమునఁ గొన నలఁతి వంచి
జూలు బిట్టు విదుర్చుచుఁ గొనదేరిన
    కోఱల వితతాస్యగుహను దెఱచి
మృగపతి గజపతిమీద లంఘించెడి
    నుగ్రాకృతిఁ బూని యుత్సహించి

గీ॥ యెటులఁ జిత్రింపరానటు లెల్లయొడలి
మడుపు చెవినిక్క కదలమి బెడిదపుమొక
మెసఁగఁ గుంభస్థమై తోఁకనెత్తి ఫీటకృ
తిన్ సలుపుచున్న దదె కాంచితే! వయస్య! 53

కం॥ మఱి యదె యకాండచండిమ
భర్భభ్రాస్పుర కేసరంబు పారీంద్రము కుం
జరటత్కుంజర కుంభము
నఱవఱలుఁగఁ జెక్కుచున్నయది కనుగొంటే! 54

కం॥ అని యిటులుగ నవరసముల
కును ననువగు దృశ్యములనుఁ గొని చూపెడు న
య్యనుగుంజెలితో న వ్వనిఁ
జనఁదొడఁగె నృపుండు గమనచాతిమఁ గనుచున్ 55

సీ॥ కురుదేశకుల్యతో సరిసాటిగ ఘనసార
సారవాహినిగా నెసంగునదియు
నిమ్నదేశప్రసన్నిమ్నగఁ బోలె నవ్య
గోత్రధమ్ములను గల్గి కొనలుసదియు
నుత్తరగోగ్రహణోర్వీతరమ్ముగ
హరిబృహన్నలంబైనయదియు
నాయ్యార్ల మధుగోష్ఠి యోజ నానావిట
పీతాసవమ్మునఁ బేర్చునదియు

గీ॥ నైన యవ్వని నలకూబరాత్మ పోలె
విధృతరంభ విరాటుని పెంపు కరణి
ముదితకీచకశత బోలి మదకలగతిఁ
దనరు ఘంటారవావేదితస్వమూర్తి 56

సీ॥ మదనశలాకాప్తి మనుఁ గాముకుని భాతి
దినమణి బలె చాయతన్పుగలది
యాత్రోద్యతప్రభు వట్లు మహోపత్ర
లలితంబు హరి వలె లక్ష్మి కిరవు
గాణిక్యవిధమునఁ గ్రమపల్లవశోభి
యామ్నాయసమము శాఖాంచితంబు
రారాజుజూదంపురచ్చ పుటడు కాగ
శకునిసల్లాపాతిశయముఁ గలది

గీ॥ యైన నేరెడుచెట్టొక్కటా సదీశ
భజనసమవిస్తరితబహుఫలవరేణ్య
మైన కాంతారమున నొప్పనా నృపాలుఁ
డటుల నేగుచు నిల్చెన వ్విటపినీడ 57

గీ॥ ఆతపక్లాంతమైన య య్యాకసవిమన్న
కన్ను వలె జ్యోత్తిలి వెలింగె మిన్నుమాని
కంపుబిల్లిక చరమశిఖరిశిఖరము
నం దడఁగుచుండె నంత సంధ్యాంత మగుడు 58

కం॥ ఫలమూలమ్ముల నెట్లో
వలదన్న నోడంబరచి నృపాలునిఁ దినిపిం
చి లలితమగు చిగురాకుల
తలిమమునఁ బరుండఁజేసి తానును దోడ్తో 59

కం॥ ఇనభుక్తశేషములఁ బం
డ్లనుఁ గొని మకరందుఁ డతని డగ్గరగాఁ బం
డెనుఁ దత్కుటజము క్రింద జ
నెను యామము తన్నిశీధినీసమయమునన్ 60



శ్రీముదిగొండవంశపుకరీరము సత్కవిమల్లికార్జున
స్వామికిఁ నాగమాంబకుఁ బొసంగిన సంతు మనస్వికోకిల
రామను వీరభద్రుఁ డిల వ్రాసిన వాసవదత్త యన్న మా
ధ్వీమధురస్రవంతి మలి వెల్చె రసోద్ధతముగ్ దరంగముగ్ 61

# వా స వ ద త్త

## తృతీయ తరంగము

ఊహాతూలికచే మనఃఫలకమం దొప్పారంగ జిత్రించి తా
నూహించెం బ్రియురాలి లోఁ గనుచు న య్యుగ్వేషణుం డింద్రియ
వ్యూహాచంచలతా స్థితి నిద్రిలెనో లేదో! యంతలో వాని ని
ద్రాహాని న్గలిగించెఁ బైఁ జిలుకగోరంకల్ వివాదమ్ముగన్ 1

శారికయు న్శుకమ్ము నవి జంటపులుంగులు వాదులాడుటన్
వారు తదర్థవేత్తలు వినంగఁ దొడంగిరి వేడ్క నొందుచున్
జీరుచు న క్కుజంపుఁగొమజేబునఁ జేరిన య య్యుగమ్ములో
శారిక య త్తఱిన్ గసరసాఁగి శుకమ్మునుఁ బల్కె నిట్లుగా 2

"కొండొక శారికన్ దవిలి శుల్కుచు నో శఠ! నన్నెఱంగు ధూ
ర్తుండవు కాసిచోఁ దడయుదో! యిలు జేరగ నింతరాత్రియా
చుండ" నన్ శుక మ్మనియె "నో శుభశీల! కలంగనేల! నే
నొందు విచిత్రగాధమెయి నుండుట రాకట నాలసించితిన్" 3

కం॥ ప్రియ! యది భృహత్కథయు నెం
తో యపూర్వము నీకు వినుతునో! నా నది యే
మియనక శ్రవణకుతూహల
యయిన శుకము చెప్పఁబూనె నా కథ నిటులన్

గీ॥ చెలియ! "కుసుమపురం" బనఁ గల దొక్క పుర
మది మహావిభవోజ్జ్వల మందు మేడ
గులు సుధాధవళమ్ములు కుస్తరించుఁ
గోపు మందరకుత్కీలకూటములకు 5

గీ॥ పోలుచును బృహత్కథాలంబనములకు సరిగ
సాలభంజిక లొప్పు వృత్తాలి వోలెఁ
దగును మాణవకక్రీడితములఁ గలిగి
య ప్పురీతల్లజమ్మున నుప్పరిగలు 6

గీ॥ ఘటల కైన మత్తవారణకలన సుతల
సన్నివేశము బలిరాజసౌధసమము
చిత్రగవాక్షము సుగ్రీవుసేన నొఱయు
నొఱపులాడి! యుప్పరిగ ల ప్పురమునందు 7

గీ॥ తగు నచటి పంచజనుఁ డజాతమదుఁ డయ్యు
సుప్రతీకత్వమునుఁ గాంచి సొగసులాఁడి!
కల దచటివారిలో నచక్రిత సుదర్శ
నతయుఁ ద్విజోద్భవము సమున్నతము శౌరి! 8

గీ॥ చంద్రధారణమున శివు సత్ప్రథగమ
నమున గాలిఁ దపస్యోదయమున మాఘు
చరమదినమును వృషవర్తితసుచియుఁ దు
వేసవింబవ లుద్ధించు వీడుజనము 9

సీ॥ నానాసవాసక్తులైన నపతితులు
నగ్రగంధులైన వంశాంకురములు
పక్షపాతము లేని పటుహంసము లమర్త్య
ఛేదులునౌఁగాక వీరతరులు
నవిదితస్నేహక్షయంబైననుఁ గులప్ర
దీపముల్ తిథ్యతిథిప్రవణాలు
వారలు కావ్యజీవజ్ఞులునయ్యు న
గ్రహలు లసంఖ్యులునయ్యుఁ గలరుసంఖ్య

గీ॥ నచటిప్రజలందు గోపాలుఁడయ్యు రాముఁ
డై, భరతుఁడయ్యు శత్రుఘ్నుఁడై, ప్రియంవ
దుండునుం బుష్పకేతుఁడై, యుండుఁ బ్రతిజ
నుండు ధనదుండునుఁ బ్రచేతసుండు నగుచు 10

సీ॥ ఖండాభ్రములనుఁ బైఁ గల్గి శరదలకుఁ
బరపుష్టిచేఁ బికప్రకరములకుఁ
బరిచితేంద్రాణులై సురనారులకుఁ బల్ల
వానీతరుచులఁ గరేణువులకుఁ
గలితరక్తాకృష్టి జలగలకు సుమేషు
సమ్మదమ్మున నాడుతుమ్మెదలకు
సుప్రవాళములఁ దాల్చుచు నేలలకు సుర
తోరుకాంక్షల యుజ్వకోరికలకుఁ

గీ॥ గనఁబడి బిలాసిసంతాపకారిణులుగ
గరుడిసంతతికి భుజంగవరులు చుట్టు
కొన మహోనటపటుబాహువనమునకును
సవతువచ్చెద రచటివేశ్యలు సుమాంగి! 11

కం॥ అమరానమరశిరస్సర
సముదయలాలితపదాంబుజాత వసించున్
హిమగిరితనయ మహిషసను
జమహీధరవజ్రధార చండాఖ్య నటన్ 12

గీ॥ ప్రణయకలహప్రణతుఁడైన భర్గు జడల
దాఁకి మిన్నేటి ధార కాల్గొడయ నొప్పి
న య్యపర్ణ నిశుంభశుంభాతిబలవ
నీదవదహనకీల వర్ణింపఁ దరమె 13

ఆ నగరోపకంఠమున నారభటిన్ బ్రవహించుఁ బూజ్య గం
గానది దేవదానవుల కైశ్యమునుండి మునుంగ రాలు పూ
లీగ్ర పరాగముల్ పరిమళింప రహించు దివిన్ జనంగ భూ
స్థ [illegible] మునుండి యా సగరసంతతి యెక్కిన త్రాటినిచ్చెనో! 14

గీ॥ జ[illegible] హెడఁగ స ప్తర్షిజటల వలపుఁ
గ[illegible] పుణ్యప్రవాహిని కమలజుని క
[illegible]లువునుండి ధర్మ మీా మాండ్కి ధార
గా ద్రవించిన దనఁ జేరుఁగనఁ యేఱు 15

సితకరిగండఘర్షణముచే దరిపై హరిచందనమ్ము లూఁ
గి తొరఁగు తేనెకల్కిఁ గడుఁ గేరు సుగంధముతో సలీలదై
వతరమణీనితంబహతిఁ బంబి తరంగము లూఁగియాడ నిం
పితముగుతోయమున్ గలిగి పెల్లుగ జాహ్నవి పాఱునయ్యెడన్ 16

సీ॥ మహి వోలె సార్వజౌమకర బు త్రాఁకఁగా
నుపభోగమునకు బిట్టోర్చునదియు
ఛందంపుకూర్పుతో సరిఁమాగి నెఱి సాగి
మాలినిన్ లోఁగొని మలయునదియు
నిద్ధకోకనదప్రబుద్ధాంబుజాక్షియై
శారదదినలక్ష్మిఁ గేరునదియు
రాజహంసవిభాకరతనయోపేతయై
గాములఁ గనినట్లుఁ గ్రాలునదియు

గీ॥ నైన నది పెనుకొలఁకటు లబ్ధవేలఁ
దావి బసిబట్టి యలులు నైఁ దార ననుమి
తమ్ములై జలమూలలగ్నమ్ములైన
పుండరీకకుముదమ్ములఁ బూని తనరు 17

కం॥ ఏచిన యంధతమసమును
రాచియుఁ దమసాన్వితముగఁ బ్రబలు నరుదుగా
వీచీకలిలయునయ్యు న
వీచీదుర్గమమునైన విష్ణుపది చెలీ! 18

కం॥ ఏణాంకజటాభరణుఁడు
బూన వికటజూటకుహరమున ము న్నలవా
టైన తెగుడుఁదిగుడు నిపుడు
నా నది వర్తించు సకుటిలావర్తంబై 19

సీ॥ సింధురకుంభవిచ్ఛేదనోత్సుకములౌ
కేసరు లటు ఫుల్లకేసరములు
పెనుబంట్ల పఱులతోఁడ నెనవచ్చి ప్రకాసి
లెడివగు నారికేళీధరములు
నతిదూరగప్రశ్రియముల నక్షమ్ముల్ లన్
గల యసంస్కృత యువకసదృశమ్ములు
మునివజ్జపాసక్తములు సదారామాశ్రి
తములు భరతచరిత్రతులితములు

గీ॥ తరులయందునఁ బడియున్న సురమహీజ
సూనము లనంగఁ జిక్కిన చుక్కలనఁగఁ
గొమ్మచివరల విరులొప్పఁ గులకరించుఁ
దుటుములై యవ్వటారంపుతోఁటలు చెలి! 20

గీ॥ మునియుతములయ్యు మదనసంభూతిఁ గలిగి
యలరు నుత్తంభితాంబుదంబులు నలంకృ
తులునుఁ బలెఁ గృతమాలాంతములు నరిష్ట
యుతములయ్యుఁ జిరంజీవు లోయి! తరులు 21

చందురులేడికాలిబడిఁ జాఱు సుధన్ దడుపొందకున్నచో
సందె నకాలమున్ గొఱపంజాలిన క్రొన్నవకంపుఁబూజగు
ళ్ళందము నంత జిందగలవౌనొకొ! య య్యెలదోఁటప్రమాఁకులో
సుందరి! వాసిదీటు నెట చూడ మహీరుహవాటి నెన్నఁదున్ 22

గీ॥ నూరు తేరి హాయమ్ము లనూరు చేతి
కక్కసపుఁ దెబ్బలకుఁ జొక్కి కముచకున్న
నల కుటాల చిటారుకొమ్మలఁ జివుళ్లు
హెచ్చుఁదగ్గులుగా నుండు టేల ? కలికి ! 23

పాతాళం బెనగా భుజంగయుతముం బల్యాష్ట మాప్రోలు సా
ఖ్యాతంకం బట లేదు భోగులకుఁ దాన్నైనన్ బవిత్రత్వ మే
పై తోఁచున్ ససురాలయంబయిన నం దవ్వీడు నానావిధ
స్ఫీతిన్ దేవకులప్రకాశ మదితిశ్రీగర్భసంకాశమై 24

సీ॥ పార్థుండు వోలె సుభద్రాన్వితుండు స
భీమసేనుండైన బిరుదు మగఁడు
సబలుఁడై కృష్ణుండు సవతుగ సత్యభా
మానురక్తుండైన మానితుండు
పండినవరిమడి పాటిగా బహుధాన్య
కార్యసంపాదనకర్మఠుండు
పరశూరలక్ష్మీచికురభారసుమసరా
మోదవాసితకరాంభోజయుగుఁడు

ఆ॥ సురతరభసఖిన్నసుప్తసీమంతినీ
మంజుకర్ణరత్నమండనాంకి
తోరుబాహుదండధారి 'శృంగారశే
ఖరన్నృపాలుఁ' డల్ల కటకభర్త 25

సీ॥ అని వింట నతఁడు జీవాకృష్టిఁ బచరింపఁ
దోడఁ బ్రాణములు శత్రులకుఁ దొలఁగు
మార్గణలఘో ప్తిమై నైరులు చనంగ
నాతఁడు సద్యశం బధిగమించు
నాతఁడు క్షమవీడినంతనే యమల త
లల్ పంటవలఁతి నలంకరించుఁ
బగపౌజు పంచతఁ బ్రాపింప నాతఁడే
సంఖ్యాంతరము లేక శాంతి నలరు

గీ॥ ధనదుఁడుఁ బ్రచేతసుండును ధర్మరాజు
బలవిభేది సదాగతి పావకుండు
నిర్మృతియు శంకరుండు నా నేత యిటుల
నష్టమూర్తిగ నయ్యు ననష్టమూర్తి 26

సీ॥ చెలఁగుఁ గైతలయందె శృంఖలాబంధంబు
కోశసంకోచంబు కొలనులందె
యమరు శృంగారహాని ముదియేనికలందె
జాతివిహీనత సగులయందె
కడలఁ దెల్పుటయందె కలదు దక్షిణవామ
కరణంబు శరభిద పెరుఁగునందె
వృషమును విడుచుట పితృకార్యములయందె
తగు ద్విజక్షతి గ్రామ్యధర్మమందె

గీ॥ నెగడు మూర్ఛాధిగమము సంగీతమందె
జరుగుఁ గ్విప్ప్రత్యయములందె సర్వలోప
మంతెకాని ప్రజాసంఘమందు లేదు
రాజనీతిజ్ఞుఁ డా ఝేని రాజ్యమందు 27

సీ॥ కలదు యోధులయందె కరవాలనాశంబు
నిస్త్రింశతయు ఖడ్గనిచయమందె
బాణమ్ములందె చెప్పడు లక్షదానచ్యు
తి యసంగతయుఁ గామదేవునందె
వెలయు రాత్రములందె మలినాంబరత్వంబు
భంగురత్వము రాగభంగులందె
యౌవనావిర్భావమందె మారాగమం
బధరరాగము నెలయన్నులందె

గీ॥ తగును జనులకు లేదు విదగ్ధులందుఁ
గనము చలరాగమును గీతముననె కాని
నీచసేవకులందె కాని పరిధాన
వారమున ఖర్మలోపంబు పఱఁగ దెచట 28

కం॥ రమణుల కుండదు గాంధా
రము తెగ దెం పుండుఁ గొన్నిరాగమ్ములకే
యిముడదు దుర్వర్ణపుయో
గము చెలులన్ గర్ణికాదికమ్ములఁదక్కన్ 29

కం॥ రసనాబంధము కూటమి
యొసపోరులఁ దక్క నీయనియకొనఁ బజకుకా
బొసఁగదు కృంతనము సఖుల
కెసఁగదు కూఁకటులఁ దక్క నెట బ్రియురాలా! 30

కం॥ ఆలంకారికమతమున
నోర్లిన జనుఁ గాక యెవరి కుత్ప్రేక్షాక్షే
పాలాపమ్ములు లేవు స్వ
పాలుండా ధర్మపరుఁడు పాలింపఁ జెలీ! 31

తా నతిపుణ్యమూర్తి యల దైవతభర్త సురాతిపాత తా
డాన మొసంగు నంతయు నతండొ చెయి న్నతకోటి నాసమైఁ
బూనును దానొ యాచితకుఁ బుట్టినయి ల్లిక నాతఁడో నిజా
స్థానగురుగ్రహుం డగుట శక్రుఁ గనుం బతి గడ్డిపోచఁగా 32

సీ॥ చంద్రలేఖారత్నసమలంకృతయు సుకు
మారయౌ గౌరీసమాన సుగుణ
దిగ్గజమదరేఖ దీటుగా నానంది
తాళియౌ మందయానాభిరామ
నవమాలికల సుగంధముతో సచిత్రక
మై వనాలికి సమయగు సుమాంగి
యప్సరస్సంహతి యనువున మంజుఘో
షావృతమైన సంహతసుకేశి

గీ॥ అంతిపురిఁ గాంతలం దెల్ల యనుఁగు సతి "య
నంగవతి" యను పేర నెసంగు రాణి
తనకు దేవేరి కాగ నా ధవుఁడు మురియు
చుండు సుఖముగఁ బ్రజ నేలుచుండు నెపుడు 33

గీ॥ అట్టి యా దంపతులకుఁ బ్రాయమ్ము నడుమఁ
దనయ జనియించె "నాపవపత్ర" యనఁగ
నిండుజవ్వని యిప్పు డా నెలఁతమిన్న
త్రిభువనవిలోభనీయాంగకీర్తిభరిత 34

సీ॥ పంటకారు వలె భాస్వత్తారకయు సదా
స్థ వలె నచ్ఛిద్రదద్విజప్రసిద్ధ
రక్షఃకులశ్రీకి సాక్షాద్ద్విరుక్తినా
నది మాల్యవత్సుకేశాభిరామ
మేరుమేఖల పోలె నొలఁత సుజాతరూ
పాంచిత సుగుణలతాలవాల
యల పులోముని కూఁతు రగుటన ముద్రిత స
ముద్రితసహస్రాక్ష ముగ్ధనయన

గీ॥ యుల్లసితగోత్రమై దశాస్యు భుజవనము
పోలె సుమనోహరంపాటఁ గాలి పోలె
జనితలావణ్యమాటచే వసతి పోలె
నెలయు నెలయీడుఁ గలది యన్నెలతమిన్న 35

గీ॥ ఖచరుల వనమ్ము వలె సదాకల్పశోభి
తమును వింజము వలె మదనమహితమును
నైన పరిణామ మొందిన యౌవనమున
మెఱయుచును నామె తలపదు బరిణయమును 36

ఆ॥ ఇటులఁ జరుగుచుండ ఘటియించె నొకపు డా
మని ప్రఫుల్లనళినవసనిహారి
మదమరాళరసితమంసురకోలాహల
ముల సరోవరములు మూరివోవ 37

సీ॥ ఆపీతర క్తపలాశిసేవలుఁ గొనఁ
దగియుంటఁ బం క్తికంధరుఁడు వోలె
దోషానుబంధముక్ దొఱఁగి గుణియు వోలె
జాతి లేకున్కి దుర్జాతి వోలె
దమనకాళి నడంచి దండియు బోలె నిం
ద్రాణి కల్గుట సురత్రాణి వోలెఁ
బఱఁగు సుఖాశల వాస్తుకుఁడటుల "స
తామరస" యనంగ ద్రాబ వోలె

గీ॥ మలసెను వసంతుఁ డంత మసృణఘరసాతి
పరవశవిలాసినీపదాభరణవికట
తరళచరణారవిందమందప్రహార
కేళి నలరొందెఁ గాంతకంకేళితరులు 38

సీ॥ అమ్లానసౌభాగ్య మకరం సుగంధవా
హమ్ముకన్నై శృంగారి యన రహించి
సాలరాజీవోత్పలాలిప్రియు క్తమై
ధీవరత్వమ్ము నుద్దించి యించి
సత్కవికావ్యమ్ము సమముగా ననవబ
ద్ధతుహినిపాతమై హితముఁ బెంచి
మరువకములకు పెంపఱ సమృద్ధసరశ్న
కుంతసార్థముతోడ వంతుఁ గాంచి

గీ॥ కువలయసమృద్ధి యోగ్యు భూధవునిఁ బోలి
మధురమధుఋతు వరుడెంచె మధుమదమున
ముదితలగు గుబ్బెతలు సురఁ బుక్కిలించి
యుమియ వకుళములకు ముకుళములు వోడమె 39

గీ॥ పొదలు సహకారకోరకమ్ములకు వ్రాలి
తేనెఁద్రావి మదించి యిందిందిరములు
నిరతఝుంకారహుంకారనినదకలన
తెరువరికి సంజ్వరమ్ము సంధించుచుండె 40

సీ॥ మలయు కోమలమైన మలయానిలమ్మున
మసలి మామిడిపూల రసము మెసవి
యా రసమ్మునఁ గషాయంబైన గొంతెత్తి
కుహూకుహూయని వెసఁ గొసరి క్రోల్చి
యలసి క్రమ్మఱఁ గోవెలలు మొక్కపున్ జెట్ల
మొగడలఁ జీల్చు నా మొగ్గలూపి
యందు వెల్వడిన మరందధారాసార
శీకరమ్ములనుఁ బైఁ జిమ్ముకొనుచు

గీ॥ దక్షిణసమీరణంబను దండిమార
వారణము తాఁక నెద గాయపడినవారు
భర్త లందందుఁ బో నింప్లఁ బడినవారు
[illegible]రవోళఁ బాంధుల జోటిబారు 41

కం॥ అతిముక్తకమునులకు నా
యతవిలసన మొదవె నౌర! యతిదూరవివ
ర్ధితమగు మధువున విక్రియ
గతికిన్ విక్రీత మీ జగంబెల్ల చెలీ! 42

గీ॥ గ్రామ్యగీతుల వైహాసికప్రవీణు
లాలపింపంగ వేడుక నాలకించి
వాని పిక్కులు చర్చరీప్రగతిఁ బాడ
విన్న పథికులు మోహాన వివశులైరి 43

మకరాంకుండను మీనలుబ్ధమతి యామ్మై పాంథహృన్మీనపా
శికికై పన్నిన గాలమో! యనఁగఁ బొల్చె నొక్క పుంబువ్వు చం
పకపుష్పంబు వియోగిమానమథనప్రారంభుఁడౌ పుష్పబా
ణు కనత్కాంచనకశాణచక్రమనఁగా నున్నారి సంభాసిలెన్ 44

భ్రమరము లున్న మల్లెవిరిబారు వనేందిర తాల్చు నింద్రనీ
లముల సుహాణి పేరనఁ జెలంగెఁ బ్రియా! యట మధ్యమధ్యఁ దేం
ట్లు ముసరి రెండురంగుల వెలుంగు నశోకఁపుగుచ్ఛ మర్ధద
గ్ధము మరుకాటినిన్ జెనసి కాల్చెను పాంథులమానసమ్ములన్ 45

విలిఖితమా ప్రసూనశరు పేరున నక్షరపంక్తి నాఁగ బి
ట్టలరెను చూతనూతనసుమాశుగమూలమధువ్రతాళి వృం
తలులితమైన మల్లెపువు తద్గతభృంగరవమ్ములతోఁ బ్రకా
శిలెఁ ద్రిజగమ్ములన్ గెలిచి చిత్తజుఁ డొత్తినశంఖమో! యనన్ 46

నవలాతుషారసపంకపల్లవితమై నాకెంపుటందెల్ రణిం
ప విలాసమ్మను తీవపాదు తరుణీపాదమ్మునన్ దన్నఁది
న్నవికాసమ్మనురాగముఁ దెలిపె నోనాతీ! యశోకమ్ము కొ్రం
జివురాకుల్ జిగిపేరిరాగమున నా శృంగారకాలమ్మునన్ 47

గీ॥ మధురమధుపూర్ణకామినీమంజువదన
కమలగండూషసంగసంఘటితసుమము
వకుళవృక్షమ్ము తన్మధుపరిమళంబె
తన సుమమ్ముల వెలయించెఁ దరుణి! యపుడు 48

సీ॥ రతిలోలలాటీలలితలలాటగతాల
కసుమసౌరభమధుగ్రాసి యగుచుఁ
గామవిదోశ్శీర్ణకర్ణాట సుందరీ
స్తనఘుసృణామోదధారి యగుచు
యౌవనోద్ధతకేరళీవరగండప
త్రావళీపరిచయాఢ్యుఁడగుచు
సకలకలాప్రౌఢచతురవాఙ్మాళవీ
వరకటిబింబసంవాహి యగుచు

గీ॥ నిరతసురతపరిశ్రమపరవశాంధ్ర
కామినీపీనవక్షోజఘర్మబిందు
శీతలుండౌచు విహరించెఁ జెలియ! యపుడు
[illegible] శృంగారి యనఁగ 49

రణరణకమ్ముతోడఁ గలరావముతో నసరాంతవాసినీ
జనము చరింపఁ దచ్ఛిశుసంభృతసౌరభలుబ్ధ బంభర
స్వనముల ఝుంకృతి న్మధురభావము నాసలఁ దొట్టి యాగ ద
క్షిణశిశుగంధవాహము సఖీ! సుఖ మెంతని చెప్ప నామనిక్ 50

కం॥ ఆ సమయమున ధరాపతి
వాసవదత్తకు నిజాత్మభవకుఁ బరిణయం
బాసించి తదిచ్ఛనుఁ ద
ద్దాసీముఖ్య లెఱింగింపఁ దాఁ దెలిసికొనెన్ 51

గీ॥ తెలిసికొని యట్లు కొమరిత తివిరినట్లుఁ
దత్స్వయంవరమునుఁ దీర్పఁ దలఁచి యతఁడు
సకలదేశాధిపతులకుఁ జాటఁబంప
వచ్చి రెందఱో యా స్వయంవరముఁ గోరి 52

గీ॥ రాజులందఱుఁ దన్నగరమ్ముఁ జేరి
సువ్వకోల్గొని యందందుఁ గూరుచుండి
రుచితపీఠమ్ములం దల యుర్విపతిస
భాంతరమ్మున నాఁడు స్వయంవరమ్ము 53

సీ॥ జైమినిమతమునఁ జరియించి రనఁగఁ గొం
    ద ఱట తథాగతధ్వంసమతులు
కుముదాకరఖ్యాతిఁ గొనిరి భాస్వద్దర్శ
    ననిమీలనమునఁ గొంద ఱట కపులు
కౌంతేయు లటుల నక్షహృదయాజ్ఞానహృ
    తక్షములైరి కొంద ఱధికార్లు
స్వర్ణపర్వతపరిసరరీతిఁ గలరు కా
    ర్తస్వరమయులు కొంద ఱధిపతులు
గీ॥ కొందఱో శకునశ్రావకులుగ బోయ
లటులనుఁ గొంతమంది రూపానుసార
వర్తనమ్ముల వేఁటాడువారివలెను
గల రల స్వయంవరార్థిభూకాంతులందు 54

సీ॥ సాంవత్సరికఫలసందర్శనమునఁ గొం
    దఱు కానఁబడిరి ఖంజనము లట్లు
కొందఱు దివ్యచక్షుర్యుక్తిఁ గృష్ణాగు
    రులతోడఁ బాండవతులితు లైరి
కొట్టవచ్చినవారిపట్టునఁ గొందఱు
    స్వబలార్థులైరి ధరాధిపతులు
కొందఱు నెలకారునందలి దివసమ్ము
    లట్లు దూరప్రవృద్ధాశఁ గలిగి
గీ॥ రచటఁ గొందఱు పాణిగ్రహమ్ముఁ గోరి
యును నసుకరమ్ముగా నెంచుచు డ సుస్థి
రాత్ములై రథరీకృతులయ్యుఁ గొంద
ఱటుల వివిధాత్ము లుండిరి తా నృపులయందు 55

కం॥ కొండలు తిర్యగ్గతు లటు
గండము గొన ద్రోణశాస్త్రగతిసూచకులై
రండు గురుస్థానికులు బలె
గొండలు చెలి బెండ్లియాడ గూడినవారల్ 56

గీ॥ అందు గొండలు కలరు భృహత్కథాను
సారులనగ గుణాఢ్యు లా జాడ నున్న
రాజకము రాజపత్కారరాజితము స్వ
యంవరాదర్శనోత్సుకమయ్యె నపుడు 57

సీ॥ పార్థుని యని వోలె వందిఘోషము మ్రోయ
తబిసిచోట వలె వితాన మొప్ప
రాట్సభకుం బోలె రాజోపహారమై
దివి నోజ సుమనఃప్రదీప్తి వెలయ
బరిహాసగాథల బలుకు ప్రోడలు సఖుల్
శృంగారరస మొలక జేరి నిలువ
దగ్ధకృష్ణాగరూద్యద్ధూపవాసనల్
భ్రమరముల్ బరిదీర్చి పాడుచుండ

గీ॥ నతిరభసహాససౌరభ మాశ్రయింప
గమగమల తావు లీను సుగంధవస్తు
చయ మవఘళింప నొప్పు మంచమ్ములందు
మత్తకాశిని వాసవదత్త కలదు 58

గీ॥ అవ్వరారోహ యారోహణాంతమందె
కలయగనుగొనె రాజన్యకంబునెల్ల
మరల గని విని యొక్కొక్కరిని మఱలె:
గాని యేరిని వరియింప బూనదయ్యె 59

గీ॥ దాన విఫలమయ్యెఁ దత్స్వయంవర మంత
రాజు లెల్లఁ దోసిరాజు లగుచు
నింటిమొగమువట్టి రింతి వాసవదత్త
రేయివడుట నిద్దురించె నంత ! 60

కం॥ నిదురించి యామె రేకడ
పదనునఁ గలలోనఁ గాంచెఁ బగువపునెఱిచ
క్కఁదనమను దనము మిక్కిలి
యదిమిన గది యనఁగ నొప్పు నధిపతి నొకనిన్ 61

సీ॥ అల లేడి కీడు రామాకర్ణనప్రౌఢి
నఖిలవిద్యాలతాద్యాలవాల
మంగడసంశోభి యతఁడు వాలికి జోడు
కలకంఠగతిహారికంఠవహుఁడు
శరధి మాదిరి మహాసత్త్వతేజోనిధి
ఘనఘనాఘనకనత్కరకధారి
వృద్ధశ్రీమోదవిధి జయంతుని వంతు
గుణమణీగణపు రోహణనగమ్ము

గీ॥ వాఁడు శృంగార మను మ్రాని ప్రథమకంద
మలరువిలుకాని కథ లనునట్టి నదులు
పుట్టు మెట్ట సుశీలంపు మూలగృహము
త్రిజగదభిరామమూర్తి భూభుజుఁడు చెలియ ! 62

గోదఁ జేయనీ దుంగభద్రి యగు ముకు-
న్నరక్రదో క్తి న్మదా
పాదిన్ శోణపు మోవి మాలిని సిగఁ స్వ
ర్వ్యాహినిఁ గీర్తి నా
వైదగ్ధీసహకారమాధవుఁడు సంపాదించెఁ
బుణ్యాపగా
మైదుర్యాన్వితమూర్తి యో ! యనఁగ సం
భాసించెఁ బ్రాణప్రియా ! 63

కం॥ మాటలబోఁటికి మూటల
జోఁటికి స్పర్ధాగ్రహమ్ము సుజనత ముఖ్యమై
పాటించిన యాదర్శము
కోటీరం బతఁడు రాజకులమునఁ గలికీ ! 64

అలఘుయశఃపురంధ్రికి స్వయంవరభర్తగ నైన యట్టి రా
కొలపునెల న్నెలంత కలకోరిక లీరిక లెత్తఁ గాంచి య
క్కల విడ లేచి వానిఁ దన కాంతునిఁగా మది నిశ్చయించి తా
వలచి తదీయరూపవిభవమ్మున కచ్చెరువొందెఁ గామినీ! 65

గీ॥ అతఁడు "చింతామణీ"యన కాత్మజన్ముఁ
డైన "కందర్పకేతు"నిఁగా నెఱింగె
వనిత యా స్వప్నమందె కావునఁ దదీయ
సంజ్ఞ మానసముద్రిగా సవదరించె 66

గీ॥ వలపు ముప్పిరిఁగొన వాని పలుకుతీరు
వాని మోమునుఁ గోమును వాని సౌరు
నద్దమున యట్లు బింబింప నాత్మయందు
నిటుల వర్ణింపఁ జొచ్చె న చ్చటులనయన 67

తన నిర్మాణచణత్వ మంతయును సందర్శించి "యీ సృష్టిఁ జే
సిన నెట్లుండునో! చూత" మన్న కుతుకశ్రీ హెచ్చ లోకత్రయిఁ
గొనవా నే సమవాయరూపపరమాణుల్ వానిఁ బూనించి యీ
నిని నిర్మించెనుఁ బో! విధాతృఁ డెటులన్మన్నించెనే! యందముల్ 68

కం॥ ఆ రీతిఁ గానిచో స
యా్యారే! యిటువంటి దౌనె! యందముచందం
బౌరయనె! నేను నిల నె
వ్వారికి నెన్నఁడును నిట్టి భాసము కలదే! 69

సీ॥ ఖగు లెల్ల వలదన్న మగఁడు యముఁడు కాగ
ధూమోర్ణ మను వెంత తులగలించె?
నళయోగమున నడవులఁ బట్టి వలపోసె
దమయంతి బ్రతుకు సార్థకతఁ గలదె ?
దూర్వాసుఁడు శపింప దుష్యంతు వలచి శ
కుంతల కేమంత కుశల మయ్యె ?
మహిపాపిౖయె యజకేళి మరగిన యిందుమ
తీదేవిమనుగడ తృప్తిఁ గలదె?
గీ॥ ఊరుజితరంభ రంభ య మ్మేరుగిరిని
తంబమున నలకూబరు దనివువలనఁ
దనియునే! వీనిఁ గవగూడి తనియుఁ గాక
యితనిఁ దలఁపని సుఖ మెంత యతివ యెంత ! 70

గీ॥ యక్షగంధర్వులందు నేకాక్షి యగు కు
బేరు ధనవంతుఁడౌనని పెండ్లియాడె
బుద్ధి దుర్బుద్ధి కాదొకో! యిద్ధపురుష
సౌఖ్య మొదవని సతికి సంసార మేల ? 71

కం॥ ఇ త్తెఱఁగున న వ్యాసవ
దత్త కలనుఁ గన్నవానిఁ దలఁచుచు మోహం
బెత్తి యిటులఁ బలువిధముల
నత్తరుణుం గూడు టెన్నడని తలఁడిల్లున్ 72

గీ॥ తద్వియోగభరార్తి దుర్దాంతమూర్మ
రాగ్ని కాగ మనోజదావాగ్ని కాగ
నట్టి మంటల నడుమ నల్లాడె మిగుల
నా తలిరుబోఁణి విలపించు నగ్గలముగ 73

సురభియుగాంతపావకము చూఁడినటుల్ మలయానిలచ్ఛల
స్ఫురితహరాగ్నికీలికలఁ జొచ్చినటుల్ వెడగుల్ వసించు దు
ర్భరబలిసద్మమందుఁ దమిబంధము దూఱినటుల్ ప్రశూన్యమై
కరణసమూహ మున్నటులుఁగాసిలు నామె వియోగ వేదనన్ 74

సీ॥ చీలతాపడముచేఁ జేతఃఫలకమందు
బిగియింపఁబడినట్లు నిగళితునిఁగ
నాత్మఁ జిత్రితుఁడు నైనట్లు విభక్తుగా
నంతరారోపితుం డైనయటుల
నెద వజ్రసారంపుపదనున నతికింప
బడినట్లు నసువులఁ బట్టినటుల
నస్థిపంజరమున నధివసించిన భాతి
మజ్జారసమున నిమజ్జితునిఁగ

గీ॥ నంతరాత్మ నధిష్ఠించి నటుల మర్మ
కీలితునిఁగాఁగ పలలసంకీర్ణ రుధిర
మిళితునిఁగ నెంచు వాని న మ్మెలఁత స్వాంగ
మంత కందర్పకేతుమయంబు కాఁగ 75

సీ॥ చెవిటి మూఁగయునుఁ బిచ్చిదియొ! యనంగ దో
చును రక్తచూపులఁ జూచు బయలు
నంధురాలన నింద్రియజ్ఞానశూన్య నా
మూర్ఛిల్లెనో యన ముచ్చుమణుఁగు.
జవ్వనంపుకడలి జవ్వాడు తఱఁగల
కగ్గమైనదన నట్టిట్టుఁ దూఁగుఁ
దమకంపుఁదాళ్ళచేఁ దాఁ గట్టఁబడియెనా
దగర పట్టె ననంగ నగడువడును.

గీ॥ నతను పుపుటమ్ము లదరంటె ననఁగ రూప
భావనాశల్యకీలితనా వెలంది
మలయపవనహతిఁ జీవములనుఁ బాయు
నో! యనఁ దపించు నెడబాటు నోర్వలేక 76

సకి శుచిభావనావిషరసమ్మున ఘూర్ణిలుసట్లుఁ దోఁచి యో
ర్వక మదనజ్వరమ్మునుఁ గుర గటి బోఁటుల నిట్లుఁ బల్కె నో
సకియ!యనంగలేఖ! కరసారస ముంపవె! నా యెదఁ గటా!
సెక మెయి హెచ్చెఁజూచి తె!యసీ!భరియింపఁగనోపఁ దాపమున్

సీ॥ మదనమంజరి! ముగ్ధ మలయజోదకమునఁ
 పడుపవే!నాదు గాత్రముల నెల్ల
తరళ! తరంగవతి! రుచిర కేతకీ
 రజ మంగకమ్ముల రాల్పగదవె!
వామా!మదనమాలినీ! మంచి చల్లని
 పెనునాఁచుపీచోఁపు విసరవేమె!
సరళ! వసంతసేనరా! నాదు కేశపా
 శమ్మును ముడువవె చక్కదిద్ది

గీ॥ చిత్రరేఖరొ! చపల! యీ చిత్రపటము
నందు లిఖియింతనే మనోహరుని రూపు
భామిని! విలాసవతి! యద్దవే! మనోజ్ఞ
తారచూర్ణము మెదిపి నా తనువునందు 78

మొల్లసుగంధి! మొల్లలనుఁ బూంచిన మేలరహాకుపీవనల్
చల్లఁగ వీవవే! కనుల జాల్కొను బాష్పకణమ్ము లొత్తవే !
యల్ల సుకాంతి! కాంతిమతి! హాయిగఁ గప్పవె! తామరాకులన్
బెల్లుగ నీ యురోజములఁ బేరిచి రాగిణి! రాగలేఖరో! 79

కం॥ భగవతి! నిద్రాదేవీ!
తగవే!ననుఁ బూనకుంట తాతను నిందిం
పగఁ వలసెఁ బ్రియుని లలిఁ దో
గగ నా కొడలెల్ల కనులుగాఁ జేయుమిటై 80

కుసుమశరాసనా! మహితకూర్చ్బము! మొక్కెదమాదృశానురా
గసహితకామినీజనముకై యనువశ్యముగా నెలంగు మం
తె సురతమర్మ మహోత్సవపుఁదీక్షకు నొజ్జవు దక్షిణానిలా
విసరు యథేచ్ఛ నా యుసురు వీగ వహింపు మిదేతొలంగెదన్

గీ॥ ఇటుల వివిధోక్తు లాడి యయ్యిందువదన
సొమ్మసిలె నంత వేఁ జెలుల్ చుట్టు మూగి
తనువుఁజేసేత లుపచరించిన లతాంగి
తెలివిఁ గొని లేచి విహరించెఁ జలువయెడల 82

సీ॥ పద్మినీదళములప్రస్తరమ్ములయందుఁ
బ్రాలేయ మొలికిన రాలయందు
నలఁతిగాడ్పునఁ దూఁగు ననఁటితోఁటలయందుఁ
జివురుపుప్పమ్ముల సెజ్జలందుఁ
గెందమ్మికొలఁకుల కెలఁకుల జబ్బైన
చల్లని చందనచ్ఛాయలందుఁ
ఘనసారసారమ్ము క్రమ్మి గుబులొందున్న
తటినీతటీసైకతమ్ములందుఁ

గీ॥ జెలులు కొనిపోవ నందందు నిలిచె విశ్ర
మించె వాసవశత్త్రు యొకింతకంత
తాప ముడుపుకొనంగ శైత్యమునఁ గాని
కొసరె నదియేమొ! బాధ తగ్గుటకుబదులు 83

గీ॥ ప్రళయకాలమందుఁ బన్నిద్ర జెను లోకక-
మొగినిఁ దీంద్రిలంగఁ బుట్టువెట్ట
సరిగఁ దీవ్రమైన విరహాగ్నిపరితాప
ముస నలంగెఁ బుప్వుఁబోడి మధుర! 84

గీ॥ అతని యాకృతి పొడగట్టినట్లు యుండఁ
దనివి తీరక మఱిమఱి తలఁచితలఁచి
ప్రియుని నీరీతి మరల వర్ణింపఁదొడఁగె
భర్తృదారిక భావవైభవము తనుక 85

పాలసముద్రమం దలఁతిపాటిగఁ దూఁగు కడళ్ళ కూటువన్
బోలిన వీని చిర్నగవు పొందికలో నిగురాకుమోవి కెం
డాలు తుఱంగలించె వదనంబు పయోజసమం బహో! శ్రుతి
శ్రీలకునై ద్విజద్వయమురీతిఁ బ్రియంపడె రెండుకన్నులున్ 86

గీ॥ సహజ పరిమళమైన యీ సభ్య ముఖము
నందు నెత్తావి మూర్కొన ముందు దవ్వ
బఱచె ననఁ దగె నాసికావంశలక్ష్మి
యక్షరశ్రీలు వీని నామాక్షరములు. 87

మచ్చ యొకింత లేని విధుమండలమందుఁ గళామృతమ్ముతో
వచ్చెడి నెన్నెఱుంగులనఁ బాండురముల్ రదనమ్ము లొప్పు నీ
యచ్చున వీఁడు కన్పడి యనంగున కొచ్చెముఁ దెచ్చెరూపమం
దెచ్చటనుండు మెట్టు నిత డిద్దము లచ్చొటు వెల్ల పుణ్యముల్ 88

కం॥ కన్నులఁ బ్రతిబింబించె న
న నన్నభమున బ్రాయఁబోసియె నాఁ జిత్రపవం
దున్నటుల నెదుటఁ గలచుచుఁ
గన్నియ వర్ణించె నేఁటిలో కందర్పవిభున్ 89

గీ॥ అటులఁ జలపోసి వలవంత నంగలార్చు
నామెతోఁ జెప్పి చెలికత్తె లనిపి రపుడు
శారికఁ దమాలికాఖ్య నీ భూరుహమ్ము
మొదట నది యున్న దధిపతి వెదుక వచ్చి 90

కం॥ ఇది కథ కలసి యిరువురముఁ
గదలుటఁ దడవయ్యె నని శుకం బన నదియున్
ముదమందె రాజు సఖుడును
ముదమందిరి విన్నవారు భూజము క్రిందన్ 91

*

శ్రీముదిగొండవంశపు కరీరము సత్కవిమల్లికార్జున
స్వామికి నాగమాంబకుఁ బొసంగిన సంతు మనస్వికోటిలా
లామము వీరభద్రుఁ డిల వ్రాసిన వాసవదత్తయన్న మా
[illegible]ని తృతీయతరంగము రెఁ బరిసన్నమై

# వాసవదత్త

## చతుర్థ తరంగము

*

విని రాట్సుతుఁ డటుల్ ముదమ్ము విరియన్ స్వీయస్థలోపాంతమం
దునె యున్నట్టి తమాలికం బిలిచి తన్నున్ దెల్ప నా గోరువం
క నమస్కార మొనర్చి జాబొకటొ సంగన్ వే మరందుండు దా
నిని రేయెండ వెలుంగునన్ జదివి వించెన్ జేని కీ రీతిగా 1

గీ॥ "అస్థిరమనస్కయగును బ్రత్యక్షముగను
వరసియున్ విని కామిని యౌవనవతి
స్వప్నమందునె యనుభూత భావయయిన
నే కరణిఁ బ్రత్యయమును దృఢీకరించు" 2

అని చదువంగ వీనుఁగవ నర్థరసమ్మును గ్రోలి తా సుధా
వనధినిమగ్నుఁడై నటుల భవ్యసుఖమ్ముల నెల్ల నేలిన
ట్లు నృపతిచంద్రుఁ డుబ్బునదలంచి పులుంగును గారవించి మే
ని నిమిరి దానిఁ బెంచు రమణీమణిఁ గూర్చిన వింత లేమనన్

అది యజమానురాలివిరహార్తి ప్రవర్తన మాత్మవృత్తి చ
క్కఁదనము ప్రస్తుతస్థితియుఁ గాఁదగుకార్యము దండ్రిభావమున్
మొదలగు నెల్ల సంగతుల ముద్దుగఁ బూసలఁబోహణించిన
ట్లొదుగఁగ వాకొన న్వినుచు నుత్సుకతం బవలేగఁబుచ్చుచున్

ఆ నరనాథుఁ డప్పలుగు నర్మిలిఁ జేఁగొని యేగ నంత దో
డైన మరందుతోడ నపు డా సముదంతముఁ జాటనోయనం
భానుడు పశ్చిమాద్రికొసపై నిలిచెన్ దివసంపుఁగోడి శైఁ
బూనిన గుండ్రజుట్టనఁగఁ బొల్చిన యెఱ్ఱని మండలమ్ముతో 5

సీ॥ చక్రివాకముల కష్టము లెంచి దీనాస్యు
 డైనా డనఁగ మందిమాన మొంది
యొక దరిద్రుండు పోలికఁ గల వసువులఁ
 గోలుపోయి విషాదజాల మంది
వారుణీ సంగతుండై రాగవశుఁడునై
 బలభద్ర దేవుతోఁ బాటిఁ గాంచి
సూరిపాళమున సంజ్ఞారక్తుఁడై శాక్య
 సముఁడు నా రక్తాంశుకము ధరించి

గీ॥ తరళతరళమ్ము లును భయంకరము లైన
యలఘువీచుల నూఁగిసలాడుచున్న
పవడముల కొమ్మ యన లోకబాంధవుండు
మునిఁగెఁ ద్రుటిలోనఁ బశ్చిమాంబునిధి నీట 6

గీ॥ గగన మనెడు కాపాలికు కరమునందు,
మధురమధుపూరితకపాలమా! ప్రతీచి
యను విలాసిని తలదువ్వునపుడు కనక
ముకురమా! సూర్యమండలము తుదిఁ దనికె 7

గీ॥ వింటియుష్ణానతరువున విరుల గుత్తి
కూశమల బాడిదపు ద్రమాని కుసుమరాశి
నింగికంగేలిపూల హారంగుగుబురు
వ్రాలి భగవానుఁడు మరీచిమాలి క్రుంకె 8

సీ॥ సిందూర మొత్తు బూసిన బాసవాలేన్గు
బటువుకుంభమ్ముతోఁ బాదరించి
వారుణీగణిక యొయ్యారి కీలించిన
రత్నకుండల మన రాగ మొలికి
తటికత్తి వేట నెత్తుటఁ గార్చు పెనుపవ
లెనుముకంద మ్మన నెఱ్ఱవారి
సంధ్యాపురంధ్రికి సరసయావకపత్ర
రేఖయో! యనఁ జేగుఱించి మెఱసి
గీ॥ చండతాండవచటులధూర్జటిజటాలి
మకుటవికటనిబద్ధవాసుకిఫణావి
శాలమాణిక్యకర్ణభూషణసనాభి
తపనబింబంబు మినికె నస్తమయవేళ 9

సీ॥ వినుకొలంకునఁ గల విడితామరల తీవ
చరమాబ్ధివిద్రుమభరితవల్లి
తారానురక్తవిస్తారరక్తాంబర
నిభృతి నొప్పిన శ్రీమణీమతల్లి
మిన్నుప్పరిగపైనఁ జెన్నొందు మాంజిష్ఠ
రాగమ్ముఁ గురియు నెఱ్ఱని పతాక
కామినీరత్నంబు కాలేయవిలసదా
తామ్రపయోధర క్రమరూప
గీ॥ లక్ష్మి తన వరమున లబ్ధపీతాంబర
పల్లవానురక్త వారకాంత
కపిలతారకలనుఁ గల ముంగి మరు తేరి
[illegible] మ్మనంగఁ బొలిచె సంధ్య 10

గీ॥ ఉచ్చకేసరముల కొన లొఱసి కస్తి
కలుగ నిఱుకున సంకుచజ్జలజగర్భ
కోటరకుటీరములయందుఁ గుటిలరీతి
నత్తమిలుచుండెఁ దేంట్లు పద్మాకరముల

గీ॥ "తమ రిటుల దయసేయఁ బ్రార్థన" యటంచు
వరుణుఁ డా భగవాను భాస్వంతుఁ దోడు
కొని చనుట నొప్పు ఘనరత్నకుట్టిమంపుఁ
బట్టువలువల పథ మన వఱలె సంజ

సీ॥ సకల కథానివృత్త కథక గృహాగమ
నత్వర ములుసూపెఁ జత్వరముల
ధ్వాంక్షముల్ వసతిసాకాంక్షమ్ములయ్యె గృ
హస్థులు సాంధ్యవ్యవస్థులైరి
కలకలవికలబకము లయ్యె వనతరుల్
క్షుద్రలు కృతమారముద్రలైరి
నిద్రార్థ విద్రావితద్రోణకుల కలి
లకులాయ మయ్యె నూళ్ళ కుటజాళి

గీ॥ వాఁకదరి లేఁతపచ్చికబయలఁ జెలఁగు
జాణల ప్రసంగములు విని సంతసమ్ము
చే రొదాళించు వారిపైఁ జిఱ్ఱుమనిరి
వృద్ధు లయ్యెడ వేదాంతబద్ధు లగుచు

సీ॥ మారుఁ డుద్ధురశరాసారంబుఁ గురిసి సాం
సారికశేముషీచోరుఁ డయ్యె
గృహజాలవివరముల్ విహితకాలాగురు
ధూపగంధోద్గారధురము లయ్యె
శంభళీభాషానుసారకేళీవేష
భాజనం బయ్యె దాసీజనంబు
గంధకారికలు మేఖలలఁ బూంచు వధూజ
ఘనములు జల్పనాఘనము లయ్యె
ఆ॥ వెంటఁ దవిలియున్న విటుల నక్షీలమ్ము
లాడు పడుపుఁజెలుల నాలకించి
సంధ్యవార్చఁ బోవు శాస్త్రు లసహ్యించు
చుండి రపుడు సంజ కొండుకొనఁగ **14**

సీ॥ తిమిరతర్జననిర్గతములైన దినమణి
దీప్తులో! యన వెల్గె దీపపంక్తి
జీర్ణించియున్న పెంజెట్ల తొఱ్ఱలనుండి
వెలిఁ బాఱఁజూచె గూబలకొలంబు
కపియూథకాపేయకలిలమ్ము లయ్యె నా
శ్రమములయందు వృక్షమ్ము లపుడుఁ
బ్రాప్తకుక్కుట మయ్యెఁ బొలిందనిష్కుటం
బెగిరెఁ గఱ్ఱలకుఁ బెంపుడు నెమళ్లు
గీ॥ నాలుకల నూపి ముదుపళ్లు జోలపాడి
యలఁతి కరతాడనమ్ముల సలిపి నిదుర
బుచ్చు సరనిద్దురల శిశువులును గన్ను
మోడ్చుచుండిరి సందెజాము సుఖకరము **15**

గీ॥ ఇంచె రోమంథమంథరమృగకుటుంబ
వేష్టితమ్రిదిష్టగోష్ఠీనపృష్ఠ మడవి
ధూళిలుఠితోత్థము కులాయదోహలమునఁ
బాఱె నయ్యేడఁ గలవింకపక్షికులము 16

ఆ॥ కలహావికల మైన కలవింకకులమున
కలకలముల కలిమి కోలకోలమని
తామె తివిరినటుల సోమించె సిగరముల్
కొండయందు సంజ మెండుకొనఁగ 17

కం॥ క్షణదానురాగచతురత
గణికల బలె సాంధ్యశిష్యగణ మన దీవెల్
దనరెఁ దులాధారుఁడు లే
ని నభం బవు డట్టి విపణినిం బురుడించెన్ 18

కం॥ పుటకినులు దళపుటమ్ముల
ఘటియించెఁ బరిభ్రమించెఁ గమలవనములో
నటునిటుఁ దేఁటులు రేజీఁ
కటిచే ప్రతిహతము లైన గతి నవ్వేళన్ 19

వనజిని భర్తృదేవత ప్రభాకరు భర్తనుఁ బాసి వేదనన్
గని కురరీరవచ్ఛలమున న్విలపించుచు సాంధ్యరాగబిం
బవిభృతవహ్నివర్ణ మగు వారిఁ బొసంగెను దుఃఖదుర్భర
మ్మువఁదనువున్ దొఱంగుటకుఁబూన్చినమంటనుజొచ్చెనో!యనన్

సీ॥ గట్టిగాఁ జదువని గణకుండు వలెఁ బ్రదో
షమున నక్షత్రసూచన మొనర్చె
బౌద్ధసిద్ధాంతంబు వంకను బ్రత్యక్ష
వస్తుసంతతుల నపహ్నవించెఁ
దులువపెత్తనముతోఁ దూలఁబాగి సకలాంత
రముల నూరకయె తిరస్కరించె
నర్కోదయారంభ మనుగమ్ముగఁ గువల
యంబును సంకుచితం బొనర్చె
గీ॥ ఖచరులవనంబు వలెఁ గౌశికప్రచార
మగుచు వినిమీలదిందీవరాళి జలిపుట
ఘటితరాజప్రణామసంగతి నెసంగె
భూనభోంతరపరిపూర్ణమైన తమము 21

సీ॥ ఘనతరప్రస్తరకఠినతరములందు
గట్టుపట్టులయందు గండరించి
గవుల నిద్రించి మేల్కను సింగముల నేత్ర
కపిలచ్ఛవిచ్ఛటఁ గండ్లు తెఱచి
యారెండపొడ రాని యెఱుకులందు మిణుంగు
రులు పెంచఁ బ్రాణము నిలిచి పొఱలి
జ్వలనధూమమున మాంసళితమై కామినీ
వాలసంస్కారధూపమునఁ బెరిఁగి
గీ॥ పృథులమధుకరముల నలుపెక్కి గంధ
సింధురఘటాకటమ్ములఁ జిప్పిలెడి మ
దాంబుధారల ముదిరెనో! యనఁగ జగముఁ
గ్రమ్ముకొని యంధకారమ్ము కావరించె 22

సీ॥ తరుణుల దీర్ఘకుంతలనిగన్నిగవిస్ఫు
    రన్నీలరింఛోళి రాటుదేలి
యవటాంతరమ్ముల నడరి కండలు వెంచి
    యింద్రరత్నజ్యోతి నేపుమీటి
తఱచు గుబురొక్కన్న దళములఁ దెఱపీని
    తాపింఛముల నీడఁ దాండవించి
తద్వనోత్కటబహుతరుసూనపుటపిహి
    తపదషట్పదముల దండడించి
ఆ॥ ఘోరఘుస్మరోరు కుండలిభోగబాం
ధవము మత్తదంతిదంతకాంతి
తర్జనప్రకాండజర్జరితమ్మునై
యిరులు ముంచియెత్తె నెల్లకడల 23

సీ॥ అల మహానటు తాండవాటోపమున జూటి
    గంగఁ జిందిన బిందుగణము లేమొ!
రవిగుఱాల్ దవ్వు బాఱి దివిఁ గడు నలసి క్రొ
    క్కిన పెన్నుఱుంగుల కణము లేమొ!
ధవుఁడు ముజ్జగముపై దండెత్తు నెడ రతీ
    దేవిలాజాంజలుల్ ద్రోవులేమొ!
మను మోసిమోసి డీలిన దిగ్గజముల గం
    డచ్యుతశ్రమజల లవము లేమొ!
గీ॥ యిరులమసి నలుపార్చి యుప్పరపుచర్మ
మందు విధి విశ్వగణకుండు చందనుబల
పమున సంసార మెల్ల శూన్య మని తెలుపఁ
జుట్టినవి సున్నలేమొకో! చుక్కలౌదవె 24

సీ॥ చెదరిన దివ్యలక్ష్మీహారమణులో! మి
 న్నీర్వామిలోని డిండీరతతులో!
రతిదేవి వియదంకణతలమ్మునందు స
 మర్పింప నొప్పు నాతర్పణములో!
వలరాజు విసరిన గుళికాస్త్రగుళికలో!
 గగనకాసారంపు కలువపూలో!
శిశిరాంశు వను కామచితినుండి సుడిగాలిఁ
 జెదరిన యెముకల చిదురుపలులో!
గీ॥ యెగయు నిరులపొగల్ ధూమ్రమ మెసఁగు సంజ
మంట వేఁగుచుఁ జదలను వంటఁయింటి
మంగలమునుండి యంతటఁ బొంగి పెటిలి
చిందు పేలాలో! తారకల్ చెంగలించె 25

గీ॥ నింగి బొల్లుఁ గల పడంతి యంగుఁ దాల్చెఁ
గడలు తమ నాయకుని దివాకరునిఁ గోలు
పోయి పురపురఁ బొక్కె నాఁ బూనె నపుడుఁ
జుక్కలనియెడి కన్నీటి చుక్కగుముల 26

గీ॥ మిగుల నుచ్ఛ్వాసరచనముల్ నిగుడ వక్త్రి
లలితఘటనలు సంశ్లేషములనుఁ గడుఁ బొ
సంగ సత్కావ్యరత్నంబు చాయవాత
జక్కవల జంట దుఃఖించె మిక్కుటముగ 27

గీ॥ ఇనవిరహావిధుర యగు పద్మినికి నెడఁద
సమగ రెండయ్యెఁ జక్రవాకముల జంట
"యదుగో! హిమకరుఁడు ప్రియుం" డటంచుఁ దెలుపు
దూతి యన నళి కుముదినితోడ మొరసె 28

తేనియ లానఁగాఁ దివిరి తీయని పాటలఁ గౌడు తేంట్ల సం
తానము తమ్మితీవియలఁ దాఁచుచుఁ దమ్మిను జుట్టియాడ న
మ్మానునఁ జిత్రవర్ణ మగు మైఁ దగు గుంకుబులుంగుజంట రెం
డైనది కాలపాశమున నయ్యో! యటు శోసియించె రాముఁడున్

కం॥ దినమణిఁ బతి నెడయుట నా
రని ఘనశోకాగ్నిముర్మురము రగిలెను నూ
తనకింజల్కవ్యాజ
మ్మున నళినికి నళినకోశపుటహృదయమునన్ 30

సీ॥ మిహిరాంశుదావాగ్ని దహియించిన నభోవ
ని నెసంగు మసికుప్ప యనఁ బొసంగి
యపుడప్పుడే సిద్ధమై నిట్టఁగొన్న కృ
ష్ణాభ్రకదార్వకం బనఁగఁ బొదలి
కృష్ణమూర్తిగ నయ్యు నిల విశ్వరూపభా
వతిరస్కరణవృత్తిఁ బొడవిల్లి
తొలిమిన్కునుడువుతోఁ దులితమై క్షపితది
గంబరదర్శనంబై చెలంగి

గీ॥ అంతకంతకు శార్వరం బతిశయించెఁ
జంద్రబింబంబు వొడిచె నా సమయమందు
గగనలక్ష్మి ధరించు బంగారుదిద్దు
దర్పకునకు చామీకర దర్పణంబు 31

సీ॥ ప్రకటిత తారకంబు కనుక దైత్యబ
లసమంబు రజనికి సిసలుపట్టి
ద్రుపదజు విడి పోలె ద్రోణప్రభాజేత
ముదిసానితలనఅపునకు మందు
కృష్ణవర్త్మజ్వాల రీతిగ నఖిలకా
ష్ఠాపహారకముఁ గల్యవధిసఖము
నటమలూకశకునిద్గొ భారతాజిసం
కాశంబు రేవిటగత్తెముసుఁగు
గీ॥ కాటుకల నల్లత్రాచుల కళుకుఁ గలది
దుర్జనుల మానసమునకుఁ దోడఁబుట్టు
కాలకాలుని కంధరకాళిమమునఁ
జిమ్మచీఁకటి యంతటఁ గ్రమ్ముకొనియె 32

సీ॥ పొడుపుఁగుబ్బలిపైనఁ బూచిన బాలమం
దారసుందరసుమస్తబక మేమొ !
దిగ్వధూటీప్రసాధిక చేయిజాఱగా
విడి పడినది లక్కపిడుచ యేమొ !
ముల్లోకముల గెల్వ మొనకట్టు తీయవి
లొకని యాత్రాశుభకలశ మేమొ!
కనుపండువైన యాఖండలాశాంగనా
కుంకుమాంకితకుచకుంభ మేమొ!
గీ॥స్వర్గసౌధమ్మునన్ గల శాతకుంభ
కుంభమో! తొలికడలింటి కొమ్మమిన్న
నొసటి ముంకెనపూబొట్టొ! నిసివజీరు
బిడ్డచెండేమొ ! శీతాంశుబింబమొదవె! 33

తూరుపుకొండపై నారఁ బ్రియుతో నొక కిన్నరి విశ్రమించుచున్
జేరువ నుంచుకొన్న రమణీయవిపంచికి నెత్తు గాసెనన్
దీరుప లోని కాయయొకొ! తీయనివింటివిసుగండు పుంఖముల్
గూరిన భర్మతూణమునకున్ మొగయో! మృదుచంద్రబింబమో!

సీ॥ మంచి రాజన రక్తమండలుండును మృదు
కరసుందరుండు నై కొలువాఁడు
జాంబవత్సముఁడు ఋక్షపరీవృతుండు ల
క్ష్మణయుతుం డౌట రామతులితుండు
వానరేంద్రగతిఁ దారానురక్తుండు రో
హిణినిఁ బ్రేమించిన వృషభసముఁడు
నాకాశగామి విద్యాధరీహస్త లీ
, లాకీర పంజరోల్లసితమూర్తి

గీ॥ చందురుఁడు రాల్చె వెన్నెలఁ జక్రవాక
కనులుఁ జెందొవగుమియుఁ గామినులు నాచి
కొని రసఁ దదీయరాగమ్ము కుంటువడి క్ర
మమ్ముగాఁ బోయెఁ దెలుపెక్కె మండలమ్ము ౩౫

సీ॥ రసపిండమో! వియద్రసవాది కండమో!
సమయంబ నెడు గొప్ప సర్పమునకు
గఱికచిగుళ్లచేఁ గర్బురం బగు వెండి
దభిషేకఘటమొ! యనన్యజునకు
శ్వేతాతపత్రమో! వెల్లవింజామర
మొక్కొ! చక్రవర్తి ప్రద్యుమ్నపతికి
మందాకినీధౌతసింధూరకుంభమో!
యైరావతమునకు నచ్ఛకరికి

గీ॥ భంగమై కొముక్క లూడిన ప్రాతదైన
గోవృషకమొ! తెలిరిక్కగోదుమలపొ
లంబమున యాకసంబున కంబుజారి
బింబ మనుచంద్రికలఁ బాలవెల్లిఁ బఱపె — 36

కం॥ కాలాంతకు కనుమంటలఁ
గాలిన పూలవిలుకాన్నికై స్కారకచి
హ్నాలయమొ! గగనఋషికిఁ
బోలిన పటికంపు లింగమొ! కమండలువో! — 37

సీ॥ పుండరీకము వేలుపుల యేటిలో, మృదు
వాలుకాస్థలి నిశాపథమునందు
దంతత్సరువు నభస్తరవారియందు ను
ర్వ్యాలకెట్టె యాకాశజలధియందు
శ్వేతచక్రము మీనకేతుని రథమునకఁ
గంబువు చదలుసంద్రంబునందు
తెలిపావురము వియత్తలసౌధమున మాని
కఁపుబిళ్ల ప్రాక్సతీకబరియందు
గీ॥ నదనుమసికల్మి శబలమౌ నభవనయన
దహనదగ్ధమనోభూశ్చితాస్థలంబు
నాఁగ జాబిల్లిబిల్లిక ననిచె జగము
పండువెన్నెలపఱవలోఁ గుండ యయ్యె — 38

మలయజపిండపాండురము మానితసిద్ధసతీకరాంబుజా
తలులితరాజతవ్యజనతల్లజమో! తలిరాకువిల్తు పూ
ములుఁకులు నూరు సానయొ! చమూరువు బింబితమైనయద్దమో!
నెల వెలిగెన్ వియోగశిఖి నిబ్బరికించెడు పెన్నురంటిమై — 39

కం॥ కందేటికి వెలికలువ యె
డందలరాయంచ లెలమిడంబున శయనిం
పం దగు మృదు వగు నిసుకల
కందువ తో వవిందు విందుగా జిగిఁ జిందెన్ 40

గీ॥అప్పు డభిసారికాసార్థ మనుప దూతి
కలు ప్రియులతోడ సంవాదముల వికార
భంగురమ్ముల శేషార్థబంధురముల
స్వప్రపంచమ్ముల బొనర్పసాగి రిటుల 41

సీ॥ వ్యర్థవాహితతరవారి వో రాజ! క్షే
పణికవద్ధర్మార్థపరరతుఁడవ
కా నవ స్త్రీకృతమాత్మ నీకుఁ ద
త్సతి నుపేక్షించుట తగున కాంత!
ప్రియా దమానట్లుఁ గూర్చెద నేమి దాని దు
ర్లభ యని చింతింప లగ్గు కాద
వాఁడ సొగుండు నీ వలె రిపుమండలా
గ్రము గన భయవృత్తిఁ గ్రాలువాఁడు

గీ॥ కాదుగా నీది శిల వోని కఠినబుద్ధి
ద్రావకత్వంబొ చుంబకత్వంబొ కాని
లేక యాకర్షకత కాని నీకు లేద
భ్రామకత్వమ్మునకు నీవు పాదు కితవ! 42

పరుల నుడంతులన్ దవిలి పైకొనుచున్ జర కగ్గమానటుల్
సరగున సంప్రహారముల సల్పెడి నీవె మగండ వౌదు వో
వరరత ధాటితో రుకరవాలుఁడ వౌచును విగ్రహంబు వాం
గ రమణ జూడఁగవో! పరి మకాండమునందు మహోపదా ప్తిపై

గీ॥ విభ్రమమున లయాంగుళీవిభ్రమమున
జాలయూచల వివరంబుఁ జాల జూచు
లోకయంత్రితనాశ త్నై లోక మందఁ
దగని దగ నిజికె జెలి దద్దఁ గని వలపు 44

సీ॥ సాహసంబున సాహసంబునఁ గమల గ
మలవాసఁ గెల్చు నిర్మలవిభాస
యుష్మదర్పణదర్పణోజ్జ్వలాశయ శయ
బిసజాతనిర్జితకిసలజాత
మధురాధరయును: గామధురాధరయు హరి
హరివక్షోజసంభారనమ్ర
వనజాక్షి కామదారుణముదారుణనేత్ర
హరిణదృక్కాంతిహరినయన

గీ॥ శ్రమలవపయోధరపయోధరములను ప్రమది
మాకరకరమ్ములనుఁ గల్గినదియు నై త్వ
దీయబుద్ధివలగ్నగాఁ దేజరిల్లి
యును నినుఁగోరి మా దేవి వనరు రసిక! 45

సీ॥ ధీశోధన! యశోధనా! శశ! ప్రేమహా
ర్య మహార్య యగు మా సుమాంగి యుత్క
టాక్షమ్ము లైన కటాక్షమ్ములం జూడు
త్వద్దాస్యతత్పరఁ దత్పరిజన
ముపచరించును నిన్ను నో కమలాకృతి!
కమలాకృతుల దస్యుకాంతల ముఖ
ములను వాడించు నీ కులుకేల! న్యాయనర
హితనరహితవృత్తి నెసఁగు దీవు
గీ॥ కాంచనమ్ము సురఃఫలకాంచనమున
నదిమి యోడించు చెలిని రజోధిపతివి
శేషకం బన నొప్పు విశేషకంబు
గల ముఖేందువుతో లోఁగఁ గనవా నీవు 46

సీ॥ ఆ వంత నావంతయైనఁ గానవ గాన
వశి వీవు నీ మేలె వలచివలచి
నాయమా! నాయమ నలఁచ నీబోఁటి నీ
బోఁటి కాదే యది పురుషవర్య!
యసమ యసమబాణు నతిహాతి నామె చి
క్కఁ దరిపచే మూర్ఛ యై విదుర్చుకొనుచు
క్షణమేని మేనిఁ బూశయ్యఁ జేర్పదు నిన్నె
నమ్మె నెవ్వారిని నచ్చ దెందు
గీ॥ రమణిఁ గందర్పకందర్పకమునఁ దనుపు
తనువు పులకించి మితిలేని తనుపు తనుకఁ
జేయవే నటు రమణ! విశేషముగ వి
శేషముగ మారణంబె యహా చెలికి నిజము 47

గీ॥ కనికరం బేదు నీ తప్పుల్ గని కరంబు
పరమకమితను రసిక శేఖరుని నిన్ను
మదనపము పేడె "నిదియె ర మ్మ్రదన" యనుచు
నట్టి మదయంతి మహవంతి యలరుదొంతి 48

గీ॥ జీవనాయక! "న సుభగం జీవనాయ
క మివ ప్రాప్నోతి" యనఁ జాలుఁ గలికిఁ దెలుప
నెందఱున్నను నేనె ని న్నెదుటఁ గొల్తు
"మైత్ర్యతో మైత్ర్యతోఽస్తు" నా మనుపు! చాలు 49

ఆస్యెఁ దావుపుగ త్రైపోఁడ లుచితవ్యాహారము ల్గుప్పికాం
తామోదం బొనఁగూర్చి రెల్ల జగముఽ హాళిం బిసాళించెఁ ద
త్కాలముద్వ్యాప్తమై సుధాజలధిమగ్నంబో! సితద్వీపభూ
ధామంబో! స్ఫటికాలయాంతరపరివృత్తంబో!యనన్ దెల్లనై 50

సీ॥ వాడికూటముల మైవాడిన కోయల
దొరసానుల చెమర్లు దుడిచితుడిచి
పూచిన కలువపూవుల నుట్టెడి మరండ
ముల గంధముల మోచి వెలిచివెలిచి
యా తేనియలఁ గ్రోలి యాడి పాడెడి తేంట్ల
ఝుంకారరుతి వెదజల్లిచల్లి
తఱిపివెన్నెలఁ దెగ ద్రావిన యలసచ
కోరకాంతల కెదఁ గూర్చికూర్చి

గీ॥ రెయివెలఁది చిన్ని యూ ర్పన బయిర దోఁతె
నప్పటికి వేగ గంధర్వుఁ డతని సఖుఁడు
వింధ్యపరిసరముల దాటి వెళ్ళి రెంతో
శారికాలాపముల దప్పి సగముగాఁగ 51

కం॥ అటుల సశాంకుఁ డనిపుఁడు
పటువేగుఁడు పోయిపోయి వాసవదత్తా
కటకమునుఁ జేరి యటఁ బ్రా
కటవిభవము నామె నగరుఁ గదిసె మురియుచున్ 52

సీ॥ జనకయజ్ఞస్థానసమముగా దారోత్తు
కితరామమును నిధి కుతుకమునకు
జగముక న్నబడుట సంజకు జోడు ఘుమఘుమ
వలచు తావుల ద్రివ్యములకు తావు
మానుష మటు లభిమానిత సురతంబు
సకలవిభ్రమముల జన్మభూమి
సంకేతనిలయంబు సౌందర్యమునకు నా
స్థానంబు శృంగారసారమునకు

గీ॥ నట్టి వాసవదత్తహర్మ్యాంతరమున
ననవరతదృశ్యమానకృష్ణాగురువుల
పొగలు తఱికానితఱి మొగుల్ బొదలఁ జేయు
మురజనినదమ్ము నెమిళుల మూగఁజేయు 53

సంతరళత్సుధాధవళ సాలము నాకస మంటు దాని నే
కాంతరసన్నివిష్టత దివౌకసు లా భవనమ్మునందు సే
వింతురు పైడిముత్యముల పేరిట గారుడరత్నపద్మరా
గాంతరనీలరత్నములు నొచును వాసవదత్తనారయన్ 54

కం॥ అల మేడ నైన యంత
స్థల మొగవాకిళులయందుఁ దోరణమాలా
వళిఁ దారచ్ఛలమునఁ దా
రలు నెలకొనె నగరివారి రమణులఁ జూడన్॥ 55

కాచఘటాకృతుల్ తదుపకంఠనిలీన మయూరసంహతుల్
దోఁచెడు హర్మ్యభాగములతో నది పొల్చుఁ బయిన్ జలత్ప్లుతా
కాచయ మభ్రభూజమునఁ గల్గిన పువ్వుల గుత్తులో! యనన్
శ్రీచుళుకమ్ములై సురపురీఘనత న్నగుచున్నటుల్ దగన్ 56

సీ॥ మున్నీటిదరిపొలమ్ములు వోలె సుందరీ
పాదపరాగంబుఁ బడసె నెవ్వి
కపిశూర సమర ప్రకారకీలాల స్న
పిత కుంభకర్ణ సంభృతము లెవ్వి
ననిచి కుల్యాయమానకరిణులై క్రొత్త
దొరతలంపులతోడ దొరయు నెవ్వి
కర్పూర పూర సైకత నిషణ్ణరవాను
మీాయమాన మరాళ మృదువు లెవ్వి
గీ॥ యెవ్వి సుపయోధరలొ యెలయింతు లటుల
నట్టి నదు లొప్పు దాని యుపాంతసీమఁ
గన్నె లేడిపులుంగు జక్కవపులుంగు
లకుఁ దిమిరశంక నల్లకల్పొపటి కూర్ప. 57

సీ॥ ఘనసారఘుసృణచందనలవంగైలాను
వాసనల్ నెఱపు ప్రవాహములున
మదవతీజఘనపంస్ఫాలనోచ్ఛ్వసితముల్
బిందువుల్ బడు తటవేదికలును

పడి దరిచెట్ల పూ ల్పులురంగులై స్వర్ణ
పట్టాంకములఁ గొట్టు భంగములును
మెయిమెయి నిదురించి మేల్కొన్న సితకపో
తము లాడు దరిపటికముల శిలలుఁ

గీ॥ గలిగి ప్రవహించు నిర్ఝరిణులకుఁ గెలనఁ
దనరునట్టిది వాసవదత్త యున్న
భవన మందుఁ బ్రవేశించె భవసుతప్ర
భావుఁ డా భావభవకేతు పార్థివుండు 58

గీ॥ అటఁ బ్రవేశించినంత నయ్యధిపునకు వి
నంబడియె నిట్లు జవ్వనుల్ సంబరమునఁ
బ్రణయపేశలముగఁ బరస్పరముఁ గేరి
పదరికొనుచున్న చతురసంభాషణములు 59

సీ॥ ద్రవమాస కీ రీతి ద్రవమా! సకీ! చప
లా! పలాయనచపలోపమాన!
అలరుచే నలరుచేరులు జాఱఁ దిరుగు ని
య్యదియా! నను హసించు నలఘుశీల
సురయాన సుర యాన నరిగెదేమే! చెలీ!
సురకాంక్ష నాయ దాసురము నీది
పలుమరు బలు మరు గెలుచున ట్లడరెదే!
కలికారణము నీదు కలరవమ్ము

గీ॥ కలిక! కలికారణము నీదు కలవరమ్ము
లలిత! యేమే! ఖలా! మేఖలారవమ్ము
ముఖరముఖరము నై తోడు మొనసెఁ బోర
నీవు బలు మరుపోరె కాంక్షింతు వెపుడు 60

సీ॥ ఎలనాఁ నెలమితారి! కులుకుచు వడి జారి
హా స్త్రీసుమోపహారాళిఁ బడితె!
వడితిని కాని నీ వడిఁదిని కానిచో
బడుచుంటివే నేను పడుచునైన
వేమారు వే మారు విరిములుఁ కలకు గురి
యైతివి కదవె! యనంగలేఖ!
దోసిననుం బైకిఁ దోపగా నీవి హా
రము లహో! నీ విహారములఁ దెలిపె

గీ॥ నో సతీ! నీ సతీవ్రత ముత్తమంబు
నీ హృదయవీధిఁ బురుషుఁ డుండెడ నట్టుఁ గాని
యెడల నెడలఁగఁ జేయునే! నుశీ నిటు శత
ధార శతధారసమమునుఁ ద్వన్ముఖంబు 61

సీ॥ కందమ్ము లువిద! నీ కందమ్ములై యుండ
సరియెట్లు మోముతోఁ జందురునకు
లలనా! చటులచటులంపటపరిజనా!
కదళికా! కదళికాంగణముఁ జిమ్ము
మేమొ కల్పించున ట్లీక్షణ మీక్షణ
మీలితవై చెలీ! యాలసింతె?
సంజీవనికరా! జీవంజీవమిథునమ్ము
లకు మరీచికిసాలనికర మిడితి

గీ॥ నోహహో! కేరళికే! రళితోరుజలద
ఖండమునుఁ గరకాకరకాలరుచిని
నిండు విరిసిన మల్లెపూదండ లొప్ప
నీదు చికురకలాపమ్ము బాధరించె 62

సీ॥ కర్పూరధూళిచేఁ గర్పూరికా! కుచ
భారమ్ము పవరింతె? పాంసులముగ
నో కురంగిక! కురంగోత్కరమ్మునకుఁ దృ
ణాంకురమ్ములఁ బ్రోది నాచరింపు
సహకారమంజరీ! సహకారసురభిళ
వ్యజనవాయువుల శ్రమాంబు వుడుపు
మకరికా! మకరాంకముకురవే! తమ్మితూం
డ్లర్పింపు కోదమరాయంచగమికి
గీ॥ కుంతళిక! కుంతలపరిష్క్రియాంత! చెవులఁ
గూరుపవా! పురగోపురగోచరమ్ము
లైన సంగీతనినదమ్ము లళికపట్ట
మందు శశిలేఖ ! శశిలేఖ నలవరింపు 63

సీ॥ కాంచనికా నీవు కాంచనమంటపాం
తరమునఁ జల్లు కస్తురికలాపి
కాశ్మీరరసము నిగారంబుగఁ బ్రవాళి
కరా! యలుకవె! ప్రవాళకాననంబు
నలదవేమె! తమాలికా! గంధసారంబు
భవనవాటము సముద్భాసితముగఁ
గడుఁ బల్లవించెనే! కపటంపుఁగేదంగి
వని పల్లవికరా! కవ్రంపుదుమున
గీ॥ నోలిఁగుచలికుచప్రహారోద్ధురముగ
నిరతసురతములను నీవు నెఱపు నిమ్ము
నెడఁద నెడఁ దగు మరుబాధ నడలఁదలఁ
పదరు నెవ్వాని బెడబాసి వనరెదోసి? 64

కం॥ లలి తగ లలితగతులఁ దుల
తులకింపని నీ నెఱారతుల దయితుఁడు లోఁ
దలఁపఁడె! మహోత్సవములుగఁ
బులుకడిగిన ముత్తె మటుల బొలుతువు పొలతీ! 65

కం॥ క్షణదేశుని ఫలితజనే
క్షణదేశుని నరయఁబోని సంగతి నీలో
చనలోచనములు తెల్పెడి
ననుభవమున నన్నుఁ గొన్న యన్నులమిన్నా! 66

నవనిశానఖరనఖరకురుతపుఁ
జవులతో రజని స్మరజని దులుపు
న్నవత నీ ప్రియుఁడు నవయకె! తరుణీ!
యివురుబోణి! యతఁ డిఁకఁ దడయఁ డెటుల 67

గీ॥ మధుమదారుణమాళవీమణికపోల
లలితకోమలలోలదళత లతకును
నీకు భిద లేమి బింబోష్ఠనిరత మళిని
మదనమాలిని! మాలిని! గదుమఁ దగునె? 68

సీ॥ తరళిక! తరళింపదా! యగురుపొగఁ గి
శోర మరయవె! కిశోరి! క్రన్న
శ్రద్ధతోఁ గేదంగిచపరమ్మునందు సం
కేతింపవే! కేతకికరా! యిఁకను
మాతంగి! కడుగవే! మాతంగశిశువు శ్రుం
గారమంజరిక శృంగారరచన
మలయుదే? గుసగుస మంజీరములు మ్రోయ
మదనమంజరి! లతామండపమున

గీ॥ మదనలేఖ! లిఖింపవే! మదనలేఖ
మలయపవనునకు విలాసములను నేర్ప
వే! విలాసవతీ! కేకిపృథుకమునకు
ననుచు దాసికలున్ బోఁటు లాడుచుండ 69

గీ॥ వినుచు మకరందుతోడ నవ్విభువతంసు
డందు లోఁజక్కి నందంద యరుగు దేరి
కాంచె దిక్సింధురకరేణుగతి ననుపమ
యైన వాసవదత్త నుదాత్త నచట 70

శ్రీముదిగొండవంశపుకరీరము సత్కవిమల్లికార్జున
స్వామికి నాగమాంబకుఁ బొసంగిన సంతు మనస్వికోకిలా
రామము వీరభద్రుఁ డిల వ్రాసిన వాసవదత్త యన్న మా
ధ్వీమధుర ప్రవంతి రసదివ్యచతుర్థతరంగ మియ్యదే 71

# పంచమ తరంగము

*

సీ॥ గణనీయ హస్తశ్రవణములు తనరార
జ్యోతిఃకళనుఁ బోలు సుందరాంగి
యుద్యోతకరరూప మురఁ దర్కవిద్య కై
న జగదుద్యోతనేనరుచితుల్య
ఛందోవిచితిఁ బోల్లసత్తనుమధ్య ద్వి
జకులస్థితినిఁ బోలు చారుచరణ
ఆనందధాత్రి వేదాంతవిద్య వలె స
త్కవిత వోలిక నలంకారయుక్త
గీ॥ వ్యాకృతిని భారతమును రామాయణమునుఁ
బోలుచు సరక్తపాదంబు ముగ్ధపర్వ
మధురసుందరకాండసంభావనీయ
మైన జంఘాయుగముఁ గల్గు నలరుఁబోణి 1

సీ॥ గురుకళత్రతఁ దారసరి ప్రియంగుశ్యామ
చెలి వోలెఁ బ్రియదర్శన లలితాస్య
సతమాలపత్రి వేల తెలుఁగు నర్మద
రేవానదిం బోలు పావనాంగి
బ్రహ్మదత్తుని రాణి భాతి సోమప్రభ
సునితంబ వింధ్యలక్ష్మి నొరయునది
పిడికిఁట నిముడు నెన్నడుమున శతకోటి
మూర్తి నుద్దించును ముద్దుగుమ్మ
గీ॥ యశ్వతరు సుత వోని మదాలస భువ
నాతిశాయిశృంగారకళాకిరీట
తరళితాకార వాసవదత్త తోఁచెఁ
గనకయంత్రిపంజర కేళికాశుకాభ 2

గీ॥ అట్టి వాసవదత్తఁ గన్నారఁ గోరి
సొగసె నా రాజు నామెయు సొమ్మసిల్లె
నట్టి ప్రియుఁ జూచి యుభయుల కధికమోహ
రసము కన్నెగఁదట్టి దిగ్భ్రాంతిఁ గొలుప 3

అంత మరందుఁడుం జెలులు నాఁదట సేదలఁ దేర్ప దేఱి రా
కాంతుఁడుఁ గాంతయున్ గలను గన్నది విన్నది కాస వాని న
య్యంతి మనోజకేతునిగ నెంచి సగంబగు సిగ్గుఁ దొట్రుపెన్
సంతసమున్ మెలింగొనఁగ జాణగళావతి నెంచి యారయన్ 4

ఆ రాకాంతురి ప్రాణ మాఱవది యా నాబోఁటి లగ్గైన స
త్కారంబున్ బచరించి మోదపడు నా ధన్వీంద్రుతోఁ బల్కె న
య్యా! రాజాత్మజ మిమ్మెకోరి భవదీయంబౌ వియోగంబు దు
ర్భారంబై పడుపాట్లు విన్నపముక్లుప్తం బియ్యదో రాణ్మణీ! 5

వే నాల్కల్ గల దిట్ట చెప్పవిధియున్ విన్ బత్రముంబూనియా
దోనిద్ధ్యాయతపాత్రిమందలి సిరాతోఁ గల్పముల్ వ్రాయుచో
నానో సొంతము కాదొ మాచెలియదైన్యావస్థపుం గూర్పు భూ
జానీ! మీ సుఖమేది! యీమెకయి రాజ్యంబేది యే తేరరో 6

బాధిత యయ్యె నీమె కడు వాకొననేల ప్రభుండు తండ్రి యీ
యోధితయవ్వనన్ సుత ని కింట నిటుంచఁ దలంకి బల్మి వి
ద్యాధరచక్రవర్తి మలయధ్వజు పట్టికిఁ బుష్పకేతుసం
జ్ఞాధరుఁడైనవాని కొసగం దలపెట్టె వివాహ మెల్లియే 7

కావున మీరు వచ్చుటకుఁ గా నిల శారికఁ బంపినార మ
య్యా! వెరవయ్యె మిమ్ముఁ బడయం జెలికా! శ్రయమా! శ్రయాశువన్
భ్రావన మాసె ధన్యను భవత్ప్రియ నెట్టు లనుగ్రహింతురో!
మీవశ మింకఁ నన్నిఁటను మీరె ప్రమాణము మాకునీ మెకుఁ 8

అన విని యవ్విభుండు ప్రణయప్రమదమ్మను వేల్పుతిండిసీ
ర్గనియలలందు నీదిన తెఱంగున నుబ్బుచు భీతిభీతుఁడ
ట్లునుఁ గనుపించి ప్రేయసినుడుల్ తన యిచ్చకు నచ్చ మంతన
మ్మున సఖునికా మరందుఁబురము న్వడనట్లుగ డించి వార్తకె 9

సీ॥ నాగమ్ము వోని సదాగత్యభిముఖంబు
హంసంబు వలె మానసాభిగతియు
వింధ్యాద్రివిపినమ్ము వెరవున శ్రీవృక్ష
లాంఛితమ్మును గండలాలితమ్ము
మయ్యేటిసైకతమ్మును బోలి ముక్తివ
హమ్ము రవ మాడికా నింద్రాయుధంబు
సకంధరమ్యము వనస్పతినిభంబును నై "మ
నోజాఖ్య మై యొప్పు వాజివరము
గీ. కలుగ వాసవదత్తతోఁ గలసి యశ్వ
మెక్కి పురి నిర్గమించి య య్యుక్కడీడు
రెండుక్రోసుల ద వ్వేగి నిండుకొన్న
సకల లెమ్ములుఁ గల మసనమ్ము డాసె. 10

సీ॥ శూలికి వ్రోలెఁ గపాలశివాభూతి
భుజగరాజావృతి బూరటిల్లఁ
బెనుంగుమంటలఁ బెటిలి పెఠిలని
నృకరోటిటంకారనినద మెగయ
మనుజమాంసముఁ దిన మరగి కంకములు స
శ్శంక సంకులముగ సంచరింపఁ
బుంజితోల్కాముఖముఖసముజ్జ్వలితజ్వా
లనజటిలజ్వాల లినుమడింప
గీ॥ సగము చూఁడిన కాడుల మిగులు సిమిసి
మాంయమానవసావిస్ర మాయితముగ
వికటకటలాలసీచటులకటపూతి
నల మహాతాలురవము బెగ్గిలము కాగ 11

సీ॥ తన నరేంద్రపరీవృతత్వంబు మండల
కృతసేవ చక్రవర్తితనుఁ జాటఁ
ద్రిదివస్థితి బలారివృతిఁ దెల్పు భీభత్స
ముగఁ బెద్దయీఁగలు మూఁగి మొరయఁ
బ్రేవుల గ్రుచ్చి పుత్తెల దండ లూని ఘా
కినులు పీన్గలఁ బంచికొనుట నార్వ
దగరజంటలు పెండ్లిఁ దడినరాల్ శుభసూత్ర
తతిగఁ జితాగ్నిఁ బ్రదక్షిణింపఁ
గీ॥ గొఱత నిడి ముక్కుచెవులనుఁ గోయఁ దొంగ
లకుఁ దొరఁగు నల్లఁ జేకపాలములఁ బట్టి
యెవ్వర దయ్యాలు దండకాటవి వలె సక
బంధమై యా యొలికిమిట్టు భయముఁ గొలుపు 12

గీ. ఆ శ్మశానప్రదేశమ్ము నతఁడు దాఁటి
వీఁక నశ్వమ్ము బఱపి యనేకయోజ
నశతపథమునఁ బోయి వింధ్యనగకాన
నాంతరమ్మునఁ జొచ్చె నిరంతరమున 13

సీ. ప్రళయకాలమున కర్కచయాప్త మై ప్రరూ
ఢార్జునం బై భారతాజి మొనకు
స్వచ్ఛందకౌశికపహ మై సుధర్మకు
ధాత్రీధృతిఁ బసితనమునకును
నాగరాజ్యమున కనంతమూలమ్ము నై
యమృతజన్మమున దుగ్ధాంబునిధికి
నిష్పన్నసాహస్ర నేత్రోచితేంద్రాణి
యై పులోముని యన్వయంబునకును
గీ. వ్యక్తగణకారికము శూరపాలు గతికి
నందితాశోకసరళపున్నాగ మై సు
జనుల కలిమికి శ్రీఫలసహిత మై గు
ణాఢ్యసేవకు నెనవచ్చు నడవి యద్ది. 14

సీ. ఒకచోట రాఘవాత్మకు సరిఁదూగ వై
   దేహీమయమ్ముగాఁ దేజరిల్లు
నొకవంక విష్ణుమూర్తికి మారుగా నవ
   రాజితాంచితరూపరాజి నొప్పు
నొకవంక వాల్మీకిసుకవితామణి వోలె
   నిక్ష్వాకువంశాభివృద్ధి నెసఁగు
నొకవైపు ముత్తైదువకుఁ బోలె సిందూర
   తిలకప్రవాళముల్ గలుగ దనరు
గీ. ద్రోణశకునియుతంబు నర్జునశరపరి
వారితసధార్తరాష్ట్రము వలదులూక
మడవి యది కురుసేన య ట్లడరు ధృతప
లాశవైభవమున నద్ది లంక కుద్ది 15

సీ. అమ్లానజాతిసమాలంకృతం బయ్యు
   నద్ది విరుద్ధవంశాన్వితంబు
నయ్యది షట్పదవ్యాప్త మైనను ద్విప
   దానాకులమ్ముగాఁ దగును నెపుడు
ద్విజకులప్రవరసంభృత మయ్యు నయ్యది
   నకులీనవంశ మూట కడు వింత
దర్శితాభయ మయ్యుఁ దా విభీషణ మది
   హితపథ్య మయ్యుఁ బ్రవృద్ధగుల్మ
గీ. మట్టి యడవిని వా ర్నిల్చి రంత రాత్రి
తత్సుఖము సుప్తిఁ గొని పోయెఁ దార లుండె
నిరులవల వేయ నదనుజాలరికిఁ జిక్క-
చాని బేడిసలో! నభస్సరసిజములు 16

ేనియఁ లాని మ్రోయు నెలదేటుల కంఠము విప్పియొంపుదిం
పై నళినీనికుంజశరయంత్రముపై శతపత్రపుస్తకం
బూని స్వధర్మముఁ జదువుచుండెనొకో! యరుణప్రభాతసం
ధ్యానిబిడాంశుకుండు కమలాకరభిక్షువు సంవికాసియై 17

ఘనఘటమానపత్రపుటకాండము లై మధుమద్రజంపు రొం
పినిఁ గల కల్వపూమడుగు పేరిమడిన్ దరి యన్న రైతు చ
ల్లిన తిమిరంపు విత్తులో! మిళిందము లయ్యెడ నిందుబింబ మొ
ప్పెను రజనీమహాతరుణి వేఁకువ రోఁకఁట దంచు రోలనన్ 18

గీ. అయ్యులూఖలమందలి యడుఁ గనఁగఁ
జందురుని కందు మిగిలె నా సమయమందు
దంపులోఁ జింది పడినవి తండులములో!
నాగ మినుకుచునుండెఁ దారాగణంబు 19

క. అల యంబర మను ముంగిలిఁ
గల తారాతండులముల్కై చూడాచ
క్రలసదరుణముఖ మై ప
వ లనెడు కుక్కుటము వడిగ వచ్చుచునుండెన్ 20

నిండురజంపు కుమ్మెపొడి నిండిన తేఁటిపొగన్ వెలార్చు ను
ద్దండము పుండరీక మను దట్టపు ధూపము వెట్టి సామికిన్
గాండజినీతపస్విని దినప్లవగేంద్రుఁడు మిన్నుమ్రాన కడల్
మండలనెక్కి యూచె భసుమమ్ములఁ జంద్రఫలమ్ము రాలగా 21

గీ॥ నను మొదటఁ గూడి వన్నెకెక్కిన యితండు
వారుణీసంగమమ్మునఁ బతితుఁ డయ్యె
ద్విజపతి యటంచు హాసియింపఁ దివిరె ననఁగ
ప్రాగ్రమణి తాల్చె ముఖమునఁ బాటలమ్ము 22

సీ॥ ఉదయధరాధర ప్రోద్దండ లేలిహా
నస్వామిపడగ రత్న మురళించెఁ
ప్రాచీకుమారీమణీచారునిటలాప
దౌరయు కుంకుమబొట్టు తుఱఁగలించె
నహరాఖ్య నొప్పు విద్యాధరమహోను
భావుని రసలింగభరము మెఱసెఁ
దూర్పుటొయ్యారిచేతులఁ గులుకు గుండ్రని
బంగారు ముకురమ్ము ప్రస్ఫురించె
గీ॥ వేలుపుటెద్దొరకడ యన్న వెలఁదిమిన్న
సంజక్రొంబట్టు మొలనూలునం జకచ్చ
కల సువర్ణదీనారచక్రము రహించె
నన దనికె దినకరబింబ మవతరించి 23

సీ॥ ముజ్జగమ్ముల మేలు మొనయింపఁ దమకించు
బిసరుహాప్తుని రాగరసము లేమొ!
పొడుపుఁగుబ్బలిగుబ్బకడ నూరు గైరిక
నిర్ఝరిణుల నీటి నిట్ట లేమొ!
పఱువెత్తు తేజీల యొఱపుగిట్టల బద్ద
లౌ తమ్మికెంపుల జోతు లేమొ!
యుదయభూమిధరంపు దుదిఁ బూచిన జపాల
కాంతమ్ము లీనెడు కాంతు లేమొ!
గీ. అరుణహరిఖరనఖరహతాంధకార
వారణాధిపు రుధిరంపు ధార లేమొ!
ఘుసృణమసృణమ్ము లై విభావసుని ప్రథమ
కిరణములు శోణరింఛోళిఁ దుఱగలించె. 24

సీ. వినుబ్రోలి లోగిలివనమున నిండుహోమకుండ
　　సంజలేఁదీవఁ బుష్పమది యొకటొ
కాల్చిన యినుపబుంగకపు జోడు చదలుఁజే
　　జేదాంరాచెట్టు దిగుచుఁబాకు
బలుకెంపుఁబట్టించె ప్రాగ్దిగ్ధాతురా
　　గారుణదిక్సింధురాంఘ్రిఁ బిప్ప
రక్తమండలుఁడు తారలఁ గల్వల గ్రహింపఁ
　　జూచె నాఁగరములఁ జాచువాఁడు
గీ. తారకాఘ హరింపఁ గుమారనిభుఁడు
ఛాయఁ గోరుట నష్టగసముఁడు గోప
తిత్వమున హరి, హరి కెన తృప్తపద్మఁ
డిరుల కెక్కలికాడు భాస్కరుఁడు వొడిచె. 25

సీ. అల కురుక్షేత్రమ్ములందు మహాభార
　　తీయరక్తమ్ముల తీండ్రిఁ గురిసి
శాక్యాశ్రమీయవృక్షముల శాఖాసక్త
　　కాషాయశాటీవికాస ముంచి
జలదమ్ములం దింద్రవిలు కాంతు లాలికించి
　　కర్కంధువుల ఫలగరిమ నించి
ధ్వజపటమ్ములఁ గుసుంబాపూఁతఁ బూసి మం
　　జిటిసిస్తు సూరెమ స్త్రీల కెత్తి
గీ. అవసరమహానటుని తోపుజవనిక యన
నాకసపుమేడయంగణం బలుకఁబడిన
పీతనద్రవ మనఁ గాసె లేఁతయెండ
బాలవిద్రుమఖండ శోభావిభాసి 26

అంత నొకింతలోన మిహిరాంశువు లుష్ణములయ్యెఁ జాటువృ
త్తాంతవిలోలకోకపరితాపహరమ్ములు కాగ నేమొ! భా
స్వంతుని జూలఁ బొర్లుటనొ! వహ్నిపరితాపములోనఁ జేరనో!
యంతట రాజునుం జెలియ యయ్యడవిన్ దిగియావులించుచున్

వందలక్రోశముల్ గడచి వచ్చుట నాకట రేయి నిద్రలే
మిన్ దమ మేన్బడల్పడఁగ మెల్లని పయ్యెర నూఁగు పూలతా
విన్ దిరుగాడు తేంట్ల రుతి వీలుగ నా పొదరింటిలోన ని
ష్పందనిజాంగులై ప్రసులభంబగు నిద్దురబోయిరవ్వనిన్ 28

వణిజుండట్లుఁ బ్రసారితాంబరుఁడు కల్పద్రూపమాశాప్రసా
ధనచంగుండునుఁ గాష్ఠదీపనముకై తా నోట దావస్థితిన్
మినుమధ్యమ్మున వెట్టవెల్గువెలుఁగన్ మేల్కాంచి కందర్ప డెం
దు నెటన్ వాసవదత్తకన్పడమి కెంతో చిత్రమున్ జింతయై 29

తిరిగెన్ బ్రేయసిపొంటె నట్టిటులుఁ భృథ్వీజాగ్రశాఖాలతాం
తరకూపాధరదిగ్విదిక్తటములన్ బ్రమాన్జిబులన్ రాశిగాఁ
బఱపొ నెండిన యాకులన్ వెదకి యే భాగమ్మునం దాతఁడ
త్తరుణిన్ గానక వేసరిల్లియిటుశోకాక్రాంతుఁడై కూయిడెన్ 30

పరిహాసమ్మున కెందొ డాఁగితె? సఖీ! ప్రాణప్రియా! రావె! నీ
కౌఁగిల్కై నా పడుకష్టపాటెఱుఁగవా కోర్కా!యో మరందా!సుహృ
ద్వర! నీవేనియు దైవవంచితుని నన్ దర్శింప రావో! మదా
చరితం బెట్టిదొ! పూర్వదుష్కృతికటా! సంధించె నీకష్టమున్ 31

సీ॥ కాలగతికిఁ దప్పి కడచనరా దహో!
విధివిపాకం బెంత! విద్వారంబు
గ్రహకటాక్షప్రసారం బింత కటువె! క
ఠా! చేష్టకలల కియ్యదియ! ఫలము
బీరువోవునె! పెద్దవారి దీవన లక్క-
టా! దుశ్శకునసార మలమె నిటులఁ
గురుజనమ్ముల కుపచరియింపనో! యగ్ని
హోత్రము నుపాసింపనో కో-! సరిగ
గీ॥ శరణనెడి వారి నోమనో! సురభులను వ
లగొననో! కోలుపోవనేల? సతి నిటుల
నెపుడుఁ గాఁదగు వానికి నెవ్వఁడే న
గోచరుండౌనె! మనువెట్లు! కొమ్మ విడచి 32

క॥ చెలిఁ దలఁచి రేలుఁ బవలున్
విలపించుచు నిటుల భూమివిభుఁడు కుడిదెసన్
గల యడవిం బడి చనుచున్
జలనిధికచ్ఛంపు దరి వనమ్మునఁ జేరెన్ 33

కూఁకటిమూఁగపిట్ట లెసఁ గ్రోల్చెడి సుందరసుందరీలతా
నీకకుడుంగముల్ నెలలు నిండినవిం బసవించి యున్నవి
మ్మాఁకలు కోడిపెట్ట లిరు పోడుముల నోర్మగకట్టు తోట్ల లై
మ్రాఁకులుఁదామెకూయునదిరా! యనిపించునుఁదద్వనమ్మునన్

సీ. పొగడగన్నేర్లు కానుఁగుప్రబ్బసటివేళ్ళఁ
దమ్మిపచ్చికలుఁ గ్రొత్తన నెసంగఁ
బ్రచురనిర్మితబహుపర్ణశాలలఁ గొండ
మల్లెల లత లల్లిబిల్లిగొనఁగఁ
గొంజప్రముచ్చులు మధుకోశముల్ సిండ పెఁ
క్షౌద్రవర్షమున వృక్షములఁ దడుపఁ
"గుహుకుహూ" యని వానకోయిలల్ నాగొష్ట
పొదల బిట్టారజమ్ములనుఁ గెరల
గీ. నాగకేసర కేసరనారికేళ
కేతకీతాలరాజతాలీతమాల
బీజపూరార్క-పర్ణజంబీరతరులు
పెరిఁగి కడుఁ గిక్కుమని పరస్పరము నొఱయ 35

సీ. ఘనసారపున్నాగకంకేళికోవిదా
రముల గుల్మము లంధతమస మొలయ
మల్లెలు గిఱకతాళ్ళల్లొనేరేళ్ళు చీ
మల దూరనీనట్లు లలమికొనఁగఁ
దీయమామిడినల్ తినుచు సోత్కంఠముల్
కలకంఠములు కలకలనఁ గూయఁ
గోరకమ్ములఁ దగి కురవకమ్ములు పుల్క-
రించిన వనఁగ శోభించి తనరఁ
గీ॥ బవనసంవాహితానేకపనసవిటపి
విటప మై కుక్కుటకుటుంబపటలవాసి
తోత్కటకుటమ్ము నై యల యుదధికచ్ఛ
సన్నివేశప్రదేశమ్ము వన్నెమిగులు 36

సీ॥ తొవరుటశోకంపుఁ జివురుడాలు పదిచె
అంగుల కెజ్జని రంగుఁ బూయ
విరియఁ బూచిన పొన్నపరి పరిసర మెల్ల
ధూసరితముగఁ బూదుమ్ము నెఱప
ననదుమారమునఁ బింజరము లౌ వావిళ్ళ
రజ్యమానాళికమ్రరవ మెసఁగ
రాపువ్వునెత్తావి దీపించు శిలలఁ గుం
దేళ్లు సౌఖ్యమ్ముగా నిద్దురింప
గీ॥ రేల చా ల్పుంపెగల తెగ పృథుమధూక
ములుఁ గదంబకదంబకమ్ములునుఁ గొండ
గోఁగులు లవంగభూజముల్ కొనలు సాఁగి
పొదలఁ బొదల లతల్ పెను పొదలఁ గ్రమ్మ 37

సీ॥ కళివావిళుల యూడక్రింతల నుడుముల
బుడుతలు విస్రబ్ధముగ మెలంగ
ధవళరోమమ్ము మెత్తని తోలు నొప్పు మృ
గమ్ము లెం దాఁక లేక చరియింప
సవరమెకమ్ములు సహకారవని నెమ
ర్చఁగ మదిమది ముంగిసలును మలయ
సహచరీసహచరణహృషితచుంచుర
చంచుచకోరముల్ సంచరింప
గీ॥ భృంగరాజమ్ము లనెడి పులుంగుల నెఱి
పెంటు లుత్కంఠఁ జవిఁ జూచు వితతవేత్ర
లతలు పెనగొన్న యులిమిరులఁ దరులందుఁ
గందముల భృంగబృందమ్ము దండడింప 38

గీ॥ గండకషణమ్ముచే మదకాండకలన
నలుపువారిన ముచికుందము లను చెట్ల
కాండము లచట నుండు వేదండములకు
నెగడు చెక్కుల వెంటీట బిగటుచుండ 39

గీ. చటకసంచార్యమాణవాచాటచటుల
చాటుకైరమ్ము లన నేర్వఁ జాటువులనఁ
గరము దరిఁ జేరి కిన్నరీగణము పాడ
నల్లచారలు కల దుప్పు లుల్లసిల్ల 40

గీ॥ శ్రవణహారిసనీడపర్వతనితంబ
నిర్ఝరనినాదముల వేడ్క నిగుడ వినుచు
నిదురముదమున మసలిక యొదవు కరుల
కర్ణతాళానకధ్వని క్రిందుకొనఁగ 41

పసుపుందుంపల నెత్తగాఁ దివిరి త్రివ్వన్ దద్రిసం బుట్టి పైఁ
గోసర నుమ్మట్టెలు రజ్యమానములుగా ఘుర్ఘుర్ధ్వనిం బోత్రిపో
తసమూహమ్ము చరింప నేచి గురివెందల్ క్రమ్ముకొన్నట్టి కుం
జసమృద్ధమ్ములజాహకమ్ములను బొందన్ దాఁచుకో దేహముల్ 42

గీ. దంశదంశనమునఁ గుపితమ్ములైన
క్రోఁతిపిల్ల లలిగి కలిగొట్టుచెట్టు
లందుఁ బర్ణపుటమ్ముల నణఁగి మణఁగి
యున్న పురుఁగుల నలచేత నూఁచి చఱవ 43

గీ. క్రిమ్మ హరులు భిదురశిఖరఖరనఖర
దళితకుంభిమస్తకచ్ఛురితమ్ములైన
కేసరభరమ్ము లెగుర లంఘింప నొప్పు
నవ్వనమ్మునఁ గొంతద వ్వరిగి యుఱుకు 44

సీ. జలదేవతకు మేని కలపమ్ముల విశేష
ములో! సుధాసహచరీమూర్తు లేమొ!
వారుణీజయపతాకారాజియో! శేష
సంతాన నిర్మోకసంఘ మేమొ!
రమకు లీలాతర్పణముల ధారాగణం
బో! చంద్రికలకుఁ దోఁబుట్టు లేమొ!
పీయూషకరమండలీయాత్మపరిశేష
పరమాణువుల గుత్తిపఱపు లేమొ!
గీ. యన నురు నురుంగుతెట్టె లుపాంతకాంత
తనుఁ బెనుపఁ బెల్లు నుద్దాడు తరఁగ లాటుఁ
బోటు నై తాండవోద్దండభుజము లాచ్చి
ఖండపరశు విడంబించు కడలిఁ గాంచె 45

సీ. పక్షభృత్ క్షితిధరభరితకుక్షినిఁ గల్గి
శరణార్థులనుఁ బ్రోచు కరుణ గలది
తిమితిమింగిలకులస్తిమితత్వనిలయంబు
నభిజాతమణుల రత్నాకరంబు
వారిజాతముఖోత్థపారిజాతము సగ
రుని కుమారకులు త్రవ్విన బిలమ్ము
శశునులఁ దిన వడి జరుగు నక్రముల తా
వు కరిమకరములు పోరలు తావు
గీ. నిర్మలజలమ్ముల కరళ్లు నింగి కెగయఁ
జిందు బొట్ల వైమానికశ్రేణి మొల్ల
జిచ్చునడి ముత్తియము లౌ! నా మెచ్చి చూడ
నడరు నా శ్రీకరంబు నీరాకరంబు 46

సీ॥ వారినాగములు ఘూత్కరింపఁ బెనుసామ
జముల బంధించు సజ్జార మనఁగ
మీనకర్కటకస్థాన మై రాశి నా
నిలను రెండవ మహాబిల మనంగ
లవణసంభూతిస్థలం బై భయంకర
కుంభీనసీగర్భగోళ మనఁగ
నచ్యుతస్థితియు గోత్రాశ్రియస్థితియును
సమకూడి యోగ్యసి చరిత మనఁగ
గీ॥ నొనరి మారుతమర్మరితోరుతరళ
తాళదళశబ్దచకితపాథఃప్రజామి
ఘనమృదితపులినమునఁ బచ్చ నగు లేఁత
నాచు చదునుగఁ దగ నొప్పు నారరాశి 47

సీ॥ అంభోజచారుమత్స్యాభిశోభితము వి
శ్వామిత్రి తనుజన్మవర్గసమము
ధృతమహాపాత్రంబు నృపవంశభంగి స
త్ప్రభుతవో ల్బజ్జనక్రమకరంబు
శబ్దశాస్త్రమునకు సంబంధ మై స్త్రీన
దీకృత్య బహుళతాధిష్ఠితంబు
హావణించి నటుల ముక్తాలంకృతము విర
హి వలె గంధఁపునీటి తవులుఁ గలది
గీ॥ విద్రుమాంకురకోటివిభిన్నముఖము
లౌట ఖిన్నము లై యున్న యచటి శంఖ
నఖముఖరములు ఖరము లౌ శిఖరముల లి
ఖంచు తటరేఖతో సందడించు జలధి 48

సీ॥ సుర గండరించిన యిర వయ్యె నసురకు
నిర వయ్యె నిలువ నా శరధిరాజు
తొడరి కోపించిన తోయమ్మున స్గర
తో సూప్లుతముఖుండు తోయరాశి
వృక్షత్వ మున్న నెవ్వేళను సుందరీ
వృత మైన యుపకంఠ మొసఁగు జలధి
కాలకూటమ్ము నిర్యాకలించి రెన్నఁడో!
యైన నెల్లపుడు విషాకరుండు
గీ॥ నర్మదానుగతిన్ విలాసోర్మి యుదధి
గాలిఁ గబురంపఁ గదళీవనాళి మాతు
లుంగలవలుల నేలాలవంగములనుఁ
బూన్చునో! ఘుమఘుమలాడు పొంగువాడు 49

సీ॥ ఆ రాము సేతువే యాలాన మై దరి
పావడతావి యను సురవలపుఁ గని
భంగమ్ము లను ముడివడు నాటి బొమలును
గర్జితం బనెడి యాక్రందనమ్ము
సుడులచే నానాటి సుడివడుటయు ఫేన
ముల కల్మి నప్పటి మూర్ఛ తెరలు
నాగనిశ్వాససంఘస్వరూపమునఁ ద
దురుబాధ వెలిబుచ్చుచున్న విధముఁ
గీ॥ గలిగి యెన్నఁడో తరికొండ కలచఁ బడిన
పాటుఁ గోల్కొన దయ్యె దీనాటి కనఁగ
మొఱయునుఁ బయోధి సలిలమ్ము గరుడవంశ
పత్రిరథకలిలమ్ముగాఁ బ్రిస్తరింప 50

ఆ లీలన్ దగు నబ్ధిఁ గాంచి యతఁ డిట్లన్నోఁ దొడంగెన్ భళీ!
మేలే వాటిలెఁ గీడుసేయు విధిచే మీనాకరం బియ్యదే
నాలోకింపఁ దొఱంగుదున్ దను వభాగ్యం బేల! యీ జన్మలో
శ్రీలావణ్యపయోధి నా చెలియ నీక్షింపంగ లేనేకదా! 51

గీ. ఆత్మహత్య యనామయు లైన వారి
కొప్పదని రార్యు లైననుఁ దప్ప దిపుడు
సార మిసుమంత లేని సంసారజలధి
నొప్పొకటి యున్నె! పెద్దలే తప్పి చనరె 52

గీ॥ పరసతీద్రోహాళి భుజంగభావ మందె
"సర్పసర్ప" యటంచుఁ దా సర్ప మయ్యె
నహుషసమ్రాట్టు, యుద్ధపు నడతఁ దప్పె
యాడెను యుధిష్ఠిరుఁ డసత్యమునుఁ దానె 53

సీ॥ గురు భార్యతోఁ బోయెఁ గొంకడు ద్విజరాజు
కవిచేత నభిభూతిఁ గాంచె నలుఁడు
బ్రహ్మస్వమున కాసపడి చెడి బుధసూతి
స్మృతిఁదప్పి తొండ యై మిడికె నృగుఁడు
పంచత్వ మొందె గోబ్రాహ్మణపీడచే
కార్తవీర్యుఁడు వేయి కరము లూడి
వనమున నేడ్చె శంతను వతివ్యసన మై
యబల యై సుద్యుమ్నుఁ డంగలార్చె

గీ॥ నశ్వతరపుత్రినిన్ గువలాశ్వుఁ డొందె
సోమకుని జంతువధ జనస్తోమ మెఱుఁగు
రాక్షసాచార్య కన్యాకరగ్రహమున
శాపతాపస్థుఁడు యయాతి చక్రవర్తి 54

ఉరలెన్ బంక్తిరథాసువుల్ మిగుల రామోన్మాదమైమిత్రుఁకూఁ
తురుకై విక్లబుఁ డయ్యె సంవరణుఁ డెంతో కుత్సితుండయ్యెము
న్పురుకుత్సుం డిటు లెందరో ఘనులు నొప్పుల్ తప్పులం జెంచకె
ల్లరు సర్వక్రియ లుప్వాగా సలుప నేలా! నేను శంకించుటల్ 55

క. అనుచుఁ బ్రియురాలిఁ వడవుచుఁ
గొనకొని కందర్పకేతు కొంకక పులిన
మ్మును గడచి యంచు వెల్లువ
ను నడచి విషరాశిలోననుక్ జొరఁబడినక్ 56

గీ. కచ్ఛపమ్ము లనిచ్ఛముల్ గా జనె నభ
యంకరములుగ మకరము లడఁగె శింశు
మారము లమారములు గాగ మాతె గ్రాహ
ములును సానుగ్రహమ్ములై మూలకొదిఁగె 57

అక్షుద్రమ్ములుగాఁ గనంబడియె క్షుద్రాండమ్ము లంత న్నఘ్రపా
ధ్యక్షుం డందునఁ దానమాడి మును దేహమ్ము న్విసర్జింపఁబో
నక్షీణధ్వని మింట వించె నశరీరాలాపముల్ "వత్స! నీ
దీక్ష న్మానుమలంతి కాలముననింతిన్ గాంతు సౌఖ్యమ్ముగా" 58

క. అని వినుపడఁగా మునిఁగెడు
మునుకువ దిగనాడె నతఁడు మోదముతో న
వ్వనరాశినుండి వెలువడి
పొనరగు తత్పులినభాగమున విహరించెన్ 59

సీ. ప్రాయేటి విసదారిపదుపు లూడ్చిన సీబు
సంపుఁ బట్టమ్ముల సొంపు లోలయు
లకుముకుల్ కొనగోళ్ళలన్ విదారించిన
పెనుకొయ్యచేపల తునుక లెసఁగ
[illegible]మున నుండు ముంగుల కులమ్ములు నైక
వర్ణముల్ దుముకుచుఁ బఱచి మెఱయఁ
దిన్నె వఱదులు విడిచిన యెండ్రకచ్చెవం
కరబొచ్చె లందందు వరుసకొనఁగఁ
గీ. దసరు నా యిసుమెడ వసుంధరకు ముకుర
మ్రోసఁగ సందరపుందొర కమరిన పటి
కపిముల నెలకట్టనంగఁ బ్రకాశిలు నది
పద్మరాగ [illegible]తం బబ్బవనము పగిది 60

సీ. అర్ఘ్లలవడిన్ దరిఁ బడు పొలసలఁ దిన నధి
ష్ఠించి కొంగలు తెలు పినుమడింప
న[illegible]నుదినం బొడ్డి కోరాడి కొమ్ముల నెల
మన్నులు తటి విషమం బొనర్ప
జలకపివిహారణతులితాతిచపలాంబు
లవములు పడి తమాలములఁ దడుప
సలుపుమోముఁ గాళ్ళఁ గల హంసములు మధు
పములును మధురారవమ్ము మొఱయ
గీ. తుహినకరకిరణోజ్జ్వలతోయమనుజ
శయనమృదితచమత్కృమక్ జ్వలిత మగుచు
నా యిసుక నేల వనసీమ ననుకరించు
లలితవిద్రుమవల్లీ విలాస రేఖ 61

సమధికదానధారలను శారము లౌ కరటమ్ములం దళుల్
గుమిఁగొని మ్రోయనల్లదిగుకుంభులుఁ బెందొరయాదుగన్ దరం
గము లెగయన్ దదాహతులఁ గైవస మై దరిఁ బడ్డ సీద్రపున్
గముల జిగుల్ జెలంగఁ బులిన మ్మొలయు న్నయనాభిరామమై 62

గీ. అజుని భువనమ్ము వోలె ముక్తాభిరామ
మై విభీతసనాభి దర్భాశ్రయమ్ము
నైన యా సికతాతలమందుఁ గొంత
తడవు కందర్పకేతువు తారుచుండె 63

క. అతఁ డదిసుత నడవిన్ ఫల
వితతుల దుంపలనుఁ దినుచు వేగించెనుఁ గొం
తతటి నట నపుడు వింజము
గతిని ఘనశ్యామవర్షకాలము తోఁచెన్ 64

సీ. రేవతిచిగురాకుచే వలె హాలిధృతి
కర మై ప్రమోదముం బరిఢవించి
యారూఢశరజన్మ మై షడాననుని మ
యూరంబు సంగడం బై రహించి
తరణివిభ్రమములు దండడిఁగొనఁ బ్రళ
యావసరం బోజ నంగవించి
నిరుపద్రవము గాన సరిఁదూఁగఁగా ఘనో
త్సేకితసారంగతృప్తి నెసఁగి

గీ. భానుఁడత్తమిలిన వేళ పాటి గాగ
వర్తితవినీలకంఠ మై వర్తిలెఁ జడి
కారు విరహుల యెడఁ గోయు మారు బెంప
వా! యనఁగ సాఁగెఁ గ్రొవ్వాఁడి మొగలిఱేకు 65

గీ. జలదకరకాప్తి రజ మీఁగి జటిని మేఘ
నాదయుతి దశకంధరుఁ బాదరించె
మెఱసె జలదర్తువరుఁడు సమృద్ధనిమ్న
గానదత్వాప్తిఁ గాకలీగాయనగతి 66

క. నీరామని యే తేరఁగ
మీఱెను దేవేంద్రు విల్లు మింట నభశ్శ్రీ
ధారితరశనాబంధము
తోరణమణిమాల చదలుతోరఁపు మేడన్ 67

విరహము నించి యేగు తఱి వెట్టమగందు పయోధరమ్ము క్రాలన్
ద్యురమణికిన్ దనున్ దలఁప నుంచిన క్రొన్నెలవంక చాలనన్
గఱివిరికల్వకాన కెన కావిరిమి న్నను కాము కేళికా
సరసి నెసంగు నాకమణిచారు వనన్ దగెనయ్యె దయ్యెడన్ 68

క. పీనపయోధర తొలకరి
నా నొక మాతంగకన్య నర్తించుచుఁ జేఁ
బూనిన తాఁడో! ఖమందా
రానోకహముకుళరాజియా! హరిధనువా! 69

క. పలురతనము లొప్పిన పూ
విలుతుని విలుబద్ద యన వివిధవర్ణాళికో
జ్జ్వలము రతీనఖమార్జన
శలాక యన వఱదగూడు చదలఁ దలిర్చెన్ 70

క. ఆసకొలఁది యేమున్ననుఁ
దా సంద్రమునందు నీరుఁ ద్రావిన మొయిలా
యాసముపడఁ గ్రక్కు [illegible]
లా! [illegible] బలాకల్ 71

గీ. కృష్ణకేదారికాగోష్ఠి నెగిరిపడెడు
పీతహారితమ్ము లగు కప్పపిల్ల లనెడి
లక్క-బలములతో మించులలనఁ గూడి
యా ఋతువిలాసి చదరంగ మాడఁదొడఁగె 72

క. ఇనదీపకజ్జలిత మగు
ఘన మనియెడి నల్ల మెఱుపుఁగల్లునఁ దోలికా
రను నగసాలి ఘటించిన
కనకఁపు గీ ట్లనఁగ మెఱుపుగమి తులకించెన్ 73

ఘనఘట లుగ్రమారుతవిఘట్టనఁ బాఱుచుఁ దాఁకఁ దారకల్
తునిసి తొరంగెనో! దెసలతోయ్యలు లూను సరమ్ములూడి తా
రనిచయ మ్మిగ్లెనో! భువనరాజిపయిన్ సుమధన్వుఁ డెత్తివో
వునపుడు సేస లేమొ! పడెఁ బొంపిరిగా వడగండ్లువానలన్ 74

గీ. కోయు పదునైన అంపముల్ క్రొమ్మెఱుఁగులు
నల్లకట్టతనాభీలు నారదములు
వాని రాలిన పొడిపెల్లు వానజల్లు
లింద్రదసూరులు కోతగాం డ్రెంతవారొ ! 75

క. ఆరుద్రపురువు బురు సుకు
మారపుఁ బచ్చికల బీడు మహిమహిళకు లా
కారసచిహ్నితశాకశ
రీరశ్యామలకుచో త్తరీయ మనఁ దగెన్ 76

గీ. మేఘకుంభసలిలమ్ముల మించుకారు
బోఁటి భూనాయికకు నీరు వోసి వోయె
నంత వెన్నెలకారోప్పఁటి యచ్ఛమైన
యంబరముఁ దెచ్చె నా పొత్తఁకండబింప 77

సీ. ప్రమదనిర్భరభరద్వాజద్విజౌఘముల్
శాఖిశాఖల నెల్గుచవుల మొఱసెఁ
క్రౌంచసంచార మకుంచితమ్ముగ సాఁగె
ధార్తరాష్ట్రములకు ధైర్య మొదవె
నుత్క్రోశములఁ బేర్చె నుత్క్రోశము లఖంజ
ఖంజరీటములు సంఘములు కట్టెఁ
బించముల్ విప్పి నర్తించ కుండె నెమళ్లు
గ్రుడ్డికొంగల కూఁత లొడ్డుమీఱె
గీ. నమరె సారసరసితపద్మాకరములు
తారతరతారకలునుఁగ శేరుకంద
పరవరాహాసముత్ఖాతసరసతటవి
చకితచాతకములు శరత్సమయమందు 78

సీ. త్రావ నింపైన నీరము కల్గె వారుణీ
తిలకచిక్కణమూర్తిఁ గులికె విధువు
కంసారి మైరంగుఁ గల నింగి హంసాభఁ
గల మేఘముల పింజ లతుకువడియెఁ
బఱివళ్ళుద్రొక్కె నిందురుచి తీవెల వింత
చెఱకుచేల్ కాముకశ్రీలు త్రొక్కె
సౌగంధికసుగంధమై గాలి వీచె నిం
చుక విచ్చు కుముదముల్ సురభిళించె
గీ. వరిపొలముకోఁతపరువు చేకుఱెఁ బట్టుప్ర
భాప్రభాతమ్ముల శుకప్రపంచమధుర
కలకలము లగు వరిచేల నెలవుల దిగె
రాజహంసలు యజమానులోజ నపుడు 79

సీ. మెఱయు బేడిసమీలు మెసవ మడుంగుల
ప్రక్కఁ గొక్కెర బాగు ఫిక్కటిల్లఁ
గంచుకులకు సంకుచించుట యొదవెనుఁ
గప్పల బెకబెకల్ చప్పఁబడియెఁ
దగడుకాఁడలకు బాంధవము లై గోదుమ
కంకులు పొలము లలంకరించె
పరిమళ్ళఁ గాపుసుందరులు పాటలఁ బాడ
మృగయూథములు వించు మెచ్చుఁ జూపె
గీ. స్మేరకాశ్మీరము రజమ్ముఁ జిలకరించె
నింద్రధన్వి ధనుస్సున నెక్కు దించె
జలజబంధూకములు శోభఁ గులకరించె
శరద జలదంబుద సుఖాతిశయము నించె 80

ఆ శరదంతరమ్మున వనాంతరమం దట నిందునందు భూ
మీశకుమారుఁ డట్లుఁ జరియించుచు నొక్కెడ నొక్క కుంజసం
కాశము జాతిబొమ్మ నొకనాఁడు కనుంగొని మెచ్చి తాఁకఁగా
నా శిలమాటి తత్క్షణ మెయద్దిర! వాసవద త్తమెక్కెడన్ 81

క. కందర్పకేతు వత్యా
నందం బక్కజముఁ బిరిగొనన్ గని యపు డా
సుందరినిన్ బ్రియురాలి న
మందపరీరంభణమున మన్నించి యనన్ 82

సకిరో ! వాసవదత్త యేమిది ! కలా ! జాగర్యలో ! నైంద్రజా
లికమా! యన్నఁబొలంతియుం బ్రియునిహాళిన్ గ్రిమ్మరన్ గాంచ
నెంతోకృతార్థాత్మగ నైతినంచుఁగడుసంతోసిల్లి నిట్టూర్పుచుం
బ్రికటింప న్సమకట్టె ని ట్లతని వేర్పా టాదిగా వంతయున్ 83

గీ. మందభాగ్య నపుణ్యను మత్కృతమున
నొంటిఁ బల్లటిలుచు రాజ్య ముజ్జగించి
యునఁ దలఁప రాని గోడుపా లైతి రకట!
సామి! సామాన్యజను నట్లు శ్రమలఁ జిక్కి— 84

క. ఆ సోదర నాఁడు మన మటు
దూప నుపాసమున నలపుతోడఁ బ్రశాంతిం
బ్రాపింప నిదుర దేఁడితి
మాపయి మీకన్న మున్న యట మేల్కాంటిన్

నే మేల్కాంచి ఫలాదిసంగ్రహణమున్ జింతించి వానిన్ గొనం
గా మిట్టాడితి నల్పమాత్రమున నిశ్కానన్ మహాభాగ! యీ
సీమన్ మాగ్ర్గమురందు నంతరిత మహా సేనాని వేశంబు ను
ద్ధామంబున్ గనియుల్కినన్నుఁగొనిపోదండె త్రియే తెంచెనో! 86

జనకుం డంచును లేక మీకోఁటకు మీ సైన్యంబె చన్దెంచెనో!
యని నే నెంచెడినంత చారుఁ డొకరుం డంతంత న న్గాంచి చె
ప్ప నొకం డప్పడె లుబ్ధనాయకుఁడు నా వైపుర్వ్యడింపంగఁ దో
డనె వేఁటాడి సరించు వేఁటకాఁడుమన్ డాసెన్ ప్రియా! యట్టిడే

గీ. వార లిరువురకును రాణువ కరిహరిప
దాతిభరమూ సమాన మై తగియె నంత
వారు జటుముల నొండొరుం జోర మొనసి
కోపమానసార్థు లగు డేగ లీడు కాగ, 88

సీ. శరవర్షదుర్దినంబు రవిఁ గిరణములఁ
    జెఱచి పొదువఁ గాండివశిఖ లుఱుకఁ
బిఱుసేసి పంజులు పరుగెత్త నెదిరి ఖం
    డించినవా ర్గరాలించి యార్వ
వెరవరుల్ దవ్వేయు తరవార్ల కెరలైన
    మగల విద్యాధరల్ మరులుకొనఁగ
ఖండితగజపదాగ్రముల జో శ్లను నలం
    కృతులుగా దయ్యాలు క్రమతులఁ దాల్ప
గీ. సమరసందర్శనాయాతసంచరద్వి
యచ్చరుల చారణుల చరణాళి తోర
ణములఁ దోరపు చక్రవాళము రచింపఁ
గ్రందుకొని పోరు నెత్తురుకళ్లె మయ్యె 89

బొల్లుల దుర్భగాత్ములకుఁ బోల్చి సృగాలములున్ సృగాలికల్
కొల్లగొనంగఁ దీఱు పొలగోళములే యని యెంచి జిహ్మగ
ముష్ట్రిల్లసుకాడినట్లుఁ గని మూర్తుల నాసలుఁ బాసి ద్వేడ్లను
ర్వల్లుల జీవ మొక్కపరిఁ బైకొని లాఁగిరి బంట్లు రాణ్మణీ! 90

సీ. హేమకక్ష్యలతోడ శృంగారరచనతో
    ఘనవిలాసులు వోలెఁ గదలునవియుఁ
దాృగులు వలె దానధార లై మార్గణ
    సంపాతముల వెల్లు నైచునవియు
శరదహాస్సుల కనుకరము లై పద్మముల్
    లందగింపఁగఁ బోర నమరినవియుఁ
గదళుల ద్విజములన్ గలిగి సదారామ
    నీకాశమగ రవణించునవియు

గీ. రాత్రముల భాతి బహుళినక్షత్రమాల
లొప్పనవియును నై దంతు లుద్ధతముగఁ
గ్రుమ్ములాడఁగ సమరము ఘోరమయ్యె
నా పుళిందద్వయమ్మున కార్యపుత్రి. 91

సీ. మల్లికాక్షముల రాజిల్లి యాటలఁ దోఁట
లందు నుద్దేశమ్ము లటులఁ దనర
యభినవభాండభారాంచితమ్ములు కుమ్మ
రిండ్లతోఁ దరబడి నెయిద యొప్పి
యూవర్తముల నూర్మి దేవమణులఁ గల్గి
రత్నాకరప్రకారముగ నొనరి
శ్రీబనిభమ్ములుగాఁ బాసభృతము లై
యిందిరివృద్ధుల చేల్పు ఓపు కనసి
గీ. మిక్కుటమ్ముగఁ గనలినవాక్కా! నాగ
క్షమ వదలి యేచి స్వైఁ బాతి పాకళించి
శరలె నిరుతెగ మొనలందుఁ దురగములు మ
హాభయంకర మైన యయ్యాహవమున 92

చెవులు పరాపవాదములఁ జేర్చు ఖలోదయసాధుబాధలం
దు విడని సాక్షు లక్షు లగు నో ర్వ్యగదుం బోగడంగరాని పెణా
జవటల మొక్కు నోదల పోసంగని చోట నిసీ! చెనంటు లీ
యవయవముల్ తొలంగు టె నయమ్మని మెచ్చిరయో! యూడ

క. తుములప్రదోషతిమిర మొ! (మొండెముల్
యమరీపలితంకరణ మొ! యధిపా! యోధౌ
ఘములకు నంధంకరణ మొ!
సమరజరజ మప్పు శ్లాకసమ్మునఁ శ్రీ కణ 94

సీ. అవినీతు పోకడ నౌద్ధత్యమునఁ ద్రుళ్ళి
సత్యముఁ రాజసచ్ఛాయ మాటి
పగు లాడుకొని వినఁ బరువు కా గను కాత
రుఁడు వోలె వినుకలి కెడరుఁ గూర్చి
యున్మత్తు భంగి వాయురయమ్ము న న్కట్టి
యెగతాళి కనఁగఁ గన్నుఁగవ మూసి
పాటిఁ దప్పిన రాజు పాటిగా నక్షత్ర
పథమున గమనమ్ముఁ బరిఢవించి
గీ. పతితుఁ డట్లు విముక్తగోత్రతనుఁ బఱఁగి
గొంటు వలె సత్పథద్యుతిఁ గుంటుపఱచి
కలితధూమ్యాభ ధూమ్రమాటములము పఱవ
గోలఁబడినట్లు నిండె నా ద్రోహ్మదుమ్ము 95

సీ. నరకవిచ్ఛేదము మురవైరి సవ్రుగన
సవరించె నొకఁడు చలముపట్టి
రారాజు భంగి నాత్మోరుభంగమ్మునుఁ
దలఁచి చొచ్చెను సరోజలము నొకఁడు
విడిచెను శక్తిని విక్లబభూతగా
తుద్రిండై యొకండు కర్ణుండు వోలె
శరతల్పశయ్యపైఁ జిర ముండె నిట్టూర్చు
చునుఁ గతాయువు భీష్ము నెనసి యొకఁడు
గీ. వేఱొకండు కటావృతవిగ్రహుండు
క్షపణకుఁడు వోలె వెండి యొకఁ డుండు పడె సు
రావు డటు రాము తమవున రావణవధ
మాచరించెఁ బ్రిభూ! యొకఁ డాహావమున 96

సీ. బౌద్ధసిద్ధాంతమునకు సంబంధు లనఁగ
నపు డచట తుషితప్రశతిలపితదర్శ
నులుగఁ గొందఱు చెడి రట్లు వెలితిపడియెఁ
బాలకల నిను వరూధినుల్ గ్రుంగుచుండ 97

మొగరములందుఁ గ్రేళ్ళురిక మొత్తుకొనంగ ఖరాపిసారల౯
దెగి రిపువాఁగులన్ భటులు తేజులునేన్గులుఁ గూలెడకెక్కముల్
తెగిపడెన చ్చమూపతులుఁ ద్రెళ్ళిరి పాణిములోడనొక్కచోఁ
మిగులెడ యెందు న క్కఁదనమేదిని పీనుఁగుపెంటగా నటుల్ 98

ఒక జడదారియాకుటిలు నొయ్యన నూకొని దాఁగి యుంటి నం
దె కలనుపరిక్కనే నపుడు దివ్యచరిత్రి! సుమాదికమ్ముల్లో
వికలమనస్కుఁడైన ఋషివృద్ధుఁడు వచ్చెఁ దదాశ్రమంపుటే
లికయిఁ కయోగపున్ గనుకలిన్ గనె నాతఁడు యుద్ధసంగతిన్ 99

కని యతఁ డీ యభాగ్యదెసఁ గాంచి చిరాకున "నోసి! నీ కత
మ్మునఁ జెడెనాశ్రమీయవనిపోర మృతాంగసమాకులమ్ము కా
గ" ననుచు "నశ్రపుత్రికవు కమ్ము"ని తిట్టెను నాథ! యంత నే
వనరుచు వేడుకొంటిబలు భంగుల శాపముఁ గ్రమ్మరింపఁగా 100

నా మొఱ నాలకించి కరుణామయుఁడై క్రుధ డించి య య్యతి
గ్రామణి యొట్టకేల కనె "రాజతనూజరొ! తిట్ట మోఘ మీ
వీ మొయి తాయిగా నునికి యొట్లును దప్పదు కాని నీ ప్రియుం
[illegible] మహిపాల[illegible] స్తము నిన్నుఁ [illegible] సోఁకిడిన్ 101

దాన నిజస్వరూపమునుఁ దాల్తువుగాత శిలాత్వ మేది సా
ధ్వీ! నెఱినూఱడిల్లు మవధిఁ గలిగించితి నీ యవస్థ కిం
తే" నని పల్కఁ దోడనె విధించినటుల్ పడియుంటినండి! పా
షాణత నింతవట్టును నిజస్థితి గాంచితి నేఁడు మీ దయన్ 102

గీ. అని యిటుల నా మధురవాణి యాత్మచరిత
వినుప నీడేరె నిమున లంచు నల జేఁడు
కడుఁ బరిణమించె నంతటఁ గలసికొనియె
నారి మకరందుఁడును వని దారిఁ జనుచు 103

గీ. అలరి యలరించె హితుని న య్యధిపుఁడు తమ
వార్త నతనికి వించి తద్వార్త వినుచు
నంత వేవేగ స్వపురమ్ము నధిగమించె
రాజపుత్రికతో మకరందుతోడ 104

సీ. తలి తండ్రి గురువు మొదలయిన పెద్ద లా
శీర్వదింపఁగఁ బ్రజాచిత్త మలరఁ
దన దేవి వాసవదత్త సంసారమ్ము
సారవంతమ్ముగా సంతరింపఁ
జేదోడువాదోడుగాఁ దన నెడయక
యుపమరి మకరందుఁ డుపకరింప
నభిలషితమ్ములై యఖిలసుఖమ్ములు
నమరదుర్లభములు నమరుచుండ
గీ. దన పురిం బాటలీపుత్రమున వసించు
చెందుఁ బగ లేక బహుకాల మేలె భువిని
గి.విబుధులకల్పవృక్షుం డఖండదాన
కృతిచణుం డల కందర్పకేతువిభుఁడు 105

సీ. భట్టబాణస్తోత్రపాత్రుఁడు కవి సుబం
ధువు సుజనైకబంధువు సరస్వ
తీదత్తము వరప్రసాదముఁ గల మేటి
శ్లేషప్రపంచవైచిత్రి మెఱయ
వాసవదత్తఁ గావ్యమును గీర్వాణభా
ష విరచించెనుఁ గవుల్ జలదరింప
నద్దాని కిది యొక యనువాద మత్యల్ప
పద్యభాగ మ్మది గద్య మెచ్చు
గీ. కావ్య మియ్యది నిర్గద్యకావ్య మిందు
రస మలంకారమునుఁ బదరచన భావ
మతని శ్లేషోక్తి యెంతవ ట్టలరె దాని
రసికబుధకవివరవిమర్శనమె తెలుపు 106

గీ. కావ్యనిర్మాణకౌశలకమలజులకు
భవ్యలలితకళాపట్టభద్రులకును
నన్నివిధములఁ జేయూత యాంధ్రమాత
యనఁ దగి సిరులఁ బ్రజ యెల్ల యలరుఁగాత 107

శ్రీముదిగొండవంశపుకరీరము సత్కవిమల్లికార్జున
స్వామికి నాగమాంబకుఁ బొసంగిన సంతు మనస్వికోకిలా
రామము వీరభద్రుఁ డిల వ్రాసిన వాసవదత్త యన్న మా
ధ్వీమధురసవంతి రసదృప్తతరంగము లైదు దీనితో 108



# శ్లే ష ప ద్య ల ఘు టి ప్ప ణి

## ప్రథమ తరంగము

పద్యము సం.

(1) కవులు = నీటి పక్షులు, భువనము = నీరు, ప్రసాదగు = నైర్మల్యము, సరస్వతి = సరస్వతీనది (దేవీపరమైన యర్థము సుగమము)

(7) సకులవిద్వేషి = ముంగిసను ద్వేషించునది, కులద్వేషము లేనిది.

(12) కవిత = నీటిపక్షుల ధర్మము, రస = నీటి, అవ = అక్రసమైన.

(14) వసుదేవ = ఐశ్వర్యముచే దేవతల (కృష్ణుని తండ్రి), యశోద = కీర్తికర మైన (కృష్ణుని తల్లి), అనంతభోగి = అంతు లేని భోగముఁ గలవాఁడు, సమ + కర (స + మకర), వాహిని = సేన, నది.

